Issued on 4-12-61

Volume. III

No. 4

9th March, 1961
(Thursday)
18th Phalguna 1882 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

		Pages
Calling attention to matters of urgent public importance:		
re · Death of a prisoner in police custody	.	205-208
re Incidence of Polio in Vijayawada	...	208-209
Business of the House:	...	209-210
Motion re		
Appointment of a Tribunal to enquire into the circumstances responsible for the alleged leakage of Budget prior to its presentation (Postponed)	...	210-212
Business of the House:	..	212
Paper laid on the Table of the House:		212
Audit Report of the Andhra Pradesh State Warehousing Corporation		
Presentation of the reports of the Andhra Pradesh Regional Committee	...	213
1. On the Andhra Pradesh District Boards (Extension of Term of Office of Members) Bill, 1959		
2. On the Madras Agricultural Pests and Diseases Andhra Pradesh Extension and Amendment Bill, 1960		
3. On the Hyderabad Record of Rights in Land Regulation (Andhra Pradesh Amendment) Bill, 1960.		
Annual Financial Statement (Budget) for 1961-62		
Voting of Demands for Grants ·		
Demand No. XVII—Education —Rs. 17,43,08,000 Passed	...	213-273
Demand No. XXIII—Corporation —Rs. 1,84,78,800 (not concluded)	...	273-286
Appendix:		
Demand No. XXIII—Co-operation—Budget Speech of the hon. Minister for Co-operation, for the year 1961-62	...	287-319

NOTE *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II - Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Twenty fifth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 9th March, 1961

The House met at Half Past Eight of the Clock

[The Deputy Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTENCE

Re : Death of a prisoner in police custody

మిస్టర్ స్పీకర్ . ఎవరో పోలీసు కస్టడీలో చచ్చిపోయారని 74 రూలు క్రింద ఇచ్చారు దానిపై రాజేశ్వరరావుగారు మాట్లాడుతారు

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి) అధ్యక్షా, పోలీసు కస్టడీలో ఉండగా ఒక మనిషి హత్య చేయబడ్డాడనే విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను గతమాసంలో సిరివెల్ల తాలూకాలో వేములవాడ పోలీసుస్టేషన్‌లో మల్లయ్య అనేవానిని అంతకుపూర్వం రెండు మాసాలక్రితం దొంగతనం చేసాడనే నెపంమీద కస్టడీలోనికి తీసుకున్నారు మర్రిగడ్డ అనే గ్రామంలో దొంగతనం జరిగిన రెండు మాసాలకు ఎవరో స్థానికులు పోలీసువారికి చెప్పడంవల్ల పోలీసువారు ఆ గ్రామం వెళ్ళి ఆ వ్యక్తిని తెచ్చి దొంగతనం చేశాడని చెప్పిన వారినుంచి రు 15 లు తీసుకుని త్రాగి ఆ మనిషిని ఆ దినం, రాత్రి విపరీతంగా కొట్టడం జరిగింది. అతడు ఆ రాత్రి దెబ్బలకు తాళలేక ఆ మాల ఎక్కడో పెట్టానని చెప్పాడు పోలీసువారు మరల కొట్టి, మర్రిగడ్డ అతనిని తీసుకు వెడుతూంటే త్రోవలోనే అతడు చచిపోయాడు. వెంట సబ్ ఇనస్పెక్టరుకూడా ఉన్నాడు సబ్ ఇనస్పెక్టర్లు, కానిస్టేబిల్సు రాత్రి ఆ మనిషి చనిపోగానే తెల్లవారితే ఏమి జరుగుతుందో అనే భయంతో ఆ మనిషిని తీసుకువెళ్ళి ఆ

ప్రాంతంనుంచి దాదాపు 50 మైళ్ళ దూరంలోని హుజూరాబాదు రోడ్డులో పడవేసి తప్పించుకుని పోయారు అక్కడి పోలీసువారితో ఏమి adjust చేసుకున్నారో తెలియదు అనాటినుంచి ఇరవై రోజులవరకు ఆ మనిషి తమ కస్టడీలోనుంచి తప్పించుకు పోయాడని చెబుతూ వచ్చారు నేను స్వయముగా సబ్ ఇనస్పెక్టరుగారిని కలుసుకొని "ఏమండీ, మనిషి అచూకి దొరకలేదు, తల్లి ఏడుస్తున్నది" అంటే, "ఏమో, మా కస్టడీనుంచి తప్పించుకు వెళ్ళాడు, మేము ఏమిచేయాలి" అని చెప్పడం జరిగింది "ఏమైనా వుంటే చెప్పండి, అనుమానాలు వస్తున్నాయి" అంటే, "తప్పించుకుపోయాడు, మా బాధలో మేము వున్నాం" అని చెప్పారు తరువాత మాకు తెలిసింది ఏమిటంటే, ఏ రాత్రి మనిషి చనిపోయాడో ఆ తెల్లవారిన తరువాత హుజూరాబాదులో ఒక unidentified dead body అని దానిని పోలీసువారు తీసుకుని పోస్టుమార్టమ్ చేయడం, కేసు hush up చేయడం జరిగింది ఈ వార్త బైటకు వచ్చిన తరువాత నిజమని అందరూ అనుకొన్న తరువాత దెబ్బలు కొట్టిన పోలీసుకానిస్టేబిల్సు డైరక్టుగా కొంతమంది, ఇన్ డైరక్టుగా కొంతమంది ఒప్పుకోవడం ప్రారంభించారు. ప్రభుత్వానికి మేము దరఖాస్తు పెట్టించి Dy S. P. చేత enquiry చేయించాలని అంటే, వారు వచ్చి enquiry ప్రారంభించారు. ప్రారంభించగానే పోలీసుల కేసు కాబట్టి, పోలీసువారే ఇన్క్వయిరీ చేస్తే బాగుండదు, పక్షపాతం అంటారు అని R D O కి అధికారం ఇచ్చారు. ఆయన ఇన్క్వయిరీ చేసారు. ఏ సబ్ ఇనస్పెక్టరు ఠాణాలో ఆ మనిషిని కొట్టినారో ఆ ఠాణాలోనే సబ్ ఇనస్పెక్టరు, సి ఐ డిల ముందు కూర్చుని విచారణ జరిగింది అక్కడ ఏవో గుడ్డలు తెచ్చి, ఆ వృద్ధమాతకు చూపించి "ఇవి నీ కొడుకువేనా" అని అడిగితే ఆమె కాదని అంది. అప్పటికే గుడ్డలు మార్చేసారు పోలీసువారు ఇవి ఆమె కొడుకు గుడ్డలు కావు కాబట్టి ఇక్కడ ఉన్నవాడు చనిపోలేదు, అతడు పారిపోయిన ట్లున్నది, ఇక్కడ ఉన్నవాడు ఆ unidentified dead body - రెండూ వేరువేరుగా ఉన్నాయని చెప్పారు తరువాత రిపోర్టు ఇవ్వలేదు నేను ఐ జి పి గారిని కలిసి అడిగితే "మాకు సంబంధం లేదు, జుడీషియల్ ఇన్క్వయిరీ జరుగుతోంది, మీరు హైకోర్టుకు వెళ్ళండి" అని చెప్పారు. ఈ విషయంలో కోర్టుకు వెళ్ళడంకంటే, మంత్రిగారి దృష్టిని ఆకర్షించాలని ఇక్కడకు తీసుకురావడం జరిగింది. ఘోరమైన హత్య, సాధారణమైన మనిషి, దొంగతనం చేయలేదు. అన్యాయంగా పోలీసువారు 10 రూపాయలు లంచం తీసుకుని తప్పత్రాగి, కొట్టి చంపారు. సాధారణమైన మనిషి చనిపోయినపుడు ఆ విషయమై శ్రద్ధవహించి కారకులైన వారిపై శిక్ష విధిస్తే దానివల్ల దేశంలో ప్రజాస్వామ్యం, పౌరరక్షణ ఉంటుంది. ఆ సబ్ ఇనస్పెక్టరు,

కానిస్టేబిల్సుపై కఠినచర్య తీసుకుంటే పోలీసుల, ప్రజల సంబంధాలు బాగు పడతాయని చెబుతున్నాను.

**The Chief Minister (Sri D. Sanjivayya) :* Sir. one Mantena Hanumamma, Venkatraopet village, Sircilla Taluk in Karimnagar district complained before the Deputy Superintendent of Police, Jaktyal that her son, Mantena Mallayya was taken by the Police of Vemulavada Police Station for interrogation in a theft case and was tortured by the Police as a result of which he died and that his body was removed in a private bus and thrown near Kesavapatnam village in Huzurabad taluk. A case was registered by Sircilla Police under section 174 Cr P. C. and an enquiry was conducted by the Revenue Divisional Officer, Jaktyal who is the Sub-Divisional Magistrate. The facts revealed by the Magisterial enquiry are that Mantena Mallayya was suspected in a case of theft and he was taken to Vemulavada Police Station on 5-12-1960 for interrogation and from Vemulavada to Marrigadda on 6-12-1960 by private bus for verification of the complicity of Mallayya in the theft case from the relative of the complainant as desired by Mallayya himself. It was about 10-30 p. m. by the time the bus carrying Mallayya and the Police Officers reached Marrigadda. The Sub-Inspector went into the house of the Surpanch of the village for questioning the woman who is related to the complainant in the theft case. Meanwhile Mallayya was left in the custody of 4 Police constables who accompanied him in the bus. It is stated Mallayya was not hand-cuffed and he was allowed by the P. Cs. to ease himself when he is reported to have escaped under the cover of darkness. A vigorous search was made but he could not be traced. As it was alleged by the mother of Mallayya that he died in Police custody and that the body was thrown by the Police near Kesavapatnam village the Magistrate scrutinized the records of the Kesavapatnam Police Station. It indicated that an unidentified dead body was found lying near Tadikal village on Karimnagar, Warangal road on 10-12-60 and that after an enquiry by the H C the body was sent for post-mortem. The Medical Officer at Zammigunta who conducted the post-mortem certified that there

were no external or internal injuries on the dead body and that the person died a natural death due to heart failure. The clothing and the silver 'kadam' stated to have been found on the body were not identified by the mother and other relatives of Mallayya to whom the articles were shown, as those belonging to Mallayya. The Magistrate examined 15 persons including the mother of Mallayya and the Police Officers concerned. The issues discussed by the Magistrate are whether Mallayya was actually in Police custody, whether he was tortured by the Police in their custody and if so whether he died as a result of the torture. After examining the P.Cs the Magistrate considered that the deceased was in the custody of the Police on 5-12-1960. As regards the other two issues, the mother of Mallayya is reported to have deposed before the Magistrate that the whereabouts of her son were not known and that she did not specifically state before him that her son died in Police custody. Even the body traced in Tadikal village could not be fixed as that of Mallayya in the absence of any internal or external injuries indicating an unnatural death. No person examined by the Magistrate including the bus driver who is alleged to have carried the dead body in the bus has given any clue that Mallayya was tortured by the Police and that he died as a result of the torture. The Magistrate stated that if the unidentified dead body was suspected to be that of Mallayya, the only presumption could be that he might have escaped from police custody and died of heart failure after exhaustion. In view of the reasons given above the Magistrate came to the conclusion that Mallayya did not die in police custody and that the allegation that he died as a result of torture by Police while in custody is not proved. The District Magistrate Karimnagar has agreed with the findings of the Magistrate. In these circumstances there is no reason to suspect that Mallayya died in police custody.

re : Incidence of Polio in Vijayawada.

*శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి) అధ్యక్షా, బెజవాడలో గత పదిరోజుల నుండి పోలియోవ్యాధి జాస్తీగా ఉందని తెలుస్తోంది. దానికి కావలసినమందులు లభించడంలేదు. హైదరాబాదులో తీసుకోవాలన్నా ఇక్కడకూడా సక్రమంగా

లభించడంలేదు. దీనికి సంబంధించిన వేక్సిన్‌కు ప్రివెంటివ్ మెడిసన్‌కు కావలసిన ఏర్పాట్లు ప్రభుత్వమువారు చేయాలని నేను కోరుతున్నాను. ఇది బొంబాయిలో దొరుకుతుందని వింటున్నాం బొంబాయిలో లభించకపోతే ఫారిన్‌నుంచి తెప్పించి సహాయపడాలి దీనిని గురించి బెజవాడలో చాల ఆందోళనగా ఉంది. మంత్రిగారు తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాను.

**The Minister for Health and Medical (Sri P. V. G. Raju)* : No official report has been received by the Director of Medical Services or the Director of Public Health about the large scale incidence of polio malitis in Vijayawada as stated in the notice of motion. Anti-polio vaccine is not being manufactured in India. It is manufactured in England. It is made available only in some quantities in India as a pilot scheme. The Director of Public Health proceeded to Vijayawada on the 8th March, 1961, i.e., last night, to study the situation and take necessary measures. An experienced Paediatrician is also being deputed to study the position regarding the incidence of polio malitis and to take appropriate steps immediately. Steps will also be taken to get available quota of anti-polio vaccine for supply to the Government Medical Institutions at that place and also to the local medical stores for purchase by the public

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎన్ పెద్దన్న : నల్లగొండ జిల్లాలోని కరువుపరిస్థితి గురించి 74 వ రూలు క్రింద నోటీసు యిచ్చాను. ఇంకా రాలేదు.

మిస్టర్ స్పీకర్ చూస్తాం

శ్రీ పి రాజగోపాలనాయుడు సెంట్రల్ బడ్జెట్‌లో 60 కోట్ల రూపాయలు పన్నులు వేసినారు. పశ్చిమ బెంగాలులో యీ విషయం చర్చకువస్తే ప్రత్యేకంగా టైము వినియోగించారు. అదేవిధముగా మన సభలో చర్చించడానికి సమయం యిస్తే మంచిది

మిస్టర్ స్పీకర్ : నేను అది చూశాను. మనకు సంబంధం లేనిది మనం చర్చకు పెట్టుకోకూడదు కనుక కొట్టివేశాను. పశ్చిమ బెంగాలులో యేమి చేశారో మనకు అక్కరలేదు.

శ్రీ బసవ మానయ్య 25-2-61 తేదీన ఒక షార్టు నోటీసు క్వశ్చను యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ : అవన్నీ వస్తాయి. వచ్చినప్పుడు వస్తూంటాయి. షార్టు నోటీసు క్వశ్చను ఆర్డినరీగా అయివుండవచ్చు. ఏమైనా రికార్డ్సును బట్టి చెప్పాలి గాని మూజువాణీగా యిప్పుడు చెప్పలేను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : క్రిందటిసభలో విశాఖపట్టణంలో ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ పెట్టడానికి ఫారన్ కంపెనీకి అనుమతిచ్చారా అని అడుగగా అఫీషియల్‌గా తెలియలేదన్నారు కంపెనీవారు పత్రికలో అడ్వర్టయిజ్ చేశారు

మిస్టర్ స్పీకర్ షార్టునోటీస్ క్వశ్చన్ ఇవ్వండి తీసుకుంటాము మంత్రి గారు జవాబు చెబుతారు.

MOTION

re-Appointment of a Tribunal to enquire into the circumstances responsible for the alleged leakage of Budget prior to its presentation.

మిస్టర్ స్పీకర్ . తరువాత శ్రీ రాజగోపాలనాయుడుగారు యిచ్చిన ప్రతిపాదన ఉంది.

"I hereby give notice of appointment of a Tribunal to enquire into the circumstances responsible for the leakage of the budget prior to its presentation by the Finance Minister in the State Assembly on 20-2-1960."

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అది అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్ . Leakage లేదని యిదివరకే చెప్పాను, కనుక అక్కరలేదు. Leakage question లేదు గవర్నమెంటు డిపార్టుమెంటు స్వయముగా వేసర్పుకు ఇస్తే leakage question లేదు. దొంగతనంగా సంపాదించుకొని అమ్ముకోవడం చేస్తే Official Secrets Act క్రిందకి వస్తోంది. కాని ఇది రాదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అది అవసరంలేదని చెప్పాను.

మిస్టర్ స్పీకర్ : నాకు గౌరవనీయులైన ఫైనాన్సు మినిస్టరుగారి వద్ద నుండి కొంత ఇన్ఫర్మేషన్ కావాలి. ఏమైనా బ్రాడ్డామంటే సందేహాలు వచ్చాయి. Budget questions విషయంలో 20-2-61 తారీఖున ఎన్ని గంట

లకు ఏ స్థలాలలో ఏ పేపర్లకు ఎవరు యిచ్చారు? ఏమేమి కాగితాలు ఇచ్చారు? మదరాసులో హిందూ, ఆంధ్ర పత్రిక, మదరాస్ మెయిల్ ఉన్నాయి విజయవాడలో ఆంధ్ర ప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర— నాలుగు డెయిలీస్ ఉన్నాయి. చిత్తూరులో రెండు ఉన్నాయి. ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ. మీ ఆఫీసర్లలో ఎవరెవరు ఏ తారీఖులలో ఎన్నిగంట లకు చిత్తూరు, విజయవాడ, మద్రాసులలో ఉన్న పత్రికలకు యిచ్చారు? Understanding ఏమిటి? Sealed cover లో ఇచ్చారా? ఇదివరకు ఇస్తున్నామనే policy తో ఇచ్చారా? Sealed cover లో ఇచ్చినట్లయితే ఎప్పుడు open చేయాలని understanding ఈ 8 విషయాలు కనుక్కొని నాకు చెప్పండి. ఇప్పుడు ready గా లేదా ఏమిటి?

*ఆర్థిక న్యాయశాఖల మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి). ఆఫీసును కను క్కొని చెపుతాను.

మిస్టర్ స్పీకర్. కనుక్కొని రేపు చెప్పండి Sealed cover లో ఇస్తే ఎప్పుడు open చేయమన్నారో అప్పుడు open చేయాలి అలా చేయకపోతే breach of confidence అవుతుంది దీనిలో బడ్జెటు స్పీచ్, బడ్జెటు మెమో రాండం, బడ్జెటు ప్రొపోజల్సు వంటివి మూడు నాలుగు వున్నవి. అవన్నీ ఎవరు ఎప్పుడు ఇచ్చారు? Publication అంటే 10 మందికి చెప్పడమేకదా? హైద్రా బాదులో వున్న పేపర్లకు ఎప్పుడు ఇచ్చారు? ఇక్కడ P.T.I., A.N.S. వగైరాలు వున్నవి. వాటికి ఎప్పుడు ఇచ్చారు? ఇక్కడ మన మెంబర్లకు 4 గంట లకు ఇచ్చారనుకోండి. సమగ్రమైన ఇన్‌ఫర్మేషన్ అంతా మంత్రిగారు తీసు కొనివస్తే దానిమీద ruling ఇస్తాను. ఇక్కడ leakage question లేదు. Breach of privelage question వుంది. Sealed cover లో ఇచ్చి ఫలానా అప్పుడు open చేయాలన్నట్లయితే ఆంధ్రపత్రిక ముందుగానే open చేసినందు వల్ల అది breach of confidence అవుతుంది. మనము దీనిమీద ruling ఇచ్చేటప్పుడు ఇవన్నీ ఆలోచించాలి. ఈ ruling ను All India level లో తీసుకొంటారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. అలాగేనండి.

శ్రీ యన్. పి. చెంగల్రాయనాయుడు · Budget leakage అనేది లేదు. ఇక్కడ Finance Secretary గారు press వారిని పిలిచి Secretariat లో ఇచ్చారని మా information. అప్పుడు ఎట్లా వుంటుంది, అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ · అది కనుక్కొంటాను. ముందుగా press వారికి ఇచ్చారా లేక మనతోపాటు వారికికూడ బడ్జెటుకాపీ ఇచ్చారా - అవన్నీ రేపు కనుక్కొని మంత్రిగారు చెపుతారు.

శ్రీ కె. యల్. నరసింహారావు : మద్రాసు చీఫ్ సెక్రటరీకి 11 గంటలకు press వారికి ఇవ్వవలసినదని మేము ఉత్తరం వ్రాశామని ఆర్థికమంత్రిగారు గారు చెప్పారు. ఆంధ్రపత్రికవారు వారికి 9 గంటలకే చేరినదని వ్రాశారు.

మిస్టర్ స్పీకర్ : రేపు వారు చెపుతారు, అలా ఏయే గవర్నమెంట్సుకు పంపించారు ఒక్క మద్రాసుకే పంపించారా ? ప్రక్కనున్న ఒరిస్సాకు, మహారాష్ట్రకు పంపించారా ? అవన్నీ కనుక్కొని మంత్రిగారు చెపితే దానిమీద ruling ఇస్తాను

BUSINESS OF THE HOUSE

*శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) : బెల్లం ధర పడిపోయినదని, రైతులు చాల కష్టనష్టాలకు గురి అవుతున్నారని Rule 74 క్రింద ఫిబ్రవరి 23 తేదీన motion ఇచ్చాను నేటివరకు రాలేదు, అధ్యక్షా. ఇప్పటికే చాల ఆలస్యమైంది.

మిస్టర్ స్పీకర్ · నేను చూస్తానుతెండి. బహుశా కొన్ని కొట్టేసివుంటాము. బడ్జెటు డిస్కషన్‌లో వచ్చే విషయాలన్నీ కొట్టేసివుంటాము. కొన్నిటిని నా absence లో డెప్యూటీ స్పీకర్‌గారు కొట్టేశారు. దానికి నేను బద్ధుణ్ని. దానికి వ్యతిరేకముగా పోవడానికి వీలులేదు. మిగిలినవి ఏమైనా వుంటే చూసి వీలైనంత తొందరలో మంత్రిగారు సమాధానము చెప్పేటట్లు చూస్తాను

PAPER LAID ON THE TABLE OF THE HOUSE

Audit Report of the Andhra Pradesh State Warehousing Corporation

**The Minister for Home (Sri M. Narasinga Rao) :* On behalf of the Minister for Agriculture I beg to lay on the Table under section 42 (9) of the Agricultural Produce (Development and Warehousing) Corporation Act, 1956 (Central Act 28 of 1956) a copy of the Audit Report of the Andhra Pradesh State Warehousing Corporation.

Mr. Speaker : Paper laid on the Table.

PRESENTATION OF THE REPORTS OF THE ANDHRA PRADESH REGIONAL COMMITTEE

(1) *On the Anahra Pradesh District Boards (Extention of Term of Office of Members) Bill, 1959*

Sri P. Narasinga Rao (Huzurnagar - General): Under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, on behalf of the Chairman, Andhra Pradesh Regional Committee, I beg to present the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh District Boards (Extension of term of Office of Members) Bill, 1959.

Mr. Speaker : Report presented.

(2) *On the Madras Agricultural Pests and Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1960*

Sri P. Narasinga Rao : Under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, I beg to present the Report of the Andhra Pradesh Regional Committee on the Madras Agricultural Pests and Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1960

Mr. Speaker : Report presented.

(3) *On the Hyderabad Record of Rights in Land Regulation (Andhra Pradesh Amendment) Bill, 1960*

Sri P. Narasinga Rao : Sir, under Rule 164-K of the Andhra Pradesh Legislative Assemby Rules, I beg to present the Report of the Andhra Pradesh Regional Committee on the Hyderabad Record of Rights in Land Regulation (Andhra Pradesh Amendment) Bill, 1960

Mr. Speaker : Report presented.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961-62 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XVII—Education Rs. 17,43,08,000

*శ్రీ ఆర్. లక్ష్మీనరసింహం దొర (టెక్కలి) · అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన విద్యాశాఖకు సంబంధించిన డిమాండును నేను బల పరుస్తూ, కొన్ని విషయములు మనవి చేయదలచుకున్నాను. విద్యాశాఖను చాల అభివృద్ధికి తేవడమువల్ల వారు అభినందనలు ప్రజలవద్దనుంచి అందుకో

గలిగారు University స్థాయిలో అయితేనేమి Secondary విద్య స్థాయిలో అయితేనేమి, ప్రైమరీ విద్యస్థాయిలో అయితేనేమి, మనము చాలా పురోగమిస్తున్నాము విద్యను రాష్ట్రములో పెంపొందించుకుంటున్నాము. ఉపాధ్యాయులలో అలజడి లేకుండా ఇతర రాష్ట్రాలలోవలె కాకుండా వారికి ఇచ్చే వేతనాలలో కాస్త మెరుగు చూపించగలిగాము. విద్యార్థిలోకములో కూడ శాంతిని నెలకొల్ప గలిగాము. అందుకు మనము సంతోషించవలసియున్నది. ప్రధానంగా గత రెండు మూడు సంవత్సరాలలో Elementary విద్యను గురించి, ప్రాథమిక విద్యను గురించి చాలా మార్పులు మన రాష్ట్రములో వచ్చినవి. ముఖ్యంగా ఇదివరలో Private Agency ద్వారా నడపబడుతున్న స్కూళ్ళను ఈనాడు ప్రభుత్వము స్వాధీనముచేసుకుని manage చేయగలుగుతున్నది ఈ విధానమువల్ల పొరుగు రాష్ట్రాలలో కలిగిన అలజడి మనము చూచాము. అలాంటి అలజడి ఏమీ లేకుండా మన రాష్ట్రములో చాలా శాంతియుతముగ జరిగిపోయినందుకు సంతోషము Primary Education విషయములో ఒక బ్రహ్మాండమైన మార్పు తెచ్చుకున్నాము. దేశములో ఉన్న బాలబాలికలు నిరభ్యంతరముగ విద్యను నేర్చుకోటానికి గురుతరమైన బాధ్యతతో కూడుకునిఉన్న ఒక పెద్దప్రణాళికను అమలుజరపటానికి సన్నాహములు జరుగుచున్నవి. దానికి కావలసినటువంటి ఆర్థికస్తోమత చేకూర్చటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది దానికి పెద్ద పెట్టున కావలసినటువంటిది. అనగా, ఉపాధ్యాయులకు ట్రైనింగును ఇచ్చి వచ్చే రెండుమూడు సంవత్సరములలో స్కూళ్ళను అన్నిటినీ సమర్థించటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది చాలా సమర్థతతో చేస్తున్నందుకు సంతోషించవలసి యున్నది అయితే Elementary Education విషయములో మాత్రము మన ప్రభుత్వము అనుసరిస్తున్న విధానము సంతృప్తికరముగ జరుగుచున్నదా, లేదా అనేది మంత్రిగారికి తెలియజేయ దలచుకున్నాను. ప్రాథమిక విద్య మన దేశములో ఉన్న ప్రజానీకానికి అందరికీ అందజేయడము చాలా అవసరము. లేకపోతే ప్రజాస్వామ్యానికే మనుగడ ఉండదు అని నా భయము. ఈనాడు మనము ఇస్తున్నటువంటి ప్రాథమిక విద్యా విధానము సంతృప్తికరముగ ఉన్నదా, దానిక్రింద అయ్యే ఖర్చుకుతగిన ఫలితములు ఇస్తున్నదా, అనేది మంత్రిగారే గమనించవలసి యున్నది. ఇప్పుడుఉన్న స్కూళ్ళకు బహుశః రెండురెట్లు స్కూళ్ళు కావలసి ఉంటాయేమో ననుకుంటాను ఇప్పటికే 7 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పుడు, ఇంక వచ్చే మూడు నాలుగు సంవత్సరములలో బహుశః ఏ 15, 16 కోట్లో కావలసిన అవసరము ఏర్పడుతుందని నా నమ్మకము. ఇంతసొమ్ము ఖర్చుచేసేటప్పుడు రాష్ట్రములో ఉన్న నిరక్షరాస్యుల నందరినీ అక్షరాస్యులుగ చేయగలుగుతున్నామా అనేది మంత్రి

గారు గమనించవలసి యున్నది. నా అనుభవము చెప్పాలంటే, ఇంతవరదాకా రాష్ట్రములో Aided Elementary Schools చాలా కాలమునుంచి ఉంటూ వచ్చినవి. వాటిద్వారా గ్రామసీమలలో విద్య తృప్తికరముగ కొనసాగడము లేదు. స్కూళ్ళలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికినీ, స్కూళ్ళలో ఎంతమంది విద్యార్థులు వచ్చినా, రాకపోయినా వచ్చినట్లుగాను చదువు నేర్చుకుంటునట్లు గాను లెక్కలు చూపినప్పటికినీ, సుమారు ఏడుకోట్లు ఖర్చుచేస్తున్నప్పటికినీ విద్య మాత్రము ప్రజానీకానికి వస్తున్నదని చెప్పుకునే అవకాశము లేకుండా పోయింది. అనేకమంది విద్యార్థులు ఏ రెండు మూడు సంవత్సరములో చదివి, ఆ తరువాత మానివేసి ఏదో వృత్తికి పోవడం జరుగుచున్నదని మనకు తెలుసు వాళ్ళు పెద్దవారు అయిన తరువాత, వారికి సంతకము చేయడము తప్ప, అంతకుపైన విద్య వచ్చిఉండదు అనే పరిస్థితిలో అనేకమంది ఉన్నారు అలాంటి వారందరిని నిరక్షరాస్యుల క్రిందనే లెక్కకట్టుకోవలసి ఉన్నది. ఆ విధముగ ఉండడమువల్ల ఈ ఆధునిక ప్రపంచములో ఏమేమి జరుగుతున్నదిన్నీ తెలుసుకో లేని పరిస్థితిలో ఉన్నారని చెప్పకతప్పదు. ఈ ప్రజాస్వామ్యములో వారు నిర్వహించవలసిన బాధ్యత తెలుసుకో లేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. అందువల్ల ప్రాథమిక విద్యను గురించి, elementary education గురించి ప్రభుత్వము అత్యంత శ్రద్ధతీసుకోవలసి యుంటుంది. నా మటుకు నేను ఈ లోపములు ఎట్లా ఏర్పడినవి అని ఆలోచిస్తూ వచ్చాను ప్రజలందరు అక్షరాస్యులనుగా చేస్తే విద్య విషయములో జరుగుతున్న లోపములు తక్షణమే కనిపెట్టగలరు విద్య బాగుగ పెంపొందింప జేయాలంటే, స్కూలుకు ముఖ్యంగా ఒక భవనము ఉండాలి. దానికి అవసరమైన పరికరములు ఉండాలి తరువాత చదువు నేర్పిన ఉపాధ్యాయుడు ఉండాలి. విద్యార్థులు ఉండాలి. ఈనాలుగు హంగులు ఉన్నవా, లేదా, అని ముందు చూడాలి.

Mr. Speaker : What about Basic Education ?

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహం దొర : I am coming to that also. ఇటీవల స్కూళ్ళుయొక్క సంఖ్య పెంచుదాము అనే ఆకాంక్ష బయలుదేరింది. అందుకొరకు స్కూలును పెట్టామనడము, అందులో training కానటువంటి వారిని అయినా ఎవరినో ఒక head master అని ఒకరిని వేయడము, తరువాత స్కూలుకు భవనము అనేది లేకుండా ఏ పూరిపాకనో, అద్దెకొంపనో, లేక ఏ చెట్టుక్రిందనో పెట్టడము, స్కూలును ఏర్పాటు చేశామని చెప్పుకోవడం జరుగుతున్నది. స్కూలుకు తగిన భవనం లేకుండా సరిగా చదువుకుని trainingఅయిన ఉపాధ్యాయుడు పరికరాలు లేకుండా, ఎవరినో కొంతమంది పిల్లలను పోగుచేసి

కూర్చుండబెట్టి, చదువుచెప్పమంటే, అది సరైన స్కూలు అనిపించుకోగలదా ? ఇలాంటివి దేశములో ఎన్నో ఉన్నవి. స్కూలు అంటే దానికి తగిన వాతావరణము create చేయాలి. అది college కానివ్వండి, secondary విద్యాశాల కానివ్వండి, ఏదైనా సరే. ముఖ్యంగా elementary పాఠశాలల విషయములో తగిన వాతావరణము ఉండాలి. అలాంటి వాతావరణము లేకపోవడము వల్ల అనేకమంది విద్యార్థులు private గా చదువుకుని పరీక్ష ప్యాసుఅవుతున్నారు. కాలేజీలకు వెళ్లకుండా కూడా పరీక్షలకు వెళ్లి ప్యాసు అవుతున్నారు వారు స్వయంకృషి వల్లనే విద్యావంతులు కాగలుగుతున్నారు. కాని చిన్నవయస్సు నుంచి అనగా ఆరు నుంచి 14 వ సంవత్సరముల వయస్సు మధ్యకాలములోఉన్న పిల్లలకు తగిన వాతావరణములో చదువు చెప్పించుకోకపోతే వారు మనము ఆశించినంత మేరకు విద్యావంతులు కాజాలరు స్కూల్సుకు తగిన వాతావరణము create చేయలేకపోతే, ఇప్పుడు ఖర్చుచేసేసొమ్ము అంతా వృథాఅనే చెప్పవచ్చు. ప్రప్రథమముగ ప్రతి స్కూలుకు కూడ భవనము అనేది ముఖ్యంగా ఉండాలి. ఇప్పుడు రాష్ట్రములోని స్కూళ్లకు ఎన్నింటికి భవనములు ఉన్నవో విచారించండి ఈ విషయమును గురించి మంత్రిగారు విచారించినట్లు కన్పించదు. ఈనాడు ఈ స్కూళ్లు అన్నీ local bodies చేతులలోనికి పోయినవి సమితులకు, జిల్లాపరిషత్తులకు పోయినవి వాటికి ప్రస్తుతము ఆర్థికస్తోమతు లేదు. స్కూలు పెట్టాలంటే, అది ఎక్కడనో సరైన వాతావరణంలేకుండా ఏర్పాటు చేస్తారు. దానికి ఏ అద్దెకొంపో పుచ్చుకుని ఏర్పాటుచేశామని చెబుతున్నారు. కాని తగిన భవనము లేకుండానే open చేస్తున్నారు. వాతావరణము కలుగజేసే స్తోమతు వారికి ప్రస్తుతములేదు. ఈ సందర్భములో నేను ఒక్క సూచన చేయదలచుకున్నాను. నాలుగు సంవత్సరములకో, అయిదు సంవత్సరములకో ఒక ప్రణాళికను వేసుకుని, రాష్ట్రములో ఉన్న అన్ని స్కూల్సుకు కూడ భవనములు ఏర్పాటుచేయాలి. దానితోబాటు క్రమేణ ఆర్థికస్తోమతు అందజేయాలి. ఆ విధముగ రాబోవు అయిదేళ్లలో స్కూల్సుకు భవనములు, పరికరములతో సహా అన్నీ ఏర్పాటుకావాలి. ఆవిధముగ జరిగినప్పుడే ఈ విద్యావిధానము సఫలముఅవుతుంది. పరికరములు, పుస్తకములు విషయములో ఒక్కవిషయము మనవిచేస్తాను. ఇదివరకు మనము కర్నూలులో ఉండగా Elementary Schools ను గురించి ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది. ప్రభుత్వము వాటిని కొంతవరకు అమలుజరిపి, తరువాత మానుకున్నారు. ప్రభుత్వము మాటవరుసకు ఆ సిఫార్సులు అంగీకరించాలే కాని, వాటిని అమలుజరపలేదు. స్పీకర్ గారు What about Basic Education ? అని అన్నారు. ఈ విషయమును గురించి కొద్దిగా చెప్పదలచుకున్నాను.

ఇప్పటికి రెండు సంవత్సరముల క్రితము ఖమ్మముదగ్గర ఒక గ్రామానికి వెళ్లాము. అక్కడ Basic Education కు సంబంధించిన స్కూలు ఉన్నది. ఏమేమి పరికరములు ఉన్నవో చూపించమని మాష్టరును అడిగితే, అవి పెట్టెలో ఉన్నవి, తాళముచెవి పోయిందన్నాడు. తీసి చూపించమని కోరినను, తాళముచెవి లేదుపొమ్మన్నాడు. ఈవిధముగ ఉన్నది ఈ Basic Education విషయము. ఆ పెట్టెను ఒక సంవత్సరముగ open చేయలేదని విన్నాము. కాని ఆ స్కూలును గురించి అనేక inspections జరిగాయి. స్కూలు బాగా జరుగుతున్నదని రిపోర్టులు ఉన్నవి. మరి ఆ Inspector ఎట్లా వ్రాశాడో తెలియదు. ఈవిషయము ప్రభుత్వము దృష్టికికూడ తేలేదు. కాబట్టి Basic Education ఎలాంటిదుస్థితిలో ఉన్నదో ఉదాహరణగా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఇక ఉపాధ్యాయుల విషయముకూడ అట్లాగే ఉన్నది విద్యార్థులు చూస్తే అది అంతే. ఇందులో ఉన్న లోపము ఏమిటి ? ఎక్కడ అని నాకు ఆలోచన పోయింది. Basic Education కు, Secondary Education కు చాలా తేడా ఉన్నది నేటి పరిస్థితులలో Basic Education పిల్లలకు చాలా అవసరము. Secondary Education లో ఉన్న లోపము అంతా, Basic Education సరిగా జరపకపోవడం వల్లనే. అది Purposeless Education కావడమువల్ల Secondary Education వల్ల దేశానికి ఉపకారము కాకుండా, పోవడమే కాకుండా ప్రజలలో అసంతృప్తి ప్రబలిపోవడము జరుగుతుంది. ఈ విధముగ ఉంటే, దేశములో నిరుద్యోగ సమస్య ఎట్లా తీరగలదు? అనేకమంది పనిలేకుండా ఊరకనే idle గా తిరగడము, ఆర్థికాభ్యున్నతికి ఏ విధముగను సహాయము చేయకపోవడము జరుగుతుంది. ఈ విషయమును గురించి తరువాత మనవిచేస్తాను. Elementary Education లో ఉన్న Basic స్థాయిని, Secondary Education లో ఉన్న విధానాన్ని రెంటికి integration లేకపోవడమువల్ల, ప్రజలలోగాక ముందు ఉపాధ్యాయులలో విశ్వాసము కనిపించదు. పిల్లలకు అంతకుముందే అభిలాష అనేది ఏర్పడదు ఈ రెండున్నూ ముందు integrate చేయవలసి యున్నది. Integrate చేయడములో Secondary Education లో గొప్ప మార్పు చేయవలసిన అవసరము ఉన్నది. ఉపాధ్యాయుల స్థాయిని పెంచవలసి యున్నది. కమిటీవారు సిఫార్సుచేశారు. అవసరమునుబట్టి, ఏ నాలుగు, అయిదు క్లాసులు చదువుకున్నవాడినో తీసుకునివచ్చి, అతను ఎట్లాగో ఏ Elementary School సర్టిఫికేటు సంపాదించుకుని వస్తే, అతనికి training ఇచ్చి, అక్కడ కూర్చోపెట్టి చదువు చెప్పమని అంటే, అతను అంత చిన్న వయస్సులో, చిన్న చదువుతో పిల్లల mentality ఎట్లా గ్రహించగలడు ? అతను పిల్లలకు తగిన వాతావరణము ఎట్లా create చేయగలడు ? కాబట్టి ఇది కూడదని నా అభిప్రాయము.

అందుకే దీనిని దూరదృష్టితో ఆలోచించి చేయవలెనని మేము ఇదివరకే pay committees లో సిఫార్సు చేశాము. ఆ school management గురించి, ఆ గ్రామంలో ఉన్న పంచాయితీకి కాస్త interest కలుగచేయండని అన్నాము ఇప్పుడు గ్రామాలలో పంచాయితీ అని ఒక గ్రామసంస్థ ఉన్నది. అది ఇప్పుడు కేవలం పంచాయితీ లెక్కలకు మాత్రమే ఉన్నదేమో అనిపిస్తుంది. పెద్ద, first class పంచాయితీలు తప్ప, మిగతా చిన్న పంచాయితీలన్నీ dormant గా ఉన్నాయి, ఏమి పనిచేయడం లేదు అందుచే, ఈ గ్రామ పంచాయితీలకు schools తో సంబంధము కలుగజేయండని ఇదివరకే సిఫార్సు చేశాము. ఆ schools సరియైన Condition లో ఉన్నదా, అందులో garden చేకూరిందా, దానికి సరియైన భవనం చేకూరిందా లేదా, ఉపాధ్యాయులు సరిగా పనిచేస్తున్నారా లేదా, ఈ mid-day-meals ఇస్తున్నాము గనుక, ఇవి పిల్లవాళ్ళకు సక్రమముగా అందుతున్నాయా లేదా ఈ విషయాన్ని చూడవలసినటువంటి బాధ్యత వారిపైన పెట్టవలసియుంటుంది. ఏదో వారిని కోరడముగాని, ప్రార్థించడము గాని కాకుండా, ఆ బాధ్యత వారిమీద పెట్టండని మనవి చేస్తున్నాను. ఇక ఈ mid day-meals మాత్రమే కాకుండా, school పిల్లలకు ఒక uniform dress కూడా ఇస్తే చాలా బాగుంటుంది. దానివల్ల వారిలో ఒక ఏకీభావం, ఒక national spirit, మేము అందరము ఒకజాతి పిల్లలము అనేటటువంటి భావన చిన్ననాటినుంచి వారికి ఏర్పడేదానికి అది తోడ్పడుతుంది. ఎప్పుడూ కుల్మాలతో, మతాలతో కొట్లాడుకొని చస్తున్న ఈ దేశములో ఆలాటి ఏకీభావన పిల్లలకు ఆవిధంగా కలుగజేయవలసిన అవసరం ఉన్నది. తరువాత secondary education చాలా పెరిగిపోతున్నది. మంత్రిగారిని ఈ విషయంలో congratulate చేయవలసియున్నది నిజంగా అనేక schools open చేశారు వాటికి తగినంత ప్రోత్సాహము ఇస్తున్నారు దేశములో కూడా ప్రజలనుంచి వాటికి response బాగా ఉన్నది ఎందుకంటే ప్రజలు మాకు schools కావాలని, ముందుకువచ్చి దానికి కావలసిన భవనాలకు, పరికరాలకు మొదలైనవాటికి కొన్ని వేల రూపాయలు విరాళాలు ఇస్తున్నారు. దీనిని బట్టి ప్రజానీకంలో చాలా అభిలాష కలుగుతున్నదని తెలుస్తున్నది. కాని ఈ secondary education విధానములో మాత్రము చాలా పెద్దలోపము ఏర్పడుతున్నదేమో అనుకొంటాను. ఎందుకంటే ఈ Secondary Schools లో చదువుకొన్నవాళ్లంతా నిరుద్యోగులు అయిపోతున్నారు. దురదృష్టవశాత్తు ఇపుడు మనదేశంలో చదువుకొన్నవాళ్లు physical work చేయడానికి ఒప్పుకోరు. physical work చేయకుండా, దేశముయొక్క ఆర్థికసంపత్తును పెంచడం అసాధ్యం. ఏ రంగములోనైనా వ్యవసాయ రంగములోగాని, పారిశ్రామిక

రంగములోనైనా, physical work చేయాలి. కాని మన చదువుకొన్నవాళ్లందరు social work చేయడానికే, అంటే ఏ డాక్టరుగానో, ఇంజనీరుగానో పని చేయాలని ఆలోచన చేస్తారేగాని, దేశముయొక్క ఆర్థికసంపత్తును పెంపొందింప చేయడానికి ఆలోచనచేయడంలేదు మనం అవలంబించిన విద్యావిధానమే అటువంటిది అనుకొంటాను ఇప్పుడు చిన్న పరిశ్రమలు చిన్న పరిశ్రమలు అంటున్నారు. దీన్నిగురించి అనేక corporations కల్పిస్తున్నాము, ప్రతిరోజు ఉపన్యాసాలు ఇస్తున్నాము, శాసనసభలోను, బయటకూడా ఈ దేశముయొక్క ఆర్థికసంపత్తును పెంపొందించడానికి ఒక్క వ్యవసాయం చాలదు ఉన్న ప్రజలకి అందరికి employment కల్పించాలంటే, వ్యవసాయం ఒక్కటే చాలదు ఇతర రంగాలు కూడా open చేసుకోవాలి అందులో గ్రామసీమలలో ప్రజానీకానికి విస్తారముగా ఈ employment opportunities కలుగజేయాలంటే, చిన్నపరిశ్రమలు కావాలని చెప్పుతున్నారు కాని ఎప్పుడైనా కల్పించగలిగామా ? నా దగ్గరికి ఒక Industrial officer వచ్చి ఎన్నోసార్లు అడిగివాడు, ఈ చిన్నపరిశ్రమలు స్థాపించే విషయంగురించి కాని వీటి విషయం నాకేమైనా తెలిస్తేనా? ఆ విద్య నాకు తెలిస్తేనా? ఆ జ్ఞానం మనకు ఉంటేనా? ఆ అభిలాష మనకు కలిగితేనా? పరిశ్రమలను నడిపించడం ఎట్లాగో నాకు తెలియదు, నాకే కాదు దేశంలో ఉన్న అందరికి తెలియదు. ఆ పరిశ్రమలన్నీ సనాతనంగా వస్తూండేవి దేవాంగులనో, కమ్మరి అని కుమ్మరి అని వీళ్లకు ఆయావృత్తివిద్యలు ఉండేవి. వాళ్ల నాన్న, అమ్మలు చెప్పిన విద్యలు, వాళ్లసంతతికి వంశపారంపర్యంగా. కాని ప్రభుత్వము ఈవృత్తివిద్యలకు, సాంకేతిక విద్యలకు ఎక్కడా ప్రోత్సాహం చేయలేదు ఎన్నాళ్ళనుంచో కష్టపడి, జిల్లాకొక Poly technic School పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు ఈ Poly-technic పూర్తిగా పనిచేయడానికి 4, 5 ఏళ్లు పడుతుంది ఇట్లా అయితే, ఎన్నాళ్ళకు ఈ పరిశ్రమల కొనసాగించగలుగుతాము. అనేకమైనటువంటి High Schools పెట్టడంవల్ల ఉపకారము కాదు, అపకారమే కలుగుతుందని నాకు భయముగా ఉన్నది. విపరీతమైన భావాలు ప్రజలలో కలుగుతాయి. ఎప్పుడైతే, employment లేకపోతుందో జీవితవ్యవస్థ కల్పించుకోడానికి తమకు ఎప్పుడైతే స్వయంశక్తి లేకపోతుందో, ప్రజలలో విపరీతమైన భావాలు ఏర్పడుతాయి, అసంతృప్తి ఏర్పడుతుంది. అందుచేత, ఇప్పుడుపెట్టే High schools అన్నీ Multi-purpose Schools గానో, Trade Schools గానో, Poly-technic Schools గానో పెట్టమని నేను మనవి చేస్తున్నాను. ఊరికే III form IV form, V form అని పెట్టి అందులో చదివినవారికి ఒక సర్టిఫికేటు ఇస్తే దానివల్ల ప్రయోజనం లేదు. ఇప్పుడు ఈ High Schools నుంచి వచ్చేవారు, కొంతమంది elementary

school teachers గా పనిచేస్తున్నారు. కొంతమంది constables గా పని చేస్తున్నారు. కొంతమంది clerks గా పనిచేస్తున్నారు. కాని, clerks పనికి ఇప్పుడు graduates వస్తున్నారు కనుక వాళ్ళకు ఆ అవకాశంకూడా తగ్గి పోయింది. బహుశా, ఇప్పుడు clerks లో రెండు విభాగాలు, graduates, non-graduates అని చేసివేసినారు కనుక ఈ High School నుంచి వచ్చేవారికి అవకాశం తగ్గిపోయింది. అటువంటప్పుడు, ప్రతిసంవత్సరం ఈ high schools నుండి వేలకొలది pass అవుతూ వస్తూ ఉంటే ఈ పిల్లల గతి ఏమికావాలి? చాలా దారుణ పరిస్థితులు ఏర్పడుతాయి. అందు వల్ల ఇప్పుడే జాగ్రత వహించి వీరందరితో physical work చేయించి, దేశముయొక్క ఆర్థిక సంపత్తును పెంపొందించటానికి ప్రభుత్వము ఆలోచించాలి. ఇది కష్టమైనపనే. ఇప్పుడు మేము ఒక trade school గాని, ఒక poly technic school గాని, ఒక వృత్తివిద్య గాని, ఒక technological school గాని పెట్టుకోడానికి అవకాశంలేదు. ఎందుకంటే మనదేశంలో industries అభివృద్ధి కాలేదు. industries అభివృద్ధి అయిఉంటే, బహుశా, industrialists ఈ technical schools పెట్టిఉందురు. ఈ technical విద్య, సాంకేతికవిద్య ప్రకానీకంలో లేకపోవడం వల్లనే, ఈ నిస్పృహా యువక లోకములో ఏర్ప డింది దానిని తొలగించవలసిందని మనవి చేస్తున్నాను. ఇక secondary schools లో teachers యొక్క పరిస్థితి కొంత అభివృద్ధిచేశారు. బహుశా, మంత్రిగారికి ఉపాధ్యాయులందరు చాలా కృతజ్ఞతలు చెప్పగలుగుతారు. కాని యింకా వారి జీతాలు సంతృప్తికరంగా లేవని మనవిచేస్తున్నాను. ఇంకా పెంచు టకు అవకాశాలు కల్పించుకోవాలి.

యూనివర్సిటీ రంగంలో అభివృద్ధి బాగానే సాగుతోంది. చాల కళా శాలలు పెట్టారు. యూనివర్సిటీ ఎడ్యుకేషన్ పాశ్చాత్య పద్ధతిలో మనంకూడ ప్రైవేటు వ్యవస్థల చేతుల్లో ఉంచాము. ప్రైవేటు కాలేజీలు ఉన్నవి. వీటిలో ఉపాధ్యాయులకు తగిన వేతనాలు యివ్వటంలేదు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రికమెండ్ చేసిన స్కేల్సుగాని, మనప్రభుత్వ స్కేల్సుగాని యివ్వటం లేదు. ఒకేదేశంలో, ఒకేవ్యవస్థలో, ఒకేఉద్యోగం చేస్తున్నవారి జీతాలలో తారతమ్యాలు ఉండటం అసంతృప్తికి కారణం అవుతోంది. ప్రైవేటుసంస్థలు తమ ఆర్థిక స్తోమత పెంచుకొని వారికి తగు జీతాలు యివ్వాలి, లేక ప్రభుత్వం ఆ సంస్థలకు తగిన సహాయం చేయాలని కోరుతున్నాను.

ఇన్ని రంగాలలో అభివృద్ధి సాగిపోతున్నందుకు మంత్రిగారిని అభినందిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ జి. జగన్నాథరాజు (ఉండి) : అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరస్తూ ముఖ్యంగా కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్నాను.

మూడు సంవత్సరాల డిగ్రీకోర్సు ప్రవేశ పెట్టిన తరువాత కళాశాలల ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నదని చెప్పుటకు విచారిస్తున్నాను. ఈ కోర్సు ప్రవేశ పెట్టిన సందర్భంలో యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌వారు ప్రతి కాలేజీకి, First Grade College అయితే $1\frac{1}{2}$ లక్షలు non-recurring grant క్రింద 90 వేలు మూడు సంవత్సరాలకు recurring grant క్రింద సహాయం చేయబోతున్నారు. ఆ విధంగా తెలియపరచారుకూడ. కాని వారు యిందులో ఒక షరతు పెట్టారు, కాలేజీలలో ఉన్న విద్యార్థుల సంఖ్య క్రమేపి వెయ్యి వరకు తగ్గించాలన్నారు వారి ఉద్దేశం మంచిదేకావచ్చును ఈ సంఖ్య పెరుగుతున్నకొద్దీ efficiency, సామర్థ్యం, తగ్గుతుందనే ఉద్దేశంతో దానిని పరిమితం చేస్తే సామర్థ్యం పెరుగుతుందని, వారు ఆ షరతు పెట్టినారని ఊహించవలసి వస్తోంది కాని దాని పరిణామం చూస్తే fee income తగ్గుతోంది ఇదివరకే స్వయంపోషకంగా లేని కాలేజీల పరిస్థితి యిప్పుడు మరింత అధ్వాన్న పరిస్థితికి వస్తోంది. కేవలం యీ మూడేండ్ల డిగ్రీకోర్సు ప్రవేశ, పెట్టినందువల్ల యీ సంస్థలకు నష్టంవస్తే, కొంతమేరకు ప్రభుత్వం సహాయం చేస్తుందని ఉపన్యాసాలు చెబుతూవచ్చారు. అదనంగా అయ్యే ఖర్చుమేరకు సహాయం చేస్తామని చెప్పారు కాని ఆ అదనపు ఖర్చు ఏమిటి? దీనికి interpretation యివ్వటంలో రెండు అర్థాలు ఉన్నవి ఈ మూడేండ్ల డిగ్రీకోర్సు ప్రవేశపెట్టక పూర్వం ఎంతఖర్చు అయ్యేదో, యిది ప్రవేశపెట్టిన తరువాత ఎంత ఖర్చు అవుతున్నదో, చూసి యీ రెంటికీ తేడాఉంటే అది additional cost అవుతుంది—అనేది అర్థరహితం Additional cost అనేది యీ విధంగా చూడకూడదు విద్యార్థుల సంఖ్య తగ్గిస్తున్నప్పుడు accommodation గురించిగాని, additional staff గురించిగాని, additional equipment గురించిగాని అదనపు ఖర్చు వుండదు. విద్యార్థుల సంఖ్య తగ్గిస్తూంటే, అదనపు ఖర్చు ఏమి ఉంటుంది? దానికి నిజమైన అర్థము చెప్పాలంటే ప్రస్తుతం ఇప్పుడు అవుతున్న ఖర్చును ప్రస్తుతంవున్న విద్యార్థి సంఖ్యచేత భాగిస్తే యిప్పుడు ఒక్కొక్క విద్యార్థికి ఎంతఖర్చు అవుతున్నదో తెలుస్తుంది. ఈ కోర్సును ప్రవేశపెట్టక పూర్వం అప్పుడు అయిన ఖర్చును తీసుకొని అప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్యతో భాగిస్తే, మనకు వచ్చిన కోటా (quota) ఒక్కొక్క విద్యార్థికి ఎంతఖర్చు అయివుండేదో తేల్తుంది. ఈ రెండింటితేడా additional ఖర్చుక్రింద

వస్తుంది. ఈ formula ఎందుకు ఎడాప్టు చేయుటలేదో ఆశ్చర్యముగా ఉన్నది. Additional cost తేల్చాలంటే యీ formula ను అవలంబించాలి. ఇది నేను సూచించిందికాదు. మూడేండ్ల డిగ్రీకోర్సు అమలు జరిపేసందర్భంలో వారు ఏర్పాటుచేసిన కమిటీలో లక్ష్మణస్వామి మొదలియార్ వగయిరా ఉన్న ఎస్టిమేట్సు కమిటీలో యిది వారు చెప్పారు. ఒక్కొక్క విద్యార్థికి ఎంత ఖర్చు అవుతుందో, ఆ ప్రాతిపదిక మీద ఆధారపడి యీ ఎస్టిమేట్సు తయారు చేశారు. ఈనాడు additional equipment కు, additional staff కు, additional accommodation కు సహాయం చేస్తామనేదానికంటె అదనంగా ఎంత ఖర్చుఅవుతోందో అనేది ప్రభుత్వదృష్టిలో పెట్టుకోవాలి.

సోదర సభ్యులు చాలమంది చెప్పారు అధ్యాపకుల వేతనాలు చాల తక్కువగా ఉన్నవి, ఎక్కువ ప్రతిభావంతులను ఆకర్షించుటకు వీలులేకుండ పోతోంది అందుచేత యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌వారి స్కేల్సు అమలు జరపాలనే ఉద్దేశంతో ప్రయత్నంచేస్తున్నాము కాని యీ స్కేల్సు అమలు జరపాలంటే సెంట్రల్ గవర్నమెంటు ఒక విషయం చెప్పారు స్టేట్ ప్రభుత్వం, ప్రైవేట్ మేనేజ్ మెంట్ సగం భరిస్తే, కేంద్రంవారు సగం భరించుటకు సిద్ధంగా ఉన్నామని చెప్పినారు. కాని మన దురదృష్టవశాత్తు ప్రైవేట్ మేనేజ్ మెంట్ వారు 25% భరించుటకు సిద్ధముగా ఉన్నా, మన ప్రభుత్వం 25% కంట్రిబ్యూషన్ యివ్వని కారణాన, మొత్తము కేంద్రము యిచ్చే గ్రాంటు లభ్యంకాకుండా పోవచ్చుననే విషయం ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను ఏ మాత్రము అశ్రద్ధచేసినా, యీ కళాశాలలు మూసివేయవలసిన దుర్గతి పడుతుందని మనవిచేస్తున్నాను

(*Sri P. Rajagopal Naidu in the Chair*)

గవర్నమెంటు కాలేజీలలో కూడ యూనివర్శిటీ గ్రాంట్స్ స్కేల్సు ప్రకారం యిద్దామని ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు కనబడుతోంది. కాని ఆ స్కేల్సు అమలుజరిపితే పెద్ద మొత్తం అవుతుందని తెలుస్తోంది, అందుకు పూను కోనటమా, లేదా, అనేది ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది ప్రశంసనీయం కాదు. Privately managed colleges కు సహాయం చేసేది ఉండగా, ప్రభుత్వ కాలేజీలలో గ్రేడ్సు హెచ్చు చేయుటకు హెచ్చుసొమ్ము అవుతుందని సాకుగా చెప్పుట మంచిదికాదు.

హైయ్యర్ సెకండరీ స్కూల్సు విషయం ఉన్నది. ఉదాహరణకు భీమవరము S. A. G M. హైస్కూలు గురించి ప్రస్తావన చేస్తాను. ఈ స్కూలు ప్రైవేటు మేనేజిమెంటుక్రింద ఉన్నది. ఉపాధ్యాయులకు నాలుగయిదు మాసాలు వేతనాలు యివ్వకుండ ఆ మేనేజ్‌మెంట్ చేసింది. అందుపై అధ్యాప

కులు ప్రభుత్వానికి విన్నపములు పంపారు D. E. O., Regional Director of Public Instruction విచారణ జరిపారు. కాని ప్రభుత్వం యింతవరకు సరైన చర్య తీసుకొనలేదు. నాలుగయిదు మాసాలు జీతాలు లేకపోతే డైరెక్టరు దృష్టికి తెస్తే, అన్ని రిపోర్ట్సు అందిన మీదట, ప్రభుత్వంవారు D E.O ద్వారా ఉపాధ్యాయులకు వేతనాలు యిప్పించుట జరిగింది. కాని యిది పునరావృత్తం అవుతోంది తిరిగి నాలుగయిదు మాసాలనుంచి జీతాలు లేవు. ఈవిధంగా పునరావృత్తం కాకుండ ప్రభుత్వంవారు చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇది చాల ఘోరమైన విషయము. నెలకు 60 రూపాయలు జీతము తెచ్చుకొనే అధ్యాపకులకు ఐదారుమాసాలుగా జీతాలు ఇవ్వకుండాపోతే, వారి స్థితి ఏమిటో ఆలోచించాలని కోరుతున్నాను వారు చేసుకొన్న ఫిర్యాదులు డైరక్టర్ గారి దగ్గర ప్రస్తుతము ఉన్నవి. మంత్రిగారు వాటిని తెప్పించి వెంటనే పరిశీలించి, ఇందు విషయములో అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

*శ్రీ ఎస్. జగన్నాథం : అధ్యక్షా, ఈ విద్యాశాఖపై 17 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. మనకు వచ్చే రాబడిలో ఇంచుమించు ఐదవ వంతు దీనికొరకు ఖర్చుపెట్టటం జరుగుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఉన్నటువంటి విద్యావిధానానికి, వచ్చినతర్వాత ఉన్నటువంటి విద్యావిధానానికి మధ్య ఉన్న తారతమ్యం మనం గమనిస్తే, ప్రస్తుత విద్యావిధానం సక్రమంగా ఉన్నదో లేదో, ఈ శాఖపై ఖర్చుపెడుతున్న డబ్బు సక్రమంగా ఉపయోగపడుతున్నదో లేదో బోధపడుతుంది 200 జనాభా ఉన్న ప్రతి గ్రామానికి ఒక స్కూల్ ఇవ్వాలని, స్కూల్ భవనాలు కట్టాలని చెబుతున్నారు. ప్రతి గ్రామంలోను ఒక స్కూల్ పెట్టినంత మాత్రమున, పిల్లలకు సక్రమంగా విద్య అబ్బుతుందని భావించటానికి వీలులేదు కేవలం స్టేట్‌స్టిక్స్ పర్పస్ కొరకే, అధికసంఖ్యలో స్కూల్స్ తెరవడం జరుగుతున్నది అంతేగాని, ప్రస్తుతం పిల్లలకు చక్కని విద్య లభ్యం కావటంలేదని నేను అనుకొంటున్నాను. ప్రయిమరీ స్కూల్స్‌లో 6 సం.నుండి 11 సం.వరకు విద్యాభ్యాసము చేస్తున్న పిల్లలకు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్య చెబుతున్నారు? ఈనాడు వారికి ఎటువంటి సిలబస్ పెడుతున్నారు? పూర్వము—15 సంవత్సరాలకు పూర్వము—కుర్రవానికి అక్షరాభ్యాసము జరిగి, పూర్తిగా గుణింతం వచ్చినతర్వాత అతనిని ఒకటవతరగతిలో జాయిన్ చేయించటం జరిగేది అక్షరాభ్యాసం జరిగిన ఆరునెలలకో, సంవత్సరానికో అతనికి పూర్తిగా గుణింతం వచ్చేది. గుణింతం వచ్చాక, అతన్ని ఒకటవక్లాసులో చేర్పించేవారు. కాని ఇప్పుడు, అక్షరాభ్యాసం మొదలుపెట్టిన

మరునాడే మొదటితరగతి పుస్తకం ఆ కుర్రవాడి చేతిలో పెడుతున్నారు. ఇప్పుడు అక్షరాభ్యాసం లేదు గుణింతం చెప్పటంలేదు. ఏ విధంగా పాఠం చెబుతున్నారంటే,—ఏదో ఒక బొమ్మ చూపిస్తూ — "ఇది ఫలానా బొమ్మ" అని పిల్లవాళ్ళకు చూపటం జరుగుతున్నది. అది ఎంతవరకు పిల్లవాళ్లు గ్రహిస్తున్నారు అన్నది ఆలోచించాలి. పూర్వం ఐదుసంవత్సరాల వయస్సు గలవారికి గుణింతం చక్కగా వచ్చినతర్వాత వరుసగా ప్రతిసంవత్సరం ప్రతి క్లాసు పాసు అవుతూ ఐదుసంవత్సరాలు-ఐదుక్లాసులు పూర్తిచేసిన తర్వాత ఎటువంటి పుస్తకము ఇచ్చినాసరే, వారికి చక్కగా చదివే జ్ఞానం ఉండేది. అక్షరాభ్యాసం అయిన మొదటి ఐదుసంవత్సరాలు ఐదు క్లాసులు చదివి, ఆరవక్లాసులోకి వచ్చేసరికి-మిడిల్‌స్కూల్‌లో జాయిన్ అయ్యేసరికి—ఎటువంటి లెక్క ఇచ్చినా చేసే శక్తి అతడికి ఉండేది. కాని ఈనాడు ఐదు క్లాసులు చదివినవాడికి ఏదైనా పుస్తకం ఇచ్చి చదవమంటే, తడుముకొని చదవటంతప్ప, పూర్తి పరిజ్ఞానంతో చదవలేకుండా ఉన్నాడు. ఆరవక్లాసులోకి వచ్చినప్పటికి, పూర్తిగా 20 ఎక్కాలు రాని పరిస్థితిలో యీనాడు పిల్లవాళ్లు ఉన్నారు

ప్రభుత్వం prescribe చేస్తున్న సిలబస్ ఎలా ఉన్నదంటే,—రెండవ తరగతి పిల్లవాళ్లు చదువుతున్న పుస్తకాలు మొత్తం ఆరేడు ఉన్నవి తన వయస్సు ఎంతోకూడ చెప్పలేని పిల్లవానికి, స్కూల్‌కు వెళ్ళి ఇంటికి తిరిగి రాగలడా, లేదా, దారిలో తప్పిపోతాడా, అని అనిపించే వయసుగల పిల్లవానికి అన్ని పుస్తకాలుఇస్తే, వారేమి చదివి అర్థంచేసుకోగలరో ఆలోచించండి. వాచకం, జాగ్రఫి, సివిక్సు మొదలైన పుస్తకాల పేర్లుకూడ చెప్పలేని పరిస్థితిలో ఆ కుర్రవాళ్ళు ఉన్నారు. రెండవతరగతి చదివే కుర్రవాడికి 5 పుస్తకాలు పెట్టటం, అతడు వాటిని చదివి అర్థంచేసుకొని జ్ఞానం పొందాలనే ఉద్దేశంతోనే పెట్టారా అని అడుగుతున్నాను ఐదవతరగతి పిల్లవాడు ఎటువంటి పుస్తకమైనా చదివేపరిస్థితిలో ఉండాలి. ఎటువంటి లెక్క ఇచ్చినా చేయగలిగే స్థితిలోఉండాలి. ఐదవతరగతి వరకు చదివి ఎవరైనా మానివేస్తారు అనుకోండి. అటువంటివాళ్లు ఏ పుస్తకం అయినా, చదవటం, వ్రాయటం నేర్పగలిగి ఉండాలి. ఈ నాడు ఐదవతరగతి పాసైనవారు తడుముకోకుండా చదవగలిగి, తప్పులు లేకుండా వ్రాసి, రూపాయి చిల్లర లెక్కపెట్టుకోగలిగేస్థితిలో లేరని చెప్పటానికి చాల విచారకరంగాఉంది కాబట్టి ప్రభుత్వం స్కూల్స్ సంఖ్య పెంచటంతోపాటు సక్రమమైన విద్య పిల్లవాళ్ళకు అందించటానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. మనం ఇంగ్లీషుభాషకు రానురాను ప్రాధాన్యత తగ్గిస్తామంటున్నాము. 15 సంవత్సరాలలో ఇంగ్లీషు పూర్తిగా లేకుండా చేస్తామని మన

కాన్‌స్టిట్యూషన్‌లో చెప్పటం జరిగింది. కాని, యీనాటికి యస్.యస్.యల్.సి. పరీక్షలో అన్ని సబ్‌జక్ట్సుతోపాటు ఇంగ్లీషుకుకూడ 40 పర్సెంట్ మార్కులు వస్తే గాని పాస్ కావటానికి వీలులేదని చెప్పటంలో ఉన్న అంతరార్థం ఏమిటో నాకుఅర్థం కావటంలేదు. ఇంగ్లీషులో తెలుగులో 40 మార్కులు రావాలన్నారు. మిగతా సబ్‌జక్ట్సులో 25 పర్సెంట్‌కంటె తక్కువ మార్కులు రాకూడదు అన్నారు. ఆవిధంగా మినియమ్ 25 పర్సెంట్ ప్రతిసబ్‌జక్టులో మార్కులు రావాలని చెప్పటం మంచిది కాదని నేను అనుకొంటున్నాను. మొత్తం టోటల్ ఎగ్రిగేట్ ఇంత ఉండాలని పెట్టండి టోటల్ ఎగ్రిగేట్ 50 పర్సెంట్ రావాలని పెట్టండి, పరవాలేదు. మినిమమ్ 25 మార్కులు రావాలని చెప్పటం సరైందికాదు. ఐదు సబ్‌జక్ట్సులలో నూటికి 80 మార్కులు సంపాదించి, ఆరవసబ్‌జక్టులో (ఏలెఖ్ఖలలోనో) పది పర్సెంట్ మార్కులు తెచ్చుకొంటే, అతనికి లెఖ్ఖలలో మినిమమ్ పర్సంటేజ్ ఆఫ్ మార్క్స్ రాలేదనే ఉద్దేశంతో ఫెయిల్ చేయటం ఏమి న్యాయమో ఆలోచించండి. ఎస్ ఎస్. యల్. సి పాసై, కాలేజీలో చేరిన తర్వాత, తాను నేర్చుకొన్న సబ్‌జక్ట్సు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. అతడు కాలేజీలో చేరినతర్వాత ఏదో ఒక సబ్‌జక్టులో స్పెషలైజ్ చేయటం జరుగుతున్నది. యస్. యస్ యల్. సి. లో లెక్కలలో మినిమమ్ పర్సెంటేజ్ ఆఫ్ మార్క్స్ రాకపోయినప్పటికీ, అతడిని పాస్‌చేస్తే పి యు. సి లో లెక్కలు సబ్‌జక్టు తీసుకోకుండా, ఎకనమిక్స్ పాలిటిక్స్ తీసుకొని ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యే అవకాశాలు ఉన్నవి. కాబట్టి యస్.యస్ యల్ సి లో ఏదో ఒక సబ్‌జక్టులో మినిమమ్ పర్సంటేజ్ అఫ్ మార్క్స్ రానంతమాత్రాన అతని భవిష్యత్ జీవితమంతా పాడై పోతే—అది చాల విచారకరమైన విషయమని మనవి చేస్తున్నాను నాతో చదువుకొన్నవారు ఒకరు ఉన్నారు. యస్ యస్ యల్.సి. లో లెక్కలలో 25 పర్సెంట్ మార్కులు రాక, మూడు సార్లు ఫెయిల్ అయి, తర్వాత మెట్రిక్ పాసై, కాలేజీలోచేరి ఇంటర్ మీడియట్ బి. ఏ. లలో ఫస్ట్‌క్లాస్ తీసుకువచ్చి ఇప్పుడు గెజిటెడ్ ఆఫీసర్‌గా ఉన్నారు. కాబట్టి మినిమమ్ పర్సంటేజ్ ఆఫ్ మార్క్స్ అని లేకుండా మొత్తంమీద ఎగ్రిగేట్ మార్క్స్ 50 పర్సెంట్ రావాలని పెట్టండి. ఎగ్రిగేట్ మార్క్స్ 50 వచ్చి, ఒక సబ్‌జక్ట్‌లో జీరో వచ్చినా, పాస్ చేసే పద్ధతి పెడితే చాలమంది విద్యార్థులకు ఉపయోగం చేసినవారము అవుతామని మనవిచేస్తున్నాను.

శ్రీకాకుళంజిల్లాలో వచ్చే సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాల పెడుతున్నామని మంత్రిగారు సెలవిచ్చారు అందుకు శ్రీకాకుళంజిల్లా ప్రజల తరఫున మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. గవర్నమెంట్ టెక్స్ట్

బుక్స్ పబ్లిష్ చేస్తున్నారు. కాని, పిల్లవాళ్ళకు ఇంతవరకు పుస్తకాలు అందటం లేదు. ప్రభుత్వం ఎందులో చేయిపెడితే, అందులో కరువు అయినట్లు-నవంబరు నెల వచ్చినప్పటికీ, పిల్లవాళ్ళకు (ప్రయిమరీ స్కూల్సునుండి సెకండరీ స్కూల్సు వరకుకూడ) పుస్తకాలు అందటం లేదంటే-అది చాల శోచనీయమైన విషయ మని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ వి. కూర్మయ్య(గుడివాడ-రిజర్వుడ్) అధ్యక్షా, నేను ఈ **demand** ను బలపరుస్తున్నాను. ఈ మంత్రిగారు **education portfolio** ను తీసుకున్న తరువాత **secondary education, technical education** చాల అభివృద్ధి పొందింది అనుటలో ఆశ్చర్యం ఏమీలేదు. కాని ప్రభుత్వదృష్టికి కొన్ని విషయాలు తేదలుచుకున్నాను. **Compulsory Education Act pass** చేశాము. ఈ **Compulsory Act** ప్రకారం బీదలందరు పాఠశాలలకు రావాలంటే చాల కష్టం. అందుచేత బీదవిద్యార్థులందరికి ఏదో కొంత వేతనం యివ్వాలి హరి జనులు, గిరిజనులు మొదలైనటువంటివారు సాధారణంగా గ్రామాలలో రైతుల దగ్గర పాలేరుతనం ఉంటారు 10 సంవత్సరాల లోపలవాడికి కూడ మా ప్రాంతంలో 10 బస్తాలు యిస్తూఉంటారు. ఆ ఆదాయం లేనిదే తల్లిదండ్రులు తమ బిడ్డలను బడికి పంపించరు కాబట్టి విద్యార్థి వేతనాలు నెలకు రెండు రూపాయలో, 3 రూపాయలో, 4 రూపాయలో యిచ్చినట్లయితే **compulsory education** ను సార్థకం చేసినవాళ్ళం అవుతాము బీదలు బడికి వెళ్ళి చదువు కొనే ఏర్పాటుచేసినవాళ్ళం అవుతాము. **High Schools** ఎక్కువచేశారు. ఎక్కువమంది పిల్లలు బడికి పోతున్నారు. 1956-57 సంవత్సరం తరువాత ప్రారంభించిన **High Schools** కు గాని, **Middle Schools** కు గాని **fee concession** తక్కువ యిస్తున్నారు. 3½ రు. పాతపాఠశాలలకు యిస్తే క్రొత్త పాఠశాలలకు రు. 2½ మాత్రమే యిస్తున్నట్లుగా చాలమంది మేనేజర్లు చెపు తున్నారు. ఒకసారి మంత్రిగారికి కూడ ఈ విషయం తెలియచేసినారు. పాఠ శాలలు వృద్ధిచేస్తున్నాం. విద్యార్థులు ఎక్కువగా వస్తున్నారు 1956-57 సంవత్సరం తరువాత పెట్టినటువంటి **High Schools** కు గాని, **Middle Schools** కు గాని, లేక **additional sections** కు గాని 2½ రూపాయలు మాత్రమే విద్యార్థి 1 కి యిచ్చి, పాత పాఠశాలలో రు. 3½ యివ్వడం చాల అన్యాయంగా ఉన్నది. **compulsory education** పెట్టి విద్యార్థుల నందరిని బడికి పంపించి, విద్యావ్యాప్తి చేయాలని ఒకవైపున చేస్తున్నాము. ఇంకొక వైపున క్రొత్తగా స్థాపింపబడినటువంటి పాఠశాలలకు తక్కువ **fee income**

యిస్తున్నాం. అది చాల అన్యాయం. దానిని ప్రభుత్వం ఆలోచించాలని నేను కోరుతున్నాను Director గారు recommend చేసినప్పటికి కూడ ప్రభుత్వం డబ్బులేదనే సాకుతో దీనిని reject చేసినట్లు తెలుస్తున్నది మనం విద్యా పద్దు క్రింద కొన్ని కోట్లు ఖర్చుపెడుతున్నాము. అన్ని పద్దుల కంటె విద్యకే చాల ఎక్కువ మొత్తం ఖర్చుపెట్టాలి. అన్ని దానాల కంటె విద్యాదానం గొప్పది అని చెప్పారు కాబట్టి 1957 సంవత్సరం తరువాత ప్రారంభించిన High Schools కు, Middle Schools కు పాత పాఠశాలలవలె fee concession ఏర్పాటు చేస్తారని నేను ఆశిస్తూఉన్నాను. ప్రాథమిక పాఠశాలలనన్నిటినీ ప్రభుత్వస్వాధీనం లోకి తీసుకోవాలని కర్నూలులో చట్టం pass చేశాము. అయితే compulsory గా తీసుకోవడమా, లేక voluntary గా వారు యిచ్చినట్లయితే తీసుకోవడమా అనేప్రశ్న ఉన్నది. Grant schools ను దాదాపుగా ప్రభుత్వం తీసుకుంటున్నది. మిషన్ పాఠశాలలను ఎందుకు తీసుకోలేదు అని ప్రశ్నిస్తున్నాను. వ్యక్తిగతంగా గ్రాంటు పాఠశాలలను పెట్టుకున్నటువంటి వాళ్ళమీద ఉద్యోగస్థుల ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి తీసుకుంటున్నారు. మిషన్ పాఠశాలలను తీసుకోవడం లేదు. మిషన్ పాఠశాలలు కూడ ప్రభుత్వంనుంచి చాల grant పొందుతున్నాయి. హిందూదేశంలో హిందువులైనవాళ్లు ప్రారంభించిన పాఠశాలలను ప్రభుత్వం తీసుకుంటున్నది. మిషన్ పాఠశాలలను తీసుకోవడంలేదు. ఎందుకు ఈ పక్షపాతం చేస్తున్నారు? ఒకసారి మంత్రిగారు గాని శాసనసభ్యులు గాని పల్లెటూళ్ళకు వెళ్ళి చూడండి. మిషన్ పాఠశాలలలో ఎప్పుడూ కూడ హిందువులను క్రైస్తవమతంలోకి చేర్చుకోవడమే వాళ్ళయొక్క ఉద్దేశం. వాళ్ళ పాఠశాలలో పిల్లలకు తల్లిదండ్రుల యిష్టంలేకుండా వాళ్ళ మతానికి సంబంధించిన పేర్లు పెడుతూ ఉంటారు. అందుచేత మిషన్ పాఠశాలలను కూడ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి, అన్ని పాఠశాలలు ప్రభుత్వ స్వాధీనంలో ఉన్నట్లయితే, విద్య పక్షపాతంలేకుండా, మత conversion లేకుండా జరగడానికి వీలుగా ఉంటుంది.

ప్రభుత్వం destitute grants అనే పేరుతో లక్షలరూపాయలు క్రిష్టియన్సు నడిపే బోర్డింగ్ పాఠశాలలకు యిస్తున్నారు ఈ పాఠశాలలకు యిచ్చే డబ్బును destitutes అనే పేరుతో ఎవరికి ఖర్చుపెడుతున్నారో పరిశీలించాలని కోరుతున్నాను. హరిజనులు, యింకా బీదవాళ్ళుగా ఉన్న వాళ్ళు ఆ school లో చేరాలనుకున్నట్లయితే వాళ్ళమతంలో కలిస్తేనే వాళ్ళకు సీటు యిస్తారు లేకపోతే ఆ boarding school లో సీటు యివ్వరు. ఈ పక్షపాతం ఏమిటో గ్రహించాలి. ఇంత డబ్బు ప్రభుత్వం ఖర్చు

పెడుతూ ఉంటే mission boarding home లలో హిందువులకుగాని, క్రైస్త వేతరులకు గాని స్థానం లేకపోవడం చాలవిచారంగా ఉన్నది మనది సెక్యులర్ స్టేట్. అందుచేత ప్రభుత్వం దీనిని examine చేసి మన state లో ఏర్పాటు చేసినటువంటి డబ్బు అన్ని కులాలవారికి, అన్ని మతాలవారికి వివక్షత లేకుండా అందేటట్లు చూడాలని ప్రభుత్వానికి నేను సలహా యిస్తున్నాను తరువాత building grants దేశంలో చాల పాఠశాలలు స్థాపింపబడ్డాయి. జిల్లా బోర్డు పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే building grants, equipment grants కేటాయిస్తున్నారు Private managements నడుపుతున్నవి కొద్దిగానే ఉండవచ్చు వాటికి building grants, equipment grants ఇవ్వడం లేదని చాలమంది వ్రాస్తున్నారు నేను 2, 3 పాఠశాలలకు వెళ్లి తెలుసుకున్నాను. డబ్బు లేకపోవచ్చు అన్నిటికీ ఇవ్వాలని చెప్పనుగాని, Registeed committee లతో నడిపేటటువంటి పాఠశాలలకు building grants, equipment grants యిచ్చి వారికి సహాయంచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇదివరకు నేను చాలసార్లు చెప్పాను మరొకసారి మనవి చేయదలచుకున్నాను. బందరులో సెంట్ మేరీ హైస్కూలులో ప్రభుత్వ permission లేకుండానే fifth form. School final పెట్టారు దానిని D E O గారు, Regional Inspecter గారు, Director గారు recommend చేసినప్పటికీ మంత్రిగారు మొట్టమొదట reject చేశారు తరువాత మేము అడిగాము ఏదో పెట్టారు. యిప్పుడు పాఠశాలలో పిల్లలు ఎక్కడికి పోతారు అంటే యిచ్చారు. అందుకు నేను మంత్రిగారికి thanks చెప్పవలసిందే 2 సంవత్సరాల వరకు teaching grant ఆపాఠశాలకు యివ్వబడదు అనే condition తో యిచ్చారు. Harijan Social Welfare Board ద్వారా ప్రభుత్వానికి మళ్ళీ recommend చేశాము. ప్రభుత్వం 'no-reason for consideration' అని చెప్పారు. Private పాఠశాలలకు రెండు సంవత్సరాలు teaching grant లేకపోతే నడపడము చాల కష్టం ప్రభుత్వం దానిని ఆలోచించమని చెప్పుతున్నాను. University లో Senate, Syndicate ఉన్నాయి. మద్రాసులో ఆంధ్ర యూనివర్శిటీ చట్టం చేసినప్పుడు "not less than 4 Shall be nominated from the Harijans" అని అన్నారు. దానికి amendment కర్నూలులో చేశాము యిక్కడ కూడ చేశాము. కర్నూలులో University Act amend చేసేటప్పుడు మేము ఒక amendment తీసుకువచ్చాము. Syndicate లో కూడ హరిజనులుఉండాలి. వాళ్ళకు nomination ఉండే పద్ధతిలో చట్టం చేయాలంటే అప్పుడు Education Minister అయిన గోపాలరెడ్డిగారు "చట్టంలో పెడితే లాభం లేదు. Healthy Convention ఒకటి create చేసి తప్పకుండా ప్రతి Syndicate లో

కూడ హరిజనుడిని nominate చేస్తామని" ఆరోజున on the Floor of the House చెప్పారు. ఒక్క ఆంధ్ర యూనివర్శిటీలోనే అది continue అవుతున్నది మనకు మూడు యూనివర్శిటీలు ఉన్నాయి మూడు యూనివర్శిటీలలో కూడ 11 మంది, 12 మంది Syndicate లో ఉంటారు Senate లో చాలమంది ఉంటారు ఒక హరిజనుడిని వేస్తారు అని ఆ రోజున గోపాలరెడ్డిగారు on the Floor of the House చెప్పినదానిని అమలు పరచలేదు. Healthy convention create చేయలేదు. ఇటువంటి healthy convention create చేసినట్లయితే వివిధ కులాలలో ముఖ్యంగా హరిజన, గిరిజనులు ప్రభుత్వం పైన ఎక్కువ విశ్వాసం కలిగిఉంటారు. ఇటువంటి healthy convention ను create చేయనందుకు విచారపడుతూ, యికముందు అయినా ఆ తప్పులను rectify చేయాలని కోరుతూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను

*శ్రీమతి వై. సీతాకుమారి (ఖాన్సవాడ) : అధ్యక్షా, మన విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను మొత్తంమీద ఈ సంవత్సరంలో మన ఆంధ్రదేశములో విద్య చాలా అభివృద్ధి చెందినది. పాఠశాలల సంఖ్య అయితేనేమి, విద్యార్థుల ఉపాధ్యాయుల సంఖ్య అయితేనేమి చాల అభివృద్ధి చెందినదని చెప్పడానికి సంతోషిస్తున్నాను. మన విద్యామంత్రిగారు ధైర్యంచేసి విద్యారంగములో రెండు విషయములలో ముందంజ వేసినారు అందులో మొదటిది - పాఠ్యగ్రంథాలు జాతీయం చేయడము ; రెండవది - ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడం ఇవి రెండూ చాలా ముఖ్యమైనవి.

ఈ సమయములో పాఠ్యగ్రంథములకు సంబంధించి నేను ఒకటి, రెండు విషయాలు మనవిజేస్తాను దీనికి సంబంధించి చిన్న చిన్న విమర్శలు వచ్చినప్పటికి, నిజానికి ఈ విషయములో మనం పురోగమిస్తున్నాం ఒక క్లాసు తరువాత, మరొక క్లాసును చేసుకుంటూ పోతున్నాం. అయితే, ఈ పాఠ్యపుస్తక నిర్ణాయక సంఘములో ఇంకా ఎక్కువమంది పండితులను వేయవలసినదిగా నేను కోరుతున్నాను. రెండవది, పాఠ్యపుస్తకముల ధరలు చాలా విపరీతముగానున్నవి నేను గత సంవత్సరం కేరళ, మద్రాసు రాష్ట్రములకు వెళ్ళినప్పుడు అక్కడ గమనించాను - వారు చాలా తక్కువ ధరకు ఇవి అమ్ముతున్నారు. ఆయిదారణాలకంటే మించకుండా ధర పెట్టారు. మనవద్ద రూపాయిన్నర, రెండు రూపాయిల వరకు ఉంది. మంత్రిగారు ఈ విషయమును గమనించి, వీలైనంత చౌకగా ఈ పుస్తకముల అమ్మకం జరపడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే-ప్రభుత్వానికి ఇది బిజినెస్ కాదు, విద్యార్థు

లకు సహాయపడడానికి మనమీవిధంగా చేశాము. కనుక అవసరమైతే తమ చేతినుండి అయినా కొంత డబ్బు వేసుకుని అయినా తాము పబ్లిష్ చేసేవి, ఇతరులు పబ్లిష్ చేసేవికూడ చౌకగా అందించాలని మరొకసారి కోరుతున్నాను; లేకపోతే మన ప్రభుత్వం దీనివలన చాలా అప్రదిష్టపాలు అవుతుందని కూడ నేను తెలియజేస్తున్నాను

మరొక విషయం. పార్యగ్రంథాలపై సేల్సుటాక్సు వున్నది. ఇది మన ఒక్క రాష్ట్రములోనే గాని ఇతర రాష్ట్రములలో లేదు అనేక ఇతర విషయములతో ముందంజ వేసిన మన ప్రభుత్వం ఈ విషయంలోకూడ ఆలోచించి, చౌకగా అందించడానికి, వీటిపై సేల్సుటాక్సు తీసివేస్తే బీద తలిదండ్రులు సంతోషిస్తారని మనవిజేస్తున్నాను. ఇతర జనరల్ బుక్సుమీద వుండవచ్చును గాని పాఠ్యపుస్తకాలపై సేల్సుటాక్సు విధించడము సమంజసమైన విషయం కాదు. ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను

బేసిక్ విద్యావిధానాన్ని మన రాష్ట్రములో చాలాచోట్ల ప్రవేశ పెట్టారు. ఈమధ్య శాసనసభకు సంబంధించిన ఒక సబ్-కమిటీ తరపున కొన్ని స్కూల్సు చూసిరావడం జరిగింది చాలా బేసిక్ స్కూల్సులో వారికి కావలసిన పరికరాలులేవు తెలంగాణాలో మేము చూసిన ఒక బేసిక్ ట్రెయినింగ్ స్కూల్‌లో ట్రెయిన్డ్ ఉపాధ్యాయులు ఒక్కరూ అక్కడలేరు అటువంటి చిన్నచిన్న విషయాలలో ప్రభుత్వం అశ్రద్ధ చేయకుండ ట్రెయిన్డ్ టీచర్సును అక్కడ నియమించి, వారికి కావలసిన పరికరాలు సరఫరా జేసి ఆ స్కూల్సు ఉపయోగపడే విధముగా చేయవలసిందిగా కోరుతున్నాను.

ఉచిత నిర్బంధ విద్యనుగూర్చి మనం చాలా కలలు గన్నాం. గోపాల కృష్ణ గోఖలే కాలమునుండి మనం దీనిని కాంక్షిస్తున్నాం. మొన్ననే దీనికి సంబంధించిన బిల్లు పాస్ అయింది ఆ సమయములో మనం చాలా విషయాలు చర్చించినాము. ప్రాథమిక విద్యకు సంబంధించిన వీలైనంతవరకు స్త్రీలను నియమిస్తే మంచిదని నేనారోజున చెప్పాను, ఈరోజునకూడ తిరిగి మనవి జేస్తున్నాను. ముఖ్యంగా మధ్యాహ్న భోజన సదుపాయమునుగూర్చి ఒకరిద్దరు సభ్యులు అనుమానములను వెలిబుచ్చారు. అందుకు నేనొక చిన్నసూచనచేస్తాను. ఆ గ్రామంలో వుండే గౌరవకుటుంబమునకు చెందిన స్త్రీల నెవరినైనా ఒక సంఘంగా వేసి వారు వెళ్లి మధ్యాహ్న భోజనం పెట్టేటప్పుడు దగ్గరవుండి చూడవలయుననే విషయం ఎంతవరకు ఆచరణ సాధ్యమో ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాను. ఇది ఆచరణలో పెడితే బాగుంటుందని నేను అనుకుంటు

న్నాను. ఈ నిర్బంధవిద్యలో పిల్లలందరికి, ముఖ్యంగా ఆడపిల్లలందరికి దీనిని వర్తింపజేయవలసిందిగా కోరుతున్నాను.

స్త్రీల కొరకు డొమెస్టిక్ సైన్సుకూడ మనము ప్రవేశ పెట్టకున్నాము. ఇది చాలా అభివృద్ధి చెందుతున్నదికూడ. దీనివలన చాలా ఉపయోగమున్నది రాష్ట్రములో దీని వ్యాప్తికి కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, సబ్ కమిటీతో మేము వెళ్ళినప్పుడు గమనించిన మరొక విషయంకూడ నేను చెబుతాను ప్రభుత్వ పాఠశాలలోకంటే ప్రైవేటు పాఠశాలలయొక్క స్టాండర్డు ఎక్కువగా వుంది అనేక విషయాలలో వారు ముందుకు వెడుతున్నారు. ఈ విషయాన్ని యిదివరకు మన మంత్రిగారుకూడ అంగీకరించారు. పరీక్ష ఫలితాల పర్సెంటేజిలోకూడ ప్రభుత్వ పాఠశాలలు చాలా వెనుకబడుతున్నాయి. ఇది మనకు గౌరవకరమయిన విషయము ఎంతమాత్రంకాదు బ్రిటిష్ ప్రభుత్వం వున్నప్పుడు మన పాఠశాలలు ఎంతో ప్రోత్సాహకరంగా వుండేవి. పోటీగా ప్రైవేటు రంగం అభివృద్ధి చెందింది. ఈరోజున ప్రభుత్వము మనదే గనుక అలసత్వం వహించడం జరుగుతున్నదనుకుంటాను. కనుక యీ విషయములో శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

తరువాత, ఎయిడెడ్ స్కూల్సులోను, ప్రభుత్వపు స్కూల్సులోను వున్న ఉపాధ్యాయుల వేతనాలలో చాలా వ్యత్యాసమున్నది ఎయిడెడ్ స్కూల్సు ప్రభుత్వము వద్ద నుండి గ్రాంట్సు తీసుకుంటారు, కాని వారికి సరియైనస్కేల్సు యివ్వడంలేదు. ప్రైవేటు స్కూల్సులోని ఉపాధ్యాయులు బాగుపడాలి. అప్పుడే వారు పిల్లలను పైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తారు. కనుక ప్రభుత్వం వారిపై నిర్బంధం తీసుకువచ్చి అయినా ప్రభుత్వ పాఠశాలల్లో యిచ్చే వేతనములు వారికికూడ వచ్చే విధముగా చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే శ్రద్ధ తీసుకోవలసి వుంది. ఇందులో, ముఖ్యమైనది తెలుగు పండితుల విషయము. మనకందరికీ తెలుసు, తెలుగుపండితులంటే ప్రతి వారికి ఎగతాళి. తెలుగు క్లాసులో అల్లరి చేయనివారు మనుషులు కాదనే సామెతకూడా వుంది. వారు ఎన్నో కష్టాలుపడుతూ మనజాతి సంస్కృతిని కాపాడుతున్నారు. మనం పాశ్చాత్య వ్యామోహములో పడినప్పుడుకూడ వారు మన సంస్కృతిని మోసుకువస్తున్నారు కనుక ప్రభుత్వం వారి విషయం సానుభూతితో ఆలోచించి వారికి మంచి స్కేల్సు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా అన్ని కాలేజీలలో యు. జి. సి. స్కేల్సు అమలు జరుపవలసిందిగా కోరుతున్నాను.

ఈ సమయములో మంత్రిగారి ఉపన్యాసము చాలా విషయాలను తెలియ జేసినది. మనం యింకా ఎంతో అభివృద్ధి చెందవలసియున్నది మంత్రిగారు ఇంకా చాలా ప్రాంతములు పర్యటించవలయునని నేను కోరుతున్నాను వారు తెలంగాణా ప్రాంతములో ముఖ్యముగా పర్యటించవలసియున్నది. ఆ విధముగా పర్యటించి యింకా కొంత చీకటిని పారద్రోలడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తూ, ఈ డిమాండును బలపరుస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను

*శ్రీ కె. యస్ నారాయణ (సికింద్రాబాద్ సిటీ) అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండును బలపరుస్తూ నేను రెండు మాటలు చెప్ప దలచుకున్నాను. విద్యారంగములో చాలా డబ్బు ఖర్చుపెట్టి, ప్రభుత్వం చాలా ప్రగతిని సాధించింది. ఈ సంవత్సరమునుండి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య కూడ అమలు జరుగనున్నది. దీనితో విద్యారంగములో మనం మరొక అడుగు ముందుకు వేశామని నేననుకుంటున్నాను. ఇందుకు నేను ప్రభుత్వాన్ని అభి నందిస్తున్నాను. మనం స్కూల్సు ఎక్కువ చేసుకుంటున్నాం, ఉపాధ్యాయు లను పెంచుకుంటున్నాం విద్యార్థుల సంఖ్యకూడ అమితంగా పెరుగుతున్నది. కాని, విద్యాప్రమాణాలు మాత్రం చాలా పడిపోతున్నాయనే విషయం చెప్ప డానికి నేను చాలా విచారిస్తున్నాను స్కూల్సు పెంచుకోవడంతో సరిపోదు, విద్యాబోధన సక్రమపద్ధతిలో సాగుతున్నదీ, లేనిదీ చూడాలి. ఈ ఆశయమును ముందు పెట్టుకొని మనం సోషలిస్టు సమాజస్థాపనకు ప్రయత్నించవలసి యున్నది లేకపోతే మన గమ్యాన్ని మనం చేరుకోలేకపోవచ్చునని నా సందే హమును వెలిబుచ్చుతున్నాను. ప్రత్యేకంగా మెట్రిక్యులేషన్ స్టాండర్డ్సు అధ్వాన్నముగా వున్నవి. ముఖ్యంగా ఇంగ్లీషుకు సంబంధించినంతవరకు పరిస్థితి మరీ విచారకరముగా నున్నదని మనవిజేస్తున్నాను. బోధనాభాషగా కాక పోయినా ఇంగ్లీషుకు మనం ప్రాధాన్యత యిచ్చి ఆ భాషలో మన పిల్లలు మాస్టరీసంపాదించేందుకు మనం ప్రయత్నించాలి. మద్రాసు మంత్రి సుబ్ర హ్మణ్యంగారు థర్డు స్టాండర్డు నుండి ఇంగ్లీషు అభివృద్ధి కావలయునని చెప్పారు. అది అవసరమని నేను కూడ భావిస్తున్నాను.

మన ప్రభుత్వంకూడ ప్రయిమరీ స్టేజ్‌లోనే పిల్లలకు ఇంగ్లీషు నేర్పవలసి వుంటుంది. తెలుగు మీడియం తీసుకున్న పిల్లలను చూస్తే వారి కసలేమీ ఇంగ్లీషు రానట్లు కనబడతారు. అందువల్ల మనం ఇంగ్లీషుకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని నేను భావిస్తున్నాను.

ట్రెయిన్డ్ టీచర్సు లేనంతకాలం విద్యావిధానాన్ని, అందులో నూతన విద్యావిధానాన్ని అమలుచేయడంలో చాలా ఇబ్బందులు ఉంటాయి. ప్రభుత్వం

ఈ విషయంలో శ్రద్ధ తీసుకుంటూనే ఉన్నది కాని, చాలడంలేదు. ఇంకా ఎక్కువగా ట్రెయిన్డ్ పెర్సనెల్‌ను తయారు చేయవలసియున్నది ఇందుకు ముందుగా శ్రీమతి సీతాకుమారిగారు బిక్కనూరు స్కూలు సంగతి మనవి చేశారు. రీజినల్ కమిటీయొక్క ఎడ్యుకేషను సబ్-కమిటీ బిక్కనూరు స్కూలుకు వెళ్ళడం జరిగింది. నేనుకూడ ఒక సభ్యుడుగా వెళ్ళి అచ్చటి పరిస్థితులు చూచాను అచ్చట మాకు చాల అసంతృప్తికరమైన పరిస్థితులున్నట్లు కనిపించాయి. అచ్చటి పరిస్థితులు చాల అధ్వాన్నంగా ఉన్నాయి. వారిలో ఉత్సాహం, ఎంథూజియాజం లేదు అక్కడ అగ్రికల్చర్ మెయిన్ క్రాఫ్ట్‌గా పెట్టారు. కాని అగ్రికల్చర్ ఇన్‌స్ట్రక్టరు లేడు కుట్టుపని, వడ్రంగము సబ్సిడియరీ క్రాఫ్ట్‌గా ఉన్నాయి కాని వాటికికూడ ఇన్‌స్ట్రక్టరులులేరు స్టూడెంట్సులోనే కార్పెంట్రీ, సూయింగ్ తెలిసినవారు ఉంటారు వారే టీచరులుగా పనిచేస్తున్నారని అక్కడివారు చెప్పారు తెలంగాణాలో బాగా పనిచేస్తున్నదనే బిక్కనూరు బేసిక్ ట్రెయినింగు స్కూలు పరిస్థితి ఈ విధంగా ఉన్నది మేము చాల అసంతృప్తితో తిరిగి రావలసివచ్చింది ట్రెయినింగు ఈ విధంగా వుంటే విద్యా విధానం ఎట్లా వుంటుందో మనం ఊహించుకోవచ్చు

తెలంగాణా ఉపాధ్యాయులకు సంబంధించి రెండు మాటలు చెప్ప దలచాను. ఉపాధ్యాయులను వేల సంఖ్యలో నియమిస్తున్నారు వారికి సరైన జీతాలివ్వకపోతే డిశ్శాటిస్ఫేక్షన్, డిస్కంటెంట్‌మెంట్ వస్తుంది. టీచింగ్ స్టాఫ్‌లో ఇటువంటి నిరుత్సాహం వుంటే విద్యావిధానమే దెబ్బతింటుందని మనవిచేస్తున్నాను. కొత్త పే స్కేల్సువల్ల చాలమందికి లాభం కలిగినమాట వాస్తవమే. ఆంధ్రలో వున్న టీచర్లకు లాభం కల్గింది. తెలంగాణాలో వున్న వారికి కూడ లాభం కలిగింది కాని కొన్ని కేటగిరీలలో, కొన్ని గ్రేడులలోని వారికి మాత్రం చాల అన్యాయం జరిగిందని నేను భావిస్తున్నాను. తెలంగాణాలో అన్‌ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్స్, ట్రెయిన్డ్ ఇంటర్మీడియేట్స్ అని రెండు గ్రేడులున్నాయి వారి స్కేలును రూ. 90-200 లకు యీక్వేట్ చేశారు. గ్రాడ్యూయేట్‌కే యీ గ్రేడు యివ్వాలని ఒక కండిషను పెట్టారు అందువల్ల తెలంగాణాలో యీ గ్రేడులలో వున్న ఉపాధ్యాయులకు ఏవిధంగాకూడ బెనిఫిట్ లేకుండా పోతున్నది. ఇప్పుడువున్న ఇన్‌కంబెంట్స్‌కు బెనిఫిట్ కలగాలనేది అసలు పే-కమిటీయొక్క సిద్ధాంతం. అటువంటప్పుడు వీరికి ఏమీ లాభం కలుగకపోవడం చాల శోచనీయం. కాని, యీ గ్రేడులో వున్నవారిలో 25 పర్సెంట్‌కు ఇస్తామని ప్రభుత్వం అంటున్నది. మరి మిగతా 75 పర్సెంట్‌కు ఎందుకు యివ్వడంలేదో నాకు తెలియకుండా వున్నది. ఇంకా కొన్ని లోయరు

గ్రేడ్సు ఉన్నాయి. రు. 40-54 లు తెలంగాణా గ్రేడును రు. 30-60 కి యీక్వేట్ చేశారు. రు. 54-98½ లను రు. 45-120 లుతో యీక్వేట్ చేశారు. వీటిలో ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషనులను వెయివ్ చేసి ఇన్‌కంబెంట్స్‌కు బెనిఫిట్ దొరికేటట్లు చూస్తున్నారు సెక్రటేరియట్‌లోని సూపరింటెండింగ్ స్టాఫ్‌కుగూడ అదేగ్రేడు ఉంచినప్పటికీ న్యూ స్కేలుకు ఆఫ్ట్ చేసుకొని బెనిఫిట్ పొందడానికి అవకాశం యిచ్చారు అటువంటప్పుడు యీ గ్రేడులోవున్న టీచింగ్ స్టాఫ్‌కు ఎందుకు యివ్వడంలేదో తెలియకుండా ఉన్నది. నేను ఒక ఇన్‌స్టెన్స్ మనవి చేస్తున్నాను. తెలంగాణాలో 200 మంది టీచర్లకు ఎఫెక్ట్ అయ్యేటట్లుగా రికవరీలు జరుగుతున్నాయి. రెండుసంవత్సరాలనుంచీ ప్రభుత్వ ఆర్డరుప్రకారం జీతాలిచ్చి ఇప్పుడు ప్రతినెలా కట్ చేయడం జరుగుతోంది బేసిక్ పేలో ఎప్పుడూ తక్కువ రాకూడదనేది ప్రభుత్వసిద్ధాంతం. కాని రు 40, 45 లతో అన్‌ట్రెయిన్డ్ మెట్రిక్యులేట్స్‌ను అప్పాయింట్ చేసి 1956 నుంచి ఇంతవరకూ జీతాలుయిచ్చి 1959 జూన్‌లోని ప్రభుత్వ ఆర్డరుప్రకారం వారి జీతాలు 30 రూపాయలు చేసి ఇదివరకిచ్చినదానిని రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో రికవరు చేయడమనేది చాల అన్యాయం. ప్రభుత్వంలో ఒక క్లార్క్‌కు రు 50 లు యిస్తున్నారు. టీచరుకు 30 రూపాయలు ఇవ్వడం సమంజసం కాదు. ఇప్పుడు జీతం తగ్గించమేగాక, రికవరిస్ కూడ జరుగుతున్నాయి అందువల్ల టీచర్సులో డిశ్శాటిస్ఫేక్షను ఉన్నది. ఇటువంటి స్టాఫ్‌తో మనం విద్యావిధానాన్ని ముందుకు తీసుకుపోలేము. కాబట్టి ప్రభుత్వం శ్రద్ధవహించి తగువిధంగా చేయాలని నేను మనవిచేస్తున్నాను

*శ్రీ పప్పూరి రామాచార్లు (ధర్మవరం-జనరల్) . అధ్యక్షా, విద్యామంత్రి గారు ఒక లిపి సంస్కరణ కమిటీని వేశారు ఆ కమిటీ రిపోర్టు వచ్చిందను కొంటాను. దానిమీద ఏమిచర్య తీసుకొన్నారో తెలియదు. తొందరగా దానిని గురించి ఆలోచించి అచ్చువేయించి, public opinion కు కూడ పంపించి తగు సంస్కరణలు జరిపిస్తారని ఆశిస్తున్నాను.

మనం లైబ్రరీ చట్టం చేశాము. కాని దాని ననుసరించి రూల్సు చేయ లేదు. అందువలన ఎన్నికలు జరుపుటకు వీలులేకున్నది. ఉదాహరణకు మా జిల్లాలో District Library Authority అనేది లేదు. కాబట్టి లైబ్రరీ అభి వృద్ధికిగాను ఏపనీ చేయడానికి వీలులేకుండా ఉన్నదని ప్రభుత్వదృష్టికి తెస్తు న్నాను.

1951 వ సం.లోని లెక్కలనుబట్టి చూస్తే భారతదేశంలో 12 8% అక్ష రాస్యులున్నట్లుగా తేలింది. ఈ 1961 వ సం లో యింకొక కోటి ప్రజలు జాస్తి అయివుంటారు. మన రాష్ట్రం విద్యకొరకు 17 కోట్ల రూపాయలు ఖర్చు

చేస్తున్నది ఈ పెరిగిన జనసంఖ్యను బట్టి 12.8% లో అక్షరాస్యుల సంఖ్య నిలుస్తుందో తగ్గుతుందో తెలియదు. దానినిబట్టి మనం ఎన్ని ఏండ్లలో నూటికి నూరుమంది అక్షరాస్యులను చేసుకోగలమో తెలియదు. శీఘ్రమే అందరినీ అక్షరాస్యులుగా చేయగలిగే పద్ధతినవలంబించాలని కోరుతున్నాను విద్యా సంస్కరణల గురించి శ్రీ లక్ష్మీనరసింహం దొరగారు చెప్పినదానితో నేను సంపూర్తిగా ఏకీభవిస్తున్నాను ఈవిద్యా విధానాన్ని మారిస్తే తప్ప ప్రయోజనం లేదు. ఒక ముఖ్యవిషయం ఏమంటే మనం బాలురను బాలికలను విద్యావంతులుగా చేస్తున్నాము. కాని గుణవంతులను మాత్రం చేయడంలేదు ఈ నాడు schools లో స్పర్థలేర్పడినవి. అయ్యవార్లలో కూడా స్పర్థలున్నవి High school teachers లో స్పర్థలున్నాయి Head Masters కు తక్కిన teachers కు సరిపడడంలేదు. ప్రజలకు ఆదర్శముగా ఉండవలసిన విద్యాసంస్థలలోనే యీ విధమైన స్పర్థలు, తగదాలు ఉంటున్నాయి. అందువల్ల schools నాశనమవుతున్నాయి దీర్ఘకాలం వీనిని చర్చలలో పెట్టకుండా త్వరగా పరిష్కారం చేస్తే మంచిది ప్రజలకు ఆదర్శాలుగా ఉండవలసిన ఉపాధ్యాయులు యీ విధంగా ఉండడం శోచనీయం.

కాని వారి ప్రతినిధులమైన మనం శాసనసభలో వుండి ప్రజలకు చక్కని ఆదర్శం చూపకుండా మనలో మనం కలహించుకోవడమనేది కేవలం మన దౌర్భాగ్యం ఇది విద్యాపద్ధతిలో లోపమో లేక ఆంధ్రుల సహజ నైజగుణమో తెలియదు. 'ఆంధ్రానామ్ అనేకత్వం' అని ఒక కవి 14వ శతాబ్దంలో వ్రాశాడు. ఎప్పుడూ మననాయకులు ఒకరి నొకరు క్రుంగదీయడానికే ప్రయత్నంచేస్తున్నట్లు కనుపిస్తోంది ఏదో కొందరు అధికారాన్ని సంపాదించుకొన్నారు, పని బాగానే జరుగుతోంది. తెలంగాణా కూడ మనలో చేరింది మన రాష్ట్రం అన్నివిధాల వృద్ధికి వస్తుంది అని భావిస్తే, గత 6 సంవత్సరాల నుంచీ ఒక గ్రూపువారు ఇంకొక గ్రూపువారిని క్రుంగదీసుకోడానికి ప్రయత్నించడం, మంత్రులను మార్చడం, కొత్తమంత్రులు రావడం, గ్రూపులు పరస్పరం నిందించుకోవడము చూస్తున్నాము శాసనసభలో ప్రతిపక్షులు, రాజకీయ కక్షలు ఉండడం వరకు బాగానే ఉన్నది. ప్రతిపక్ష వర్గీయులు ప్రభుత్వాన్ని కృంగదీయడానికి ప్రయత్నించడం సహజమే. వారిని కాదనలేము. కాని ప్రజలకు ఆదర్శముగా వుండవలసిన మనం, ఒకపక్షంలోని వాళ్లం, మనలో మనం యీవిధంగా తగవులాడుకోడం బాగాలేదు దీనిని చూస్తే మనసుకు నొప్పి. దీనివల్ల కాంగ్రెసుకేకాదు, దేశానికే కీడని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

ఇటీవల పత్రికలలో వస్తున్నది, నేడు Times of India పత్రికలో కొంత వచ్చినది ఇంకొక విషయం ఉన్నది. అందులో ఆంధ్ర కాంగ్రెసు ప్రభుత్వం బండారం బైట పడవేసినారు టైమ్స్ విలేఖరి అది చదివిన చాలా చింతగా ఉన్నది. మొదట గోపాలరెడ్డిగారి ప్రభుత్వం ఉండినది ఆయనను త్రోసివేసి, తరువాత సంజీవరెడ్డిగారి ప్రభుత్వం వచ్చింది, దానిని త్రోసివేయడానికి ఆయన మంత్రులే పనిచేశారు కాని సాగలేదు, ఏదోవిధంగా పై అంతస్థులోనికి ఆయనను మార్చడం జరిగింది, తరువాత ఏకగ్రీవంగా ఇపుడు ఉండే శ్రీ సంజీవయ్యగారిని ఎన్నుకొనడం జరిగింది. వారు మంత్రివర్గం ఏర్పాటుచేశారు. ఇరుప్రక్కల ఉన్న నాయకులు కూడా మంత్రులైనారు. అంతవరకు బాగానే ఉంది. ఇంతలో ఈ ప్రభుత్వాన్నితారుమారుచేయడానికి ప్రయత్నాలు చురుకుగా జరుగుతున్నాయి. నేను ఏ గ్రూపుకు చెందకపోయినా అసహ్యంగా ఉంటున్నది ఈ స్పర్థలు వింటే. పత్రికలు చదివినా, చుట్టూ ఉండేవారు చేసే విమర్శలు విన్నా సిగ్గువేస్తున్నది ఎంత త్వరగా ఈ గ్రూపులనేవి పోతే అంత మంచిదని నాకు తోస్తుంది. పట్టాభి రామారావుగారు ఎందుకు రాజీనామా ఇవ్వాలని కొందరు, ఎందుకు ఇవ్వరని కొందరు ప్రశ్నిస్తున్నారు దానిపై హైస్కూలు పిల్లకాయలు అయ్యవారితో చాడీలు చెప్పుకొనేట్లు పై వారికి చెప్పుకుంటున్నారు

టెంపరరీ చైర్మెన్ : పట్టాభిరామారావుగారి రాజీనామా గురించి ఏమీ మాట్లాడకూడదని రూలింగు ఉన్నది.

శ్రీ పి. రామాచార్యులు ఇది ఎడ్యుకేషన్ డిమాండు. ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి సంబంధించినది.

టెంపరరీ చైర్మెన్ *Sub judice* కనుక.

శ్రీ పి. రామాచార్యులు : *Sub judice* వ్యవహారం నేను చెప్పడంలేదు. అది నాకు తెలుసు. ఏదో పత్రికలలో హైకోర్టుతీర్పు వచ్చినంత మాత్రంచేత విద్యామంత్రిని రాజీనామా ఇవ్వాలని బలవంతం చేయడం బాగాలేదని నా మనవి. పత్రికలలో ఎన్నో వ్రాస్తూ వుంటారు. పంజాబు ముఖ్యమంత్రి కైరాన్‌ను గురించి బ్రహ్మాండంగా వ్రాశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ విషయంలో కూడా మద్రాసు మంత్రిని గురించి పత్రికలలో అనేకం వ్రాశారు. వారందరు రాజీనామా ఇవ్వాలని చెప్పినదిలేదు. అలాగే నానావతి కేసులో ఎంతో గందరగోళం జరిగింది. మనకు తెలుసు. ఏదో ఒక విషయం ప్రకటించినంత మాత్రం చేత మంత్రులు రాజీనామా ఇవ్వాలని చెప్పడం న్యాయంకాదు. ఆ విధంగా చేస్తూపోతే ప్రభుత్వ నిర్వహణ అనేది జరుగదు. అంతేకాదు. ఏ సంబంధమూలేని చంద్రమౌళిగారిని కూడా రాజీనామా ఇవ్వాలని కొందరు అడుగుతున్నట్లు

నాకు తెలుస్తున్నది చంద్రమౌళిగారికేమి సంబంధం ? హైకోర్టు తీర్పులలో మంత్రులను గురించిన వ్యాఖ్యలు నిజమో, కాదో తెలుసుకోకుండా రాజీనామా ఇవ్వాలనేవారు కొందరున్నారు మనం పరిశీలించి నిజము కనుగొనలేననేవారు కొందరున్నారు. శాసనసభ రద్దు అయినా మంచిదే అనేవారు-after me the deluge నా చావు జగత్ప్రళయం అనేవారున్నారు తానుపోతే అంతా పోవల సిందే అనే భావం కొందరికి ఉంటుంది ఈ పద్ధతి బాగాలేదు ఈ కుళ్లు మాకే అవమానంగాఉంది ఇది పత్రికలలో చదవడం, ప్రక్కవారు విమర్శచేయడం ఇదంతా కాంగ్రెసువారమని చెప్పుకోడానికే తలవంపులుగా ఉంది. ఈ సంవత్స రమూ జరిగిన తరువాత ముందు ఎన్నికలలో కుస్తీలు పడితే పట్టవచ్చు. మైసూరులో జెట్టీవచ్చినట్లు ఇక్కడ ఏ జట్టీ అయినా రావచ్చును. అది వేరే మాట. కాంగ్రెసువారు ఈ గ్రూపులు, ఆరోపణలు మానుకోడం మంచిదని తమ ద్వారా మనవిచేస్తున్నాను

*శ్రీ ఆర్ బి. రామకృష్ణరాజు (వడమల్‌పేట) · అధ్యక్షా, నేను గొప్ప ఉపన్యాసము చేయడం లేదు. రెండుమూడు విషయాలు మాత్రం వివరించా లని కోరుతున్నాను అకాడమీకి ఈ సంవత్సరం గ్రాంట్లు అధికంగా ఇచ్చి నందుకు ఇదివరకే మంత్రివర్గాన్ని అభినందించాను విద్యాశాఖ మంత్రిగారికి తిరిగి అభినందనలు తెలుపుతున్నాను 1961-62 వ సంవత్సరంలో నాన్‌గవర్న మెంటు స్కూలు టీచర్లకు పెన్షన్ స్కీము ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఎలిమెంటరీస్కూల్సును సమితులకు ఇచ్చారు, సెకండరీస్కూల్సును పరిషత్తులకు ఇచ్చారు ఇందులో ఉండే టీచర్లు ఆ పెన్షన్‌స్కీము క్రిందకు వస్తారా అనే విషయం వివరిస్తే, టీచర్లందరూ ప్రభుత్వమునకు అభినందనలు తెలుపుతూ కృతజ్ఞులుగా ఉంటారని నా అభిప్రాయం పాలీటెక్నిక్సు వగైరా ఇంజనీరింగు చదువులలోను మెడికల్ కోర్సులోను ఉండే బీదవిద్యార్థులకు లోన్సు, స్కాలర్ షిప్పు ఇవ్వడానికి మూడులక్షలు కేటాయించినట్లు ఇందులో ఉన్నది. కాని ఈ డబ్బుపంపకం విషయంలో merit మీద పంచుతామని చెప్పారు. ఇంజనీరింగు, మెడికల్ ఇతరకాలేజీలలో అర్హతగలవారినే వడపోసి తీసుకుంటున్నారు. మరల వారిలోనే వారికి ఇవ్వవచ్చును, వారికి ఇవ్వకూడదు అనే నిర్బంధం పెడుతున్నారు. డబ్బు తక్కువకాబట్టి ఇటువంటి నిర్బంధం పెట్టవలసి రావచ్చును. 'పేద' అనే మాటకు ఒక నిర్వచనం చేసి, ఇంత ఆదా యానికి తక్కువ ఉంటేనే పేద అని చెప్పి, డబ్బు తక్కువయితే కొంత పెంచి అయినా పేదవారందరికి లోన్సు ఇచ్చే ఏర్పాటు చేస్తే బాగా ఉంటుంది. మనం ఇచ్చేది లోన్ ; విరాళం కాదు. తిరిగి ఇవ్వవలసి ఉంటుంది. Merit అని

చెప్పి, ఏదో ఒక మార్కు తక్కువ, ఎక్కువ అనే పద్ధతిలో కాకుండా, డబ్బు కొంచెం జాస్తి ఖర్చు అయినా బీదవారందరికి ఈ సౌకర్యం కలిగిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(Sri P. Narasinga Rao in the chair)

*శ్రీ జి యలమందారెడ్డి · అధ్యక్షా, నిన్న ఈ దినం ఇక్కడ విద్యా పద్దుపై చర్చ జరిగింది. ప్రభుత్వంవారైనా, ప్రతిపక్షంవారైనా మాట్లాడిన సభ్యులందరూ ఒక్క విషయాన్ని స్పష్టముగా చెప్పారు. విద్యాస్థాయి పడిపోయింది, failures ఎక్కువ అవుతున్నాయి అనేది ముఖ్యమైన విషయం. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అందుకు అనుగుణ్యంగా విద్యావిధానములో నూతనపోకడలు రావడం లేదనేది అందరూ చెప్పారు స్కూళ్ళసంఖ్య పెరుగలేదని కాని, విద్యార్థుల సంఖ్య పెరుగలేదని కాని, డబ్బు ఖర్చు చేయడం లేదని కాని ఎవరూ అనడంలేదు. ఈ రకంగా సంఖ్య విషయంలోనే కాకుండా గుణాత్మకంగా కూడా మార్పును ఎంతవరకు సాధించామో పరిశీలించవలసి ఉంటుంది. స్వరాజ్యం వచ్చిన తరువాత జాతీయ విద్యావిధానాన్ని ఒకదానిని రూపొందించుకోవాలనే మన అభిప్రాయాన్ని సక్రమంగా అమలుపెట్టి సాధించలేకపోయామనేది నా స్పష్టమైన అభిప్రాయం హైస్కూల్సు, కాలేజీలు పెరుగుతున్నాయి కాని పరీక్షలలో తప్పేవారి సంఖ్య తగ్గకుండా పెరుగుతూనే ఉంది. మొత్తంమీద, మన స్టాండర్డు పడిపోతున్నది. ఉపాధ్యాయులలో అసంతృప్తి పెరుగుతోంది. మన విద్యా విధానమంతా ఒక రకమైన పరీక్షకు గురి అవుతున్నదని చెప్పవలసి ఉంది. ఎక్నోబేగారు చెప్పినట్లు, మొదటి రెండు, మూడు ప్రణాళికలలో రాష్ట్రాల వరుసలలో మన రాష్ట్రం పడిపోతుంది అది నిజంగా విచారకరమైన విషయము అని మనవి చేస్తున్నాను ఆర్థిక శాఖామాత్యులు సెలవిచ్చినట్లు ఖర్చు పెట్టడంలో అగ్రగామిగా ఉన్నా, మూడవ ప్రణాళిక వచ్చేసరికి ఎందుకు క్రిందకు పడిపోవలసి వచ్చిందో గమనించవలసి ఉంది జాతీయోద్యమం కాలంనుంచి ముఖ్యంగా ఉంటున్న అనేకసమస్యలకు సరియైన సమాధానం లభించలేదని మనవిచేస్తున్నాను. Medium of instruction విషయంలో మనం ప్రభుత్వానికి ఒక ఇదమిద్ధమైన పాలసీ ఉందా అని అడుగుతున్నాను. మంత్రిగారు ఏమీ చెప్పకపోయినా, నేను అర్థంచేసుకున్నంతవరకు వారు దీనికి వ్యతిరేకమని అభిప్రాయపడుతున్నాను. కేంద్ర ప్రభుత్వంవారికి కాని దేశంలోని వివిధపార్టీలకు కాని మన విద్య సక్రమంగా అభివృద్ధి కావాలంటే విద్యాబోధన మాతృభాషలోనే జరగాలనే అభిప్రాయము ఉన్నా, స్వతంత్రం వచ్చి 13 సంవత్సరాలైనా నేటివరకు ఎట్టి చర్యలు తీసుకొనక పోవడం విచారకరం

ఉదాహరణకు మదరాసు రాష్ట్రం తీసుకోండి, అక్కడ దీని విషయమై యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌కు విద్యామంత్రికి మధ్య తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో అక్కడ ఎడ్యుకేషన్ మినిస్టరుగారు చాల ధైర్యంగా కొన్ని steps తీసుకుంటున్నారు. నేను ఈ రకంగా విద్యాబోధన మాతృభాషలో జరగాలన్నప్పుడు సాయంత్రానికి అంతా తీసివేసి సరియైన బోధనా పుస్తకాలు ఉన్నాలేకున్నా abrupt గా కొండమీదనుండి దిగాలని చెబుతున్నానని అర్థం చేసుకోవద్దు అని మనవి చేస్తున్నాను. దానికి ఇంతవరకు డైరక్షను ఏర్పాటైనదా అంటే లేదని చెప్పవచ్చు శాస్త్రీయమైన పుస్తకాలు, లెక్కలు మొదలగునవి మన భాషలోకి అనువదించడానికి చేసినప్రయత్నం యేమీలేదు ఒక ఆలోచన లేనప్పుడు కావలసిన ఏర్పాట్లు ఉండడం అసంభవమయిన విషయం. దీని విషయంలో సరియైన పద్ధతిలో ముందుకు పోలేకపోయాం దీనిని పరిష్కారం చేయకుండా ముందుకుపోలేం. మన రాష్ట్రంలో కూడా అనేకమంది తెలుగు భాషాకోవిదులున్నారు. శాస్త్రజ్ఞానం తెలిసినవారున్నారు, వసంతరావు వెంకటరావుగారు, నిడదవోలు వెంకటరావుగారు, కొడవటిగంటి కుటుంబరావుగారు, రమణారెడ్డిగారు శాస్త్రీయ విషయాలు సులభ పద్ధతులలో సాధారణ ప్రజానీకానికి తెలిసేటట్లు వ్రాశారు. పార్య గ్రంథాలు తెలుగులోకి అనువాదం చేసుకోలేము అంటే అర్థంచేసుకోలేని విషయం. వొకేబ్యులరీ ఇంగ్లీషు పదాలను తెలుగులోకి ఎక్కించుకోవచ్చు. మెడికల్ సైన్సులో ఇంగ్లీషు టెర్మినాలజీలేదు లాటిన్ భాష పదా లనుకుంటాను, subject to correction చెబుతున్నాను. సరియైన ప్రయత్నం చేయలేదు యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విషయంలో మ్యాచింగ్ గ్రాంట్సు పెట్టడం అనేది సక్రమంగా కనపడడంలేదు మీరు 50% పెట్టుకుంటే మేము యిస్తున్నాం లేకుంటే రెండుపోతాయి అనే పద్ధతి అవలంబించడంవల్ల కొన్ని కొన్ని మ్యానేజిమెంట్లు యిచ్చినట్లు వ్రాసుకున్నారని నాకు తెలుసును. అందువల్ల యీరోజు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ స్కేల్సు అమలు జరపడంలో 50% పద్ధతి పెట్టడంవల్ల మన రాష్ట్రంలో యీరోజు వరకు ఆ స్కేళ్ళను ఇంప్లిమెంటు చేయడంలో విఫలమైనాము. ఈ సందర్భంలో 50 లక్షల రూపాయలు మనకు వచ్చే ఆదాయాన్ని మనం యివ్వవలసిన డబ్బు పెట్టుకోలేకపోవడం మూలంగా పోగొట్టుకోవలసిన పరిస్థితి వస్తుంది ఇప్పటికయినా Cabinet ఆ టైము మిగిలిపోకముందు ఉపయోగించుకునేందుకు ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఎందువల్లనంటే అది చేయకపోతే మన రాష్ట్రములో ఉండే యూనివర్సిటీ ప్రొఫెసర్లు, లెక్చరర్లు మనమీద చాలా అసంతృప్తి తప్పకుండా కలిగివుంటారు. అన్ని రాష్ట్రాలలో యూనివర్సిటీ గ్రాంట్సు కమీషను

వారు యిచ్చే సౌకర్యాలు ఉపయోగించుకుని ఉపాధ్యాయుల వేతనాలు పెంచినప్పుడు మన రాష్ట్రప్రభుత్వం మాత్రం ఎందుకు ఆ సౌకర్యాలను ఉపయోగించుకోకూడదు ? నిర్లక్ష్యం చేయలేదు, డబ్బులేదని ప్రభుత్వం చెప్పుకోవచ్చు, ఆచరణలోమట్టుకు మనరాష్ట్రం వెనుకబడిఉందని కనపడుతుంది. అందుచేత ఈ విషయంలో దీర్ఘంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. యూనివర్సిటీలకు డబ్బుయిచ్చే సందర్భంలో వెంకటేశ్వర యూనివర్సిటీకి, ఆంధ్ర యూనివర్సిటీకంటె తక్కువగా ఉంది. తిరుపతిలోని యూనివర్సిటీకి శ్రీ వెంకటేశ్వర్లువారి పేరు పెట్టుకున్నాం. తిరుపతి దేవాదాయం రోజురోజుకు పెరుగుతోంది, చాలా సంతోషం ఆ ఆదాయాన్ని యూనివర్సిటీలు సక్రమంగా వినియోగపరిచే పద్ధతులలో ప్రభుత్వమువారు ఆలోచిస్తే చాలా బాగుంటుంది దేవునిసొమ్ము ఆయన యూనివర్సిటీకే పెట్టుకోడానికి ఏ సిద్ధాంతమూ అడ్డం వస్తుందనుకోను. ఎందుకంటే శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సెనేటులో చాలావరకు డబ్బు కొరతవల్ల ఆగిపోయిందంటున్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామివారి డబ్బు పెరుగుతోంది ఈ విషయమై మన ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఆలిండియా ఎడ్యుకేషన్ మినిస్టర్ల కాన్ఫరెన్సు జరిగింది మొత్తం భారతదేశంలో విద్యావిధానం బాగా అభివృద్ధి కావాలంటే యీ రోజు ఉపాధ్యాయులపరిస్థితి తప్పనిసరిగా అభివృద్ధి కావాలి. 50 రూపాయలు కనీసవేతనాలుండాలని అఖిల భారత విద్యామంత్రుల మహాసభలో తీర్మానించారు. అదేరకంగా fixed income group గురించి ఆలోచించినప్పుడు రోజురోజు ప్రణాళికల పన్నుల విధానంద్వారా, నిన్న కేంద్రం విధించిన పన్నులమూలంగా cost of living index పెరిగిపోతోందనేది వాస్తవమైన విషయం. వారిని in relation to price line తృప్తిపరచవలసిన పరిస్థితి ఉంది అయితే ఎక్కడ అరికట్టవలసి ఉన్నదనే సమస్య ఉన్నప్పటికీ ఆరకంగా కాన్ఫరెన్సులో తీసుకొన్న నిర్ణయాన్ని అమలుపరచడానికి మనరాష్ట్రంలో తయారుగా ఉన్నామా, ఆ రకంగా కనీస వేతనం 50 రూపాయలు అనులుజరిపి ముందుకు తీసుకుపోగలమా అని దీర్ఘంగా ఆలోచించాలి. పే-కమిటీ మొదటిభాగంలో అనేక సిఫార్సులు చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించి 158 వ సిఫార్సు విద్య అర్హతనుబట్టి జీతం యివ్వాలనే సిఫార్సు ఎంతవరకు అమలుజరిపాము, విద్యావిధానస్థాయి పెరగాలని, హయ్యరు గ్రేడు చాలదని, సెకండరీగ్రేడు ఉపాధ్యాయులను ఉంచాలనుకున్నాం. వారు హయ్యరుగ్రేడు పోస్టులో పనిచేస్తున్నందువల్ల సెకండరీగ్రేడు జీతాలు రాలేదు. హయ్యరుగ్రేడు జీతాలే తీసుకుంటున్నారు. ఆవిధంగా అర్హతనుబట్టి జీతాలు పెంచాలనే సూత్రాన్ని గమనించలేదు పే కమిటీ రిపోర్టు మొదటిభాగంలో 158 వ సిఫార్సు ఇంతవరకు అమలు జరుగలేదు. అదేరకంగా 162 వ సిఫార్సు

ఉంది మొత్తం సెకండరీస్కూల్సులో 25% posts up-grade చేయాలని వారు సిఫార్సుచేశారు దానిని ఇంతవరకుఅమలుజరపలేదు భాషాపండితుల విషయంలో గ్రేడ్సు తక్కువగా ఉండాలని చెప్పారు కాని యీ రోజువరకు అయిదు గ్రేడు లున్నాయి. అదేరకంగా Crafts Instructors కు జనరల్ సూత్రము 75-150 రూపాయలు స్కేలు ఉండాలన్నారు దానికి exception యిచ్చారు అగ్రికల్చరు క్రాఫ్ట్ టీచర్సుకు 45-120 స్కేలు ఇచ్చారు జనరలు సూత్రంలో పెద్ద స్కేలు పెట్టి ఆచరణలో వివిధ క్రాఫ్ట్సుక్రింద మార్చి తక్కువజీతం యిచ్చే విధానం అవలంభిస్తున్నారు ఆవిధముగా కాకుండా Crafts Instructors కి 75-150 స్కేలు వర్తించేటట్లు చేస్తే బాగుంటుంది. ఆ రకంగా ఇంతవరకు చేయలేదు అదేరకంగా ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో రెండు గ్రేడ్సు ఉన్నాయి హయ్యరుగ్రేడు, లోయరు గ్రేడు ఉన్నాయి. అందరికీ 45-120 స్కేలు ఉంది రెండు గ్రేడులకు జీతంలో తేడా కనిపించడంలేదు. అదికూడా గమనించవలసి ఉన్నది ఉపాధ్యాయులలో ఉత్సాహాన్ని interest ను కలుగచేయడానికి కనీసం ¼ వంతు వరకు ఉపాధ్యాయులలో సెలక్షన్ గ్రేడు ఒకటి ఉండాలి. దానిని యింతవరకు అమలులోకి తీసుకురాలేదు రిపోర్టు వచ్చి రెండు సంవత్సరాలైనప్పటికీ అమలుజరపడంలో విఫల మవుతున్నాం పదో, నాలుగో యిస్తామన్న తరువాత విపరీతమైన ఆలస్యం జరిగితే ఉపాధ్యాయులకు కష్టంగా ఉంటుంది. దీనిని గురించి జాగ్రత్తగా ఆలోచించాలి. రిపోర్టు రెండవభాగం యింతవరకు రాలేదు ట్రిపిల్ బెనిఫిట్ స్కీము, పెన్షన్, ఇన్సూరెన్సు, ప్రావిడెంటు ఫండు యిలాంటివి టీచర్సుకు కలుగజేస్తామని కేంద్రప్రభుత్వంవారు ప్రచారము చేస్తున్నారు. రెండవ భాగం ఇంతవరకు బయటికి రాకుండా అంధకారంలో ఎందుకుందో యేమాత్రం అర్థం కానేకాదు. మూడవ ప్లానులోకూడ 9 లక్షల రూపాయలు 60 వేలమందికి పెన్షను ఇవ్వాలనుకున్నాం.

ఒక్కొక్క టీచరుకు 4 అణాలు మాత్రమే దీనిలో వస్తుందన్నమాట Second part కూడ వెంటనే వచ్చే పరిస్థితి చూడాలని మనవిచేస్తున్నాను Pay కమిటీ వ్యవహారములో anomalies చాల వున్నవి. మద్రాసు గవర్నమెంటు హైస్కూలు విద్యవరకు ఉపాధ్యాయుల పిల్లలకు ఉచితవిద్యను ఏర్పాటు చేసినది. మన ప్రక్కనున్న రాష్ట్రము అలాంటి ఏర్పాటు చేసినపుడు ఇంతవరకు మనము దానిని ఆలోచించలేకపోతున్నాము. Pay Committee recommend చేసిన సూచనలైన ఉపాధ్యాయుల విషయములో అమలు జరుపుటలేదు. రిజల్ట్సు పడిపోతున్నవి. విచారణచేసి రిపోర్టును ఇవ్వమని కమిటీని వేశారు. కమిటీవారు రిపోర్టు ఇచ్చారు అనేక సూచనలు చేశారు. వాటిని

అమలు జరిపామా అంటే నేడు విద్యావిధానములో నూతన పద్ధతులను ప్రవేశ పెట్టడం చాల అవసరం. Technical Students కు Scholarships ఇవ్వాలని 4 లక్షలు రూపాయలు కేటాయించారు సంతోషమే. 4 లక్షలు చాలదు. కనీసం 10 లక్షలు అయినా వుండాలి. తెలివిగల విద్యార్థులందరకు అవకాశం లభిస్తుంది. దీనివల్ల అవి ఎప్పుడో సంవత్సరం ఆఖరకు కాకుండా Schools open చేయగానే అంటే June నెలలోనే ఇవ్వడానికి ఏర్పాట్లు చేయాలి ప్రభుత్వముమీద ఆధారపడిన వారికి డిసెంబరు వరకు ఈ grants ఇవ్వకపోవడం మంచిదికాదు. ప్రభుత్వము ఇస్తామన్న Scholarships అయినా విద్యార్థి స్కూలులో చేరగానే ఇవ్వాలని కోరుతున్నాను. అకాడెమీల గురించి 2, 3 విషయాలు చెప్పాలని అనుకొంటున్నాను. ఈ అకాడెమీలకు కొంతడబ్బు కేటాయించారు. సంతోషం. సాహిత్య అకాడెమీ సంగీతనాటక అకాడెమీ లలితకళా అకాడెమీ ఇవన్నీ ఏ పార్టీకిగాని ఏ వర్గానికిగాని సంబంధించినవి కావని రాష్ట్రములో వున్న మంచి talent వున్నవారిని ఏరి ఏర్పాటుచేయాలని సిద్ధాంతాలు చేస్తూవుంటాము. ఆచరణలోకి వచ్చేటప్పటికి సక్రమముగా జరగడం లేదని నేను అభిప్రాయపడు తున్నాను. సాహిత్య అకాడెమీ వుందనుకోండి. నేను సాహిత్యవేత్తను కాను. కాని సాహిత్యవేత్త అయిన శ్రీశ్రీ సాహిత్య అకాడెమీలో లేడు. ఎందువల్లనో నాబోటి సామాన్యునికి అర్థముకాని విషయము. రాష్ట్రములోని సాహిత్య వేత్తలందరకు అవకాశమిచ్చే పద్ధతులలో ప్రభుత్వము వ్యవహరించాలి. ఆయన ఏదో కమ్యూనిస్టుపార్టీమీద వ్రాశాడనో ఇంకో కారణము చేతనో ఆయనకు అకాడెమీలో స్థానం ఇవ్వకపోయినంతమాత్రాన పోయేదేమీ లేదు పోతన భాగవతమును రాజుకు అంకితం చేయనంతమాత్రాన పోతనకుగాని, భాగవతానికిగాని ఏమీ కీర్తి పోలేదు. శ్రీశ్రీ గారి ప్రతిభ ఏమీ పడిపోదు. ఏదో ఒక estate లాంటిది ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యము మన విద్యాశాఖా మంత్రిగారికి జాస్తిగావుంది. ఎందుచేతనంటే ఆయన పాత ఎస్టేటుదారుడు. Estate మాదిరిగా తయారుచేయడం న్యాయంకాదు రాజకీయాలకు అతీతంగా వుండాలి. ఈ అకాడెమీల విషయంలో పచ్చరంగు ఎంత, ఎరుపురంగు ఎంత, పసుపు ఎరుపు కలిసి ఎంత అనే ధోరణిలో చూడకూడదు కమ్యూనిష్టుపార్టీకి సంబంధించని పత్రికలే ఈ విషయములో చాల తీవ్రముగా విమర్శించినవి. ఆయనను గురించి స్తోత్రవాక్యాలు వ్రాస్తేనే ప్రవేశం ఇస్తామనే ధోరణిని విడిచిపెట్టాలి. అప్పుడు గాని ఈ సాహిత్యం అభివృద్ధి కాదని మనవిచేస్తున్నాను. అదేరకముగా ఆత్రేయ వున్నాడు. ఇవన్నీ మంత్రిగారికి తెలియవా! కాని వారికి ఇష్టములేదు ఈ రకముగా చేయడం మంచిదికాదు. సంగీత నాటక అకాడెమీలో రాజారావుగారు సభ్యుడుగా వుండడానికి అర్హులు కాదా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు రాజారావుగారు ఎవరండీ !

శ్రీ జి. యల్లమందారెడ్డి ఆయన ఆంధ్రదేశములో చాల నాటకాలకు director గాను, actor గాను వున్నారు. అది నేను చెప్పడమే కాదు, విశ్వనాథ సత్యనారాయణగారు, గోపాలరెడ్డిగారు లాంటివారే రాజారావు వంటి నాటకకర్త, కళాకోవిదుడు లేడని చెప్పారు రాజారావుగారు ఎవరని మంత్రిగారు అనడం చాల ఆశ్చర్యముగా వుంది ఈవిధముగా చేస్తూవుంటే నాటక అకాడమీలను, సాహిత్య అకాడమీలను ఎలా అభివృద్ధిచేయగలమో నాకు అర్థముకాలేదు. మంత్రిగారు ఈ విషయములో చాల పొరపాట్లు చేస్తున్నారు. అది మంచిదికాదు రాజారావుగారు వున్నంతమాత్రాన మంత్రి గారి పార్టీకి ఏమీ యిబ్బందివుండదు

శ్రీ ఆర్. బి రామకృష్ణంరాజు వారిచేత చాల డ్రామాలు ఏర్పాటు చేశామండి ఇక్కడ.

శ్రీ జి యల్లమందారెడ్డి చాల సంతోషం ఇక- అభ్యుదయ కవుల రచనలు శ్రీ గిడుగు రామమూర్తి, శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం, శ్రీ గురజాడ అప్పారావు, శ్రీ కందుకూరి వీరేశలింగంగార్ల రచనలు ప్రాముఖ్యత బయల్పరుప చేయటం, వారి బర్త్ డే సెలబ్రేషన్ జరపటం-ఇలాంటి విషయాలలో మన సాహిత్య ఎకాడమీ ముందుకుపోతే చాలా బాగుంటుంది. మన రాజు (శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు) గారు మనకు అప్పుడప్పుడు నృత్యాలు, సంగీతాలు వినిపిస్తున్నారు. I must be thankful to him ఆ విషయంలో నాకు ఎలాంటి గ్రడ్జిలేదు. అయితే constitution వ్యవహారంలోనే ప్రభుత్వం వైపు నుండి పొరబాటు వుందని మాత్రం గట్టిగా చెప్పదలచుకొన్నాను.

తరువాతది- టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయం వుంది తెలంగాణావారు జాగ్రత్తగా మేలుకొన్నారు వారిని మనమందరం హృదయపూర్వకంగా అభినందించాలి. వారు రీజినల్ కమిటీలో 'మాకు ఈ సెలక్షన్స్‌లో ఇంటర్వ్యూస్ వద్దు' అన్నారు. కేవలం మెరిట్ మీద మార్కులు ఎక్కువ వచ్చేవారికి ఇచ్చే ఏర్పాటుచేశారు. వారు ధన్యులు. కాని ఆంధ్రప్రాంతానికి మాత్రం ఇంటర్వ్యూస్ పెట్టారు. మంత్రిగారే ఎసంబ్లిలో ఒక ప్రశ్నకు సమాధానంగా select కాబడిన విద్యార్థులకు select కాబడని విద్యార్థుల కంటె తక్కువ మార్కులు వున్నాయి అని ఒక list ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూస్ ఎందుకో నాబోటిసామాన్యుడికి అర్థం కాదు. బాగా మార్కులు వచ్చిన విద్యార్థులకు అవకాశం లేకుండావుండే విధంగా ఈఇంటర్వ్యూలు ఉంటున్నాయి. ఇక ఆకమిటీలో నాన్ అఫీషియల్స్‌కుసంబంధించి రూలింగ్ పార్టీకి చెందిన వ్యక్తులనే వేయటం జరుగుతున్నది. అది సమంజసమా ?

ఇక మన దేశంలో విద్యావేత్తలు లేరా? ఇతరులను వేయకూడదా? అంత మందిలో- ఈ ఆంధ్రదేశంలో ఏమాత్రం ప్రపంచజ్ఞానంవున్న కమ్యూనిస్టు లేడా? అతడ్ని వేయకూడదా? మన గోపాలకృష్ణయ్యగారిని వేయకూడదా? అని నేను అడుగుతున్నాను ఈ ఇంటర్వ్యూలు కేవలం మనకు కావలసిన విద్యార్థులను select చేసుకొనటానికి పనికివస్తున్నాయని ఆచరణలో రుజువు అవుతున్నది. ఇకనైనా ఆ కమిటీలను ఎంతత్వరగా రద్దుచేస్తే అంత ఉత్సాహంగా విద్యార్థులు ముందుకు వస్తారు కనుక తెలంగాణా రీజినల్ కమిటీవారు ప్రోత్సహించిన పద్ధతినే ప్రవేశపెట్టాలి. తెలంగాణాలో ఆచరిస్తున్న పద్ధతివల్ల కుంటి, గ్రుడ్డి, మూగ, చెవిటివా రేమీ రావటంలేదు. కనుక అదే పద్ధతిని ఆంధ్రలో కూడా అవలంబింపచేసే విధానాన్ని మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను

లైబ్రరీస్ విషయంలో మన రాష్ట్రంలో కొంత అభివృద్ధి కన్పించింది కాని దానిలోకూడా మంత్రిగారి ధోరణి ప్రతిబింబిస్తున్నది సాహిత్య పత్రికలన్న తరువాత రాష్ట్రంలోని విద్యార్థుల అభివృద్ధికి వీరి సంస్కృతిని అభివృద్ధి చేసే వాటన్నింటికి స్థానం ఇవ్వాలి కాని ఉపాధ్యాయ ఫెడరేషన్ పత్రికకు స్థానమే లేదు. కమిటీవారు రికమెండ్ చేసినా మంత్రిగారికి అదంటే పడదు. ఎందుకూ పనికిరాని అణాకు అర్దెకిచ్చే డిటెక్టివ్ పుస్తకాలు లైబ్రరీలో వుంటున్నాయి కాని ఉపాధ్యాయుల సమస్యలను గురించి వ్రాసే ఆ పత్రికకు లైబ్రరీలలో స్థానం లేకపోవటం ఏమి న్యాయమని అడుగుతున్నాను దానికి పూర్తిబాధ్యత విద్యామంత్రిగారిదేనని చెప్పటానికి చింతిస్తున్నాను. ఆ విషయాన్ని జాగ్రత్తగా వెంటనే ఆలోచించాలి. లైబ్రేరియన్స్ జీతాలు పెంచే విషయంకూడ ఆలోచించాలి.

విద్యా విధానంలో కొంతడబ్బు జాస్తి ఖర్చుపెడుతున్న మాట వాస్తవమే. కాని స్వరాజ్యం వచ్చిన తరువాత మనం అనుకొన్నంత ఏదీ సాధించలేదని నా అభిప్రాయం. ప్రధానంగా మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ విషయంలో కాని, విశ్వవిద్యాలయాలు పనిచేసే విధానంలో కాని మనం సరైన విధానాన్ని తీసుకురాలేదని గమనించాలి. కొన్ని కొన్ని రాష్ట్రాలు ముందుకు పోవటానికి ప్రయత్నిస్తున్నా మన రాష్ట్రంలోమాత్రం అటువంటి ప్రయత్నం లేకపోవటం విచారకరం. P. U. C. Class చాలా కష్టంగా వుంటున్నదని దేశం గగ్గోలు పెడుతుంటే, అన్నిచోట్ల ఏప్రిల్‌లో పరీక్షలు పెడుతుంటే వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో మార్చిలోనే పరీక్షలు పెడుతున్నారు. దీనినికూడ మంత్రిగారు ఆలోచించి ఏప్రిల్‌లోనే పరీక్షలుపెట్టే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇక నా ఉపన్యాసం ముగించేముందు మంత్రిగారిని ఆంధ్ర తెలంగాణాల లోని ఉపాధ్యాయుల కోర్కెలను సానుభూతితో పరిశీలించాలని కోరుతున్నాను. నా ఉద్దేశం మంత్రిగారు ఉపాధ్యాయులపట్ల అన్‌సింపథిటిక్‌గా వుంటున్నారని. ఆయన మనసులో ఏమున్నదో కాని - ఆయన సమాధానాలు చెప్పేటప్పుడు కాని, మరొకప్పుడు కాని ఆయన మాటలు వింటుంటే వారు ఉపాధ్యాయుల పట్ల అన్‌సింపథిటిక్‌గా వుంటున్నారేమో ననిపిస్తున్నది వారు విద్యామంత్రులైనప్పుడు, మొత్తం డిపార్టుమెంటుకు పెద్దగా వున్నప్పుడు, అంతా వారినే ఆదర్శంగా తీసికొంటారు కనుక వారు ఇప్పటికైనా విద్యామంత్రుల కాన్ఫరెన్స్‌లో తీసికొన్న నిర్ణయాలను అమలు జరుపుతారని, మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రిక్షన్ విషయంలో కూడ వారి దృక్పథం మార్చుకొని ఈ పదినెలలలో కొంత కృషి చేస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*విద్యాశాఖమంత్రి (శ్రీ ఎస్.బి పి. పట్టాభిరామారావు) అధ్యక్షా, కాంగ్రెసు వారు ప్రతిపక్ష ఉపనాయకులతో కలసి నిన్న, ఇవాళ మొత్తం 12 గురు మాట్లాడారు సావధానంగా, విషయాలన్నీ కూలంకషంగా చర్చించారు వారిచ్చిన సలహాలుకూడ హుందాతనంతో వెళ్ళాయని చెప్పటానికి సంతోషిస్తున్నాను. నా దృష్టికి తీసుకువచ్చిన విషయాలన్నిటికి సమాధానం చెప్పటం నాధర్మం కనుక అవి మనవిచేస్తూ వారు చేసిన విమర్శలకు ఈవిధంగా సమర్థిస్తున్నాను

నిన్న శ్రీ రాజేశ్వరరావుగారు డిబేటును ప్రారంభిస్తూ చాల సలహాలను ఇచ్చారు. ముచ్చటైన విషయమేమిటంటే మొత్తంమీద ఈ అయిదు సంవత్సరాలలో మన రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ప్రోగ్రెస్ అయినదని గుర్తించి ఇక్కడ చెప్పారు గుర్తించి చెప్పనివారు చాలామంది వుంటారనుకోండి వారు కమ్యూనిస్టుపార్టిలో వున్నప్పటికీ కాంగ్రెసుపార్టీ ప్రభుత్వంలో వుండి ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలో జరిగిన విషయాలను న్యాయదృష్టితో పరిశీలించి ప్రోగ్రెస్‌గా వుందని అంగీకరించారు. నాకు సంతోషంగా వుంది. వారు కొన్ని సలహాలనుకూడ ఇచ్చారు. డాక్టర్ కృష్ణగారి అస్తమయంపట్ల సానుభూతిని వెల్లడించారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను. ఇదివరకే ఈ సభవారు పోయిన తరువాత సానుభూతి తీర్మానము చేసింది కనుక నేను వేరేదానిగురించి ఇప్పుడు ప్రస్తుతించలేను. ప్రతిపక్షంనుండి వారే విషయాన్ని చెప్పటం సముచితంగా వుంది కృష్ణాగారు భద్రంగా జాగ్రత్తగా యూనివర్శిటియొక్క గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడారు. విశ్వవిద్యాలయాన్ని ఎంతో విశాలం చేశారు

ఆయన లేకపోవటం పెద్దలోటు ఆ సందర్భంలో మాట్లాడుతూ ఆ స్థానంలో శ్రీ ఎక్బోటేలాంటి వారిని వేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు ఎక్బోటే గారిని ఒక ప్రమాణంగా చెప్పారనుకోండి. నిజంగా ఎక్బోటేగారు విద్యా విషయాలు ఎంతో తెల్సినవారు దానిలో సందేహం లేదు. నా చేతుల్లోవుంటే వెంటనే వేసేవాణ్నే. కాని ఆ power నాకు ఇవ్వలేదు ఆ Act ను సభవారే చేశారు. ముగ్గురితో ఒక కమిటి సూచిస్తే చాన్సలర్ ఒకరిని ఎప్పాయింట్ చేస్తారు ఇదంతా రహస్యంగా జరుగుతుంది. 5 సంవత్సరములనుండి ఈ మూడు విద్యాలయాలగురించి గవర్నరుగారికి తెలుసు కనుక వారు సమర్థులైనవారిని, విద్యావేత్తలనే వేస్తారని ఆశిద్దాము ఇప్పుడు ఏ stage లో వున్నదో నాకు తెలియదు కనుక ఇప్పుడు వేనేమీ వ్యాఖ్యానించదలచుకోలేదు. నా చేతుల్లో ఏమాత్రం వున్నా విద్యావేత్తను వేసే ప్రయత్నంలో వుంటానని మాత్రం మనవి చేస్తున్నాను

మొదటినుంచి, మంత్రి అయ్యేవరకు, రాజకీయాలలోకి వచ్చేవరకు నేను విశ్వవిద్యాలయాలలో కాలము గడిపాను. మన రాష్ట్రములో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలయొక్క అభివృద్ధి, విశ్వవిద్యాలయాలతో సంబంధం ఉన్న నాకు ఎంతో ఇచ్చికం గనుక తప్పకుండా సరి అయిన పద్ధతిలో విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులు రావాలని వారితోపాటు నేనుకూడా ఆశిస్తున్నాను కోరుకొంటున్నాను కూడా. ఎక్బోటే, ఇంకా కొంతమంది గౌరవసభ్యులు విద్యను ఉన్నతస్థాయిలో నెలకొల్పాలని, దానికి యింకా హెచ్చు ధనాన్ని ఇవ్వాలని చెప్పారు. ఎక్బోటేగారు అనుభవనీయులు, వారు మంచి సలహాలు ఇచ్చారు. మూడవ ప్రణాళికలో విద్యకొరకు ఇంకా హెచ్చు ధనాన్ని ఖర్చు పెట్టాలని వారు చెప్పారు. చాలా మంచి విషయం. అయితే, మనకు ఇతర వొత్తిడికూడా ఉన్నది. ఉన్న ధనాన్ని మనము సక్రమంగా ఖర్చుపెట్టుకొంటున్నామా లేదా అనేదికూడా పరిశీలన చేయాలి. మనము ఈనాడు ఎక్కువగా నీటిపారుదలకు electricity కి ఖర్చుపెట్టవలసి యున్నది. First and Second Five Year Plans లో spill over schemes కొన్ని ఉన్నాయి. మూడవ పంచవర్ష ప్రణాళికలో తీసుకోవలసిన schemes కొన్ని ఉన్నాయి ఎక్కువ ధనము వాటికి ఖర్చు అవుతూవుండడంవల్ల, ఎక్కువమంది వ్యవసాయకులు మన రాష్ట్రములో ఉండడంవలన; భూమిని హెచ్చుగా సాగుకు తీసుకొని రావలసిన అవసరము ఉన్నందువలన, ఎక్కువ ధనాన్ని నీటి పారుదల కొరకు ఖర్చుపెట్టవలసి యున్నది. తరువాత electricity ఎక్కువగా వస్తే తప్ప industries and commerce develop కావు. అవి develop

అయితేనే గాని దేశము అభివృద్ధికి రాదు. కనుక దానికికూడా హెచ్చు ధనము కేటాయిస్తూ వచ్చారు ఈ మూడవ ప్రణాళికలో కూడా జరిగింది అదే అందువల్ల వున్న ధనములోనే విద్యకొరకు వీలయినంత తీసుకొని ఆ వున్న ధనాన్ని అంతాకూడా సక్రమంగా రూపాయకు రూపాయ విలువ వచ్చేటట్లు ఖర్చుపెట్టే పద్ధతిలో విద్యాశాఖ ఈ అయిదు సంవత్సరాలు పని చేసింది. అదే లక్ష్యంతో ముందుకూడా పనిచేస్తుంది ఇంకా ఎక్కువ ధనము విద్య కొరకు ఖర్చు పెట్టవలసి యున్నదని శ్రీ ఎకోబేగారు, శ్రీ రాజేశ్వర రావుగారు చెప్పినదాన్ని నేను అంగీకరిస్తున్నాను కాని పిండికొద్దీ రొట్టె అన్నట్లుగా, ఉన్నదాంట్లోనే సర్దుబాటు చేసుకొంటున్నాము అయితే మనము కేటాయించిన ధనం సక్రమంగా ఖర్చుపెట్టడం జరిగిందాలేదా ఈ అయిదు సంవత్సరాలలో అని చూడవలసిన అవసరము ఉన్నది మనకు ఎన్నో అవసరాలు ఉన్నమాట వాస్తవమే. ఇతర రాష్ట్రాలతో పోల్చి చెప్పివుంటే నేను సంతోషించేవాడిని ఈవేళ మీ ముందుపెట్టిన లెక్కలనుబట్టిచూస్తే మనం technical education కే మనం కేటాయించిన దానికంటే హెచ్చు ఖర్చు పెట్టాము. General education పద్దులో కేటాయించినదానికి కొంచెం హెచ్చుతక్కువ సరిసమానంగా ఖర్చుపెట్టాము తెలంగాణా వెనుకబడినటువంటి ప్రాంతము అవడంచేత ప్రత్యేకశ్రద్ధవహించి ఈ 4, 5 పళ్ళలో ఎంతో వారిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేశాము. 35% వరకు elementary education పెరిగింది. ఆంధ్రప్రాంతములో 11% వరకు మాత్రమే పెరిగితే, ఇక్కడ 35% పెరిగింది. ఎక్కువ శ్రద్ధ అక్కడ చూపించడం జరిగిందని మాకు తెలుసు. Technical Education ఎంతో పెరిగింది. రెండవ ప్రణాళిక ప్రారంభంనాటినుంచి ప్రణాళిక పూర్తయ్యేనాటికి ఎంత అభివృద్ధిచెందిందో నేను ఇచ్చిన లెక్కలను బట్టి తమకే తెలుసును. Polytechnics గాని, Engineering కళాశాలలు గాని, Industrial Schools గాని ఏ విధంగా మనం పెంచుకుంటున్నామో మీకు తెలుసును. ఉన్న ధనాన్ని జాగ్రత్తగా, పూర్తిగా ఖర్చుపెట్టుకున్నామనే సంగతి మళ్ళీ యింకొకసారి చెప్పుతూ, తక్కిన education విషయాలను గురించి కూడా చెప్పుతున్నాను. Education cheap గా ఉండకూడదు, high standard ఉండాలి, teachers qualified గా ఉంటే మంచిదని రాజేశ్వరరావుగారు, ఇంకా ఒకరిద్దరు మిత్రులు కూడా చెప్పారు. నిజమే. కాని ఒక చిక్కు ఉన్నది. మేము కూడా అధమం School Final pass అయినవాళ్ళనే ఉపాధ్యాయులుగా వేయాలని ప్రయత్నం చేశాము. ఈ సంగతి దొరగారుకూడా చెప్పారు. Qualified ఉపాధ్యాయులకొరకు ప్రయత్నం చేశాను కాని అన్నిచోట్ల లభ్యం కావడం లేదు. ఇక్కడ తెలంగాణాలో trained teachers దొరకకపోతే,

untrained teachers నైనా వేయమని, తెలంగాణా రీజనల్ కమిటీవారు చెప్పారు అదేవిధంగా qualified teachers లేకపోతే, unqualified teachers ను, untrained teachers ను వేసి, వారు చెప్పిన సలహా అక్షరాలా పాటించాము అందులో అనుమానం ఏమీ లేదు. Trained teachers, qualified teachers వచ్చేంతవరకు వేచిఉండాలి అంటే ఇంత progress వచ్చి ఉండేది కాదు ఇక్కడ ఉన్నవారితోటే సర్దుబాటుచేసుకోవలసి వచ్చింది. అదేవిధంగా వెనుకబడిన ప్రాంతాలు ఎక్కడైనా ఉంటే, అక్కడ qualified ఉపాధ్యాయులు దొరకకపోతే, తప్పకుండా untrained teachers ను, non-matrics ను వేయవలసివచ్చింది. కాని హెచ్చుగా ఆంధ్రప్రాంతములో untrained teachers ను వేయవలసిన పరిస్థితి కన్పించలేదు అయితే, హెచ్చు మంది కావలసివచ్చింది గనుక, higher grade trained teachers ను వేయ వలసివచ్చింది వచ్చేసంవత్సరం compulsory education ఏర్పాటు చేసు కొంటున్నాము, అప్పుడు మనకు హెచ్చుమంది ఉపాధ్యాయులు కావలసి యుంటుంది. నేను మనవిచేశాను, వచ్చే సంవంత్సరం మూడువేలమంది ఉపాధ్యాయులు కావాలని అదేవిధంగా పెంచుకొంటూపోతే, మొత్తం మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయ్యేటప్పటికి, primary school teachers 28 వేలమంది అదనముగా కావలసియున్నది అందుచేత, ఇంతమంది trained teachers, పూర్తి qualifications ఉన్నవారు లేకపోతే, కొంతవరకు తక్కువ qualifications ఉన్నవారిని తీసుకొని, తరువాత వాళ్ళకు చదువు కొని qualify అవడానికి అవకాశం ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులకు private గా పై పరీక్షలకు కూర్చొని pass అవడానికి అవకాశం ఉన్నది దానివలన ఆ అవకాశాన్ని తీసుకొని ఎక్కువమందిని ఆ విధంగా తీసుకోవలసి వచ్చింది కనుక standard of education కొంతవరకు సడలించవలసి వచ్చింది అయినప్పటికినీ, అందులో మంచివాళ్ళనే తీసుకొంటున్నారు. ఇప్పుడు కొంతమంది మిత్రులు, ఉపాధ్యాయుల యొక్క వేతనాలు పెరిగినాయిగాని, తగినంతగా పెరగలేదు, ఇంకా హెచ్చించాలి అని సూచించారు. ప్రతిపక్షంవారు కొంత hard గా కూడా అన్నారేమో అని కూడా అనుమానం నాకు కలిగింది. ఉపాధ్యాయులకు unsympathetic గా ఉన్నాడేమో విద్యామంత్రి అని ఒకమాట విసిరారు. ఐతే, నన్నుగురించి నేను చెప్పుకొనేది న్యాయంకాదు కాని లెక్కలే చెప్పుతాయి చరిత్రే సాక్ష్యం. ఇంతవరకు ఇన్ని సంవత్సరాలలో, ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారికి ఏవిధంగా ఎన్ని concessions ఏ ప్రభుత్వం ఇచ్చినది, ఈ ఐదేళ్లలో వారికి ఎంత జరిగిందో ఆ లెక్కలే సాక్ష్యంచెప్పుతాయి. ఉపాధ్యాయులను అలక్ష్యం చేయలేదనిమాత్రం చెప్పుతున్నాను. కాని ఇదివరకు మనవిచేసినట్లు

ఎంతవరకు చేయడానికి వీలున్నదో అంత చేస్తున్నాను. ముందు మన ఆర్థిక పరిస్థితులు ఇంకా కొంత బాగుపడినప్పుడు, ఇంకా వారికి హెచ్చుసహాయం చేయడానికి వీలుంటుంది. 1957-58 సంవత్సరంలో ఆనాడు ఉపాధ్యాయులకు ఐదు రూపాయలు పెంచాలంటే ఎంతో కష్టమైంది. ఢిల్లీలో మౌలానాసాహెబ్ అప్పుడు ఉన్నారు Plan provision లో అది లేకపోయినప్పటికి, ఈ విషయం స్వయంగా వారిదృష్టికి తెచ్చి, వారితో వాదించి అయిదురూపాయలు పెంచేటప్పటికి, సుమారు 50 లక్షల రూపాయలు అయింది. ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నమూలాన కొంచెము పెంచినప్పటికి, ఎక్కువఖర్చు అవుతుంది. అలా అని వారిని అలక్ష్యం చేయడానికి సాధ్యంకాదు. ఉన్నదాంట్లో ఎప్పటికప్పుడు ఎంతవరకు చేయడానికి సాధ్యం అవుతుందో అంతవరకు చేస్తూనేవచ్చాము. మేము అలక్ష్యము చేయలేదని మనవిచేస్తున్నాను. ఇతరరాష్ట్రాలతో మనం పోల్చిచూస్తే తెలుస్తుంది. బహుశా యల్లమందారెడ్డికి తెలియదు. ఉత్తర హిందూస్తాన్‌లో ఉపాధ్యాయులపరిస్థితి, మనరాష్ట్రములో ఉన్న పరిస్థితి పోల్చిచూస్తే మన ఉపాధ్యాయుల పరిస్థితులు ఎంతో మెరుగ్గా ఉన్నాయి మీకు తెలుసునో లేదోగాని Dearness Allowance అయిదురూపాయలే ఇస్తున్నారు కొన్నిచోట్ల కాని మనము ఉపాధ్యాయులకు కూడా ఇతర ఉద్యోగస్తులతో సమానంగా Dearness Allowance ఇస్తున్నాము. అందుచేత మొత్తం emoluments లెక్కకు తీసుకోవాలి, Dearness Allowance ను, జీతాన్ని విడదీసి చూడకూడదు అయినా ఇంకా ఎక్కువ చేయవలసిన అవసరం ఉన్నది అంతా ఒకేసారి ఇవ్వవలెనంటే ఆర్థికంగా సాధ్యమయ్యేవిషయంకాదు University Grants Commission ఇవ్వవలసిన scales of pay implement చేయలేదు. తక్కిన Private Colleges కు, Government Colleges లో నున్నటువంటి teachers కు University Grants Commission ఇవ్వవలసిన scales of pay ఇవ్వడం న్యాయమని రాజేశ్వరరావుగారు, ఎక్బోటేగారు, ఇతర మిత్రులు చెప్పారు. Almost every member అది stress చేశారు. మొత్తంమీద ప్రతి మెంబరు stress చేశారు. అది న్యాయమైన కోర్కె. దానికి మేము కూడ ప్రయత్నంచేస్తున్నాము. అయితే కొన్ని యిబ్బందులు వచ్చినవి దీనిని గురించి ఆర్థికమంత్రిగారితోను, ముఖ్యమంత్రిగారితోను చర్చించాను U. G C. వారు కొన్ని షరతులు పెట్టారు. అవి లేకపోతే ఎంతో సుళువుగా ఉండేది. రెండు షరతుల వల్ల యిబ్బందికలుగుతోంది. ఇది 2 వ ప్లాన్‌పీరియడ్ లో మాత్రమే యిస్తామన్నారు. ఇది ప్రవేశపెట్టిననాటి నుంచి 5 సంవత్సరములు మాత్రమే 50% యిస్తామన్నారు. ఇది ప్రైవేటు కాలేజీలకు యిస్తామని, గవర్నమెంటు కాలేజీలకు యివ్వము అని చెప్పారు. మనం ప్రైవేటుకాలేజీలకు

25%, మిగతా 75% U G. C. మరియు ప్రైవేట్ మేనేజ్‌మెంట్సు భరిస్తాయి. అయితే మనం 25% ప్రైవేట్ కాలేజీలకు యిచ్చి, గవర్నమెంటు కాలేజీలకు 100% increase ప్రభుత్వం భరించకపోతే ఆ కాలేజీలకు, యీ కాలేజీలకు discrimination కనిపిస్తుంది అందువల్ల గవర్నమెంటు కాలేజీలలో కూడ మార్పుచేయాలి. ఈ commitment ఎంతవరకు ఉంటుందో పరిశీలనచేయాలనుకొన్నాము గవర్నమెంటు కాలేజీలనే భేదంలేకుండ అందరికీ U G. C. వారు గ్రాంటుయిస్తారని సుబ్బాశాస్త్రిగారు చెప్పారు. కాని ఆ ప్రకారం U G C. వారు అంగీకరించుటలేదు. గవర్నమెంటు కాలేజీలకు యిచ్చేట్లు కనబడుటలేదు. అయినా U G. C వారికి వ్రాస్తున్నాము ఆవిధంగా వారు గవర్నమెంటు కాలేజీలకు కూడ 5 సంవత్సరములు యిస్తే, కొంతవరకు ప్రభుత్వం కూడ చేయుటకు సాధ్యంఅవుతుందేమో అన్నట్లుగా ఆర్థికమంత్రిగారు అంగీకరించినారు. అది పరిశీలనలో ఉన్నది ఇంతవరకు లెక్కచూస్తే 19 లక్షలు మొదలు 23 లక్షల వరకు కనిపిస్తోంది అనగా ప్రైవేటు కాలేజీలకు 25%, గవర్నమెంటు కాలేజీలకు full గా భరించాలంటే 1 కోటిలో నాల్గవవంతు సంవత్సరానికి యివ్వటానికి సిద్ధముగా ఉంటే సాధ్యంఅవుతుంది. ఇది U,G C. సహాయం చేయకపోతే సంగతి U G C. కొంతవరకు సహాయంచేస్తే తప్పకుండా యోచనచేసి, వెంటనే ప్రవేశపెట్టుటకు సాధ్యంఅవుతుంది అది active consideration లో ఉన్నదని చెబుతున్నాను. ఇతర వర్గాలలో ఉన్న టీచర్సుకు కూడ emoluments ఎక్కువ చేయాలనేది, యితర సౌకర్యాలు చేకూర్చాలనేది కూడ మా దృష్టిలో లేకపోలేదు టీచర్సు సరైనవారు వచ్చి, వారు సుఖంగా ఉంటే తప్ప, విద్యాబోధన సరిగా నడవదనే నమ్మకములో ఉన్నవాడిని తప్పక టీచర్సు యొక్క శ్రేయస్సు మనస్సులో పెట్టుకొని యోచిస్తున్నాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు తెలంగాణాలో రెండువేల మంది ఉపాధ్యాయుల పరిస్థితి గురించి ప్రభుత్వం ఏమి చేయనున్నదో చెప్పాలి

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు ‧ తెలంగాణాలో ముఖ్యంగా non-matriculates కు అన్యాయం జరిగినట్లు చెప్పారు. నా అభిప్రాయం కూడ అదే. డబ్బుకొరకు ఫైనాన్సు మినిస్టరుగారితో వాదించాను. Cabinet decision తీసుకుంటే మంచిదని వారి అభిప్రాయము వెలిబుచ్చారు. వచ్చే Cabinet meeting లో చర్చిస్తారని ఆశిస్తున్నాను. వారికి ఎక్కువ యిచ్చి తిరిగి తీసుకొనుట న్యాయంకాదు. నిబంధనలనుబట్టి States Reorganisation Rules apply చేస్తే అది చేయవలసివచ్చింది. సాధ్యమైనంతవరకు అది సరిచేయాలనే

అభిప్రాయంతో ఉన్నాను. తక్కినవారు కూడ మంత్రివర్గంలో, అనుకూలిస్తే సహాయం అవుతుందని ఆశిస్తున్నాను. Aided School Teachers గురించి, refund of money గురించి Cabinet decision తీసుకుంటేనేగాని ఏమీ చేయలేను.

శ్రీ బి. యల్లారెడ్డి (బుగ్గారం)· Dearness Allowance మూడు రకాలుగా ఉన్నది (1) Telangana Dearness Allowance (2) Andhra Dearness Allowance, (3) Andhra Pradesh Dearness Allowance ఇప్పుడు ఆంధ్ర లేదు. అందువల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండే ఉండాలి. ఆంధ్ర అలవెన్సు అనేది చాల తక్కువ ఉన్నది అది తెలంగాణాలోని ఉపాధ్యాయులకు కూడ ఇస్తున్నారు అది రద్దుచేసి ఆంధ్రప్రదేశ్ అలవెన్సు యివ్వాలి

శ్రీ యస్. బి పి. పట్టాభిరామారావు: ఆ విషయాలన్నీ ఆలోచించి decision తీసుకోవాలి It involves huge finances. అది Cabinet level లో జరగాలి. అవన్నీ కలిపి ఒక డెసిషన్‌కు వస్తాము—

Medium of instruction గురించి గౌరవసభ్యులు చెప్పారు బోధనా భాషగా మాతృభాష ఉండాలని చెప్పారు. కాలేజీ లెవెల్‌కు వచ్చేవరకు మాతృభాషలోనే బోధన జరుగుచున్నది కాని యదార్థ పరిస్థితులు చూస్తే English instruction ఉన్న స్కూల్సులో ఖాళీలు లేవు ఎక్కువ వత్తిడి వస్తోంది కొత్తగా medium of instruction - English లో తరగతులు ప్రారంభించాలంటే ప్రభుత్వం పర్మిషన్ లేనిదే చేయటానికి వీలులేదని చెప్పాము. దానికి ఎంతో వత్తిడి వస్తోంది యూనివర్శిటీ లెవెల్‌లోకూడ బోధనాభాషను మాతృభాషలోకి మార్చాలనే సూచన కొత్తదికాదు. నా అభిప్రాయంకూడ అదే. కాని ఇప్పుడే మార్చాలా లేక కొంతకాలం వేచివుండాలా అనే సమస్య ఉన్నది మాతృభాషలో చెప్పకూడదని కాదు. నేను తెలుగువాడిని తెలుగులో చెప్పితే అర్థం అవుతుందని నా నమ్మకం అయితే మనము చదువుకొని పైకి వెళ్ళాము గనుక తరువాతివారు ఎలావస్తే నేమిలే అనే పద్ధతిలో లేను. ఆ experiment యిప్పుడు చేయదలచుకోలేదు మద్రాసులోకూడ experiment జరుగుచున్నది. అక్కడ Arts Colleges కొన్నింటికి పర్మిషన్ యిచ్చారు. I cannot experiment upon the little children of ours who are the next generation Unless we are very sure of it, I am not prepared to agree to it కొంతకాలము వేచియుండి తక్కినచోట్ల ఏమి జరుగుతోందో చూచిన తరువాత దాని విషయము యోచన చేయాలి. ఇవాళ సైన్సు ఎంతో అభివృద్ధి అవుతోంది. చంద్రమండలానికి, తారామండ

లానికి వెళ్ళేందుకు సైన్సు డెవలప్ అవుతుంటే, మన బిడ్డలు మనకంటె పెద్ద వారై ఎక్కువ విద్య ఆర్జించాలనే ఆశతో ఉన్నప్పుడు, ఒక experiment చేసి వారి standards పడగొట్టితే, తక్కిన స్టేట్సుతోబాటు మన పిల్లలు ముందుకు రావటానికి తగిన అభివృద్ధి జరగదేమో. ఇవాళ తగినన్ని text-books లేవు, తగినంత మంది ఉపాధ్యాయులు లేరు. యూనివర్శిటీస్‌లో higher technology లో, అనేకరంగాల్లో research జరుగుతోంది. Higher courses కు చెప్పగలిగిన ఉపాధ్యాయులను, ఎంతో qualified వారిని, మన రాష్ట్రంనుంచే గాక యితర రాష్ట్రాలనుంచి కూడ తెచ్చిపెట్టుకొంటున్నాము. వారంతా, తెలుగులోను, ఉర్దూలోను చెప్పగలిగిన పరిస్థితిలో ఉన్నారా ? తగినన్ని పుస్తకాలు ఉన్నవా ? ఇవన్నీ తెలుసుకోకుండ వెంటనే ఒక executive order లో "medium of instruction from 1961 shall be in the regional language or in the mother-tongue" అని ఆర్డరు వేస్తే నేను చేసే అపకారం యింతా, అంతా ఉండబోదు. కనుక ఆ విషయాలన్నీ యోచన చేయనిదే తొందరపడి చేయకూడదు తెలుగు అంటే గాని, ఉర్దూ అంటే గాని అభిమానం లేదని కాదు. ఈ స్టేటులో గతచరిత్ర చూస్తే తెలుస్తుంది. ఉర్దూ చదువుకునేవారికి ఎంత న్యాయం చేశామో, కర్ణాటకులకు ఎంత న్యాయం జరుగుతోందో, ఇతర భాషలవారు అల్పసంఖ్యలో ఉన్నప్పటికీ వారి భాషలలో చదువుకొనేందుకు ఎంత సహాయం చేస్తున్నామో తెలుస్తుంది ప్రైమరీ స్టేజిలో, మిడిల్ స్కూలు స్టేజిలో, హైస్కూలు స్టేజిలో తగిన సహాయం జరుగుతోంది. కాని కళాశాలల్లో బోధనాభాషను ఒక్కసారి మార్పుచేయాలంటే సాధ్యం కాదు. విద్యావేత్తలను consult చేసి వారి అభిప్రాయం తెలుసుకోవాలి. జాగ్రత్తగా చేయాలి మాతృభాషలో చెప్పకూడదనే అభిప్రాయం లేదు. జాగ్రత్తగా యోచనచేసి డెసిషన్ తీసుకోవాలి. తొందరపడకూడదు.

మిడ్ డే మీల్స్‌గురించి కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడారు. శ్రీమతి సీతాకుమారిగారు ఒక మంచి సూచన చేశారు ఆయా లొకాలిటీస్‌లో ఉండే మంచి స్త్రీలు అక్కడ సరిగా జరిగేటట్లు సూపర్‌వైజ్ చేస్తామని ముందుకువస్తే-యీ ఆనరరీవర్క్ వారికి ఎందుకు ఎంట్రస్ట్ చేయకూడదు?- అని చెప్పారు. అది మంచి సూచన. అది పరిశీలన చేయిస్తాను డెమాక్రటిక్ డిసెంట్రలైజేషన్ జరిగిన తర్వాత, యీ కార్యక్రమం అక్కడ పనిచేస్తున్న సంస్థలకు అందజేస్తున్నాము. ఆ కార్యక్రమం కంట్రాక్టర్సు చేతిలో పెట్టరు. ఆ కార్యక్రమం సమితుల అధ్వర్యంక్రింద జరిగేటట్టు చూద్దాము; ఆ సమితులకు సహాయము చేయటానికి, సలహాచెప్పటానికి వీలుగా గౌరవసభ్యురాలు చేసిన

ఆ సూచనను పరిశీలన చేయిస్తానని మనవి చేస్తున్నాను. స్కూల్స్‌కు భవనాలు ఉన్నాయా, లేదా ? తగిన పరికరాలు ఉన్నాయా, లేదా అన్నది చూడాలి ; స్కూల్స్‌సంఖ్య పెంచినంతమాత్రమున విద్య పెరగదు అని రొక్కం లక్ష్మీ నరసింహందొరగారు విలువైనమాట చెప్పారు. ఉన్న ధనాన్నిబట్టి, భవన నిర్మాణాలకు డబ్బు ఇస్తున్నాము. లోకల్‌గా ప్రజలనుండికూడ అందుకు కొంత కంట్రిబ్యూషన్ తీసుకొంటున్నాము. ఎలిమెంటరీస్కూల్ బిల్డింగ్సుకు సమితులు 25 పర్సెంట్ కంట్రిబ్యూషన్ ఇస్తే, మిగతా డబ్బు గవర్నమెంట్ ఇచ్చి స్కూల్స్ బిల్డింగ్సు, ఎక్విప్‌మెంట్ ఏర్పాటుచేయటానికి ప్రయత్నం చేస్తున్నామని నేను ఇదివరకే మనవి చేశాను. షిఫ్ట్‌సిస్టమ్ ఉంటే మంచిదని శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొరగారు చెప్పారు. కడపకోటిరెడ్డిగారుకూడ ఆ విషయంచాలా సార్లు చెప్పారు కంపల్సరీ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ బిల్లుపై చర్చసందర్భంలో, ఇదివరకు ప్రతిపక్షనాయకులుకూడ యీ పద్ధతి పనికిరాదని చెప్పారు. ఈ విషయంలో వైరుధ్యమైన అభిప్రాయాలు ఉన్నవి. షిఫ్ట్‌సిస్టమ్ ఉన్నందువల్ల ఎక్కువ ఎకనామికల్‌గా ఉంటుంది, విద్యార్థులకు ఎక్కువ స్ట్రెయిన్ తగ్గుతుంది అనేది వారి అభిప్రాయం. ఏమైనప్పటికీ, ఇదివరకు దానినిగురించి చాలా తర్జనభర్జనలు జరిగి, ఆ షిఫ్ట్‌సిస్టమ్ లేకుండా ఉండాలనే పద్ధతిని అంగీకరించాము ఇదివరకు కుప్పుస్వామికమిటీని వేశాము వారు కొన్ని సూచనలు చేశారు. వాటినిబట్టి, షిఫ్ట్‌సిస్టమ్‌గురించి యోచించటానికి తావులేకుండా పోయింది ముందుకాలంలో — మూడు, నాలుగు పంచవర్ష ప్రణాళికల పీరియడ్‌లో కంపల్సరీ ఎడ్యుకేషన్‌వచ్చి, ఉపాధ్యాయులకొరత ఏర్పడితే, యీ షిఫ్ట్‌సిస్టమ్ మంచిదనితోస్తే, షిఫ్ట్‌సిస్టమ్ అవసరమైతే, అప్పుడు యోచన చేయవచ్చును. ఇప్పుడు యోచనచేయటం సాధ్యం కాదని అనుకొంటున్నాను పిల్లలకు యూనిఫారమ్ ఇవ్వటం మంచిదని దొరగారు అన్నారు. కొన్ని స్కూల్స్‌లో పెట్టమని చెప్పాము. అన్ని స్కూల్స్‌లో పెట్టాలంటే అది ధనంతో కూడుకొన్న వ్యవహారము గనుక యోచనచేయవలసి ఉన్నది. పిల్లలకు యూనిఫారమ్ ఉంటే, వారు చాలా యంతూజియాస్టిక్‌గా డిసిప్లిన్‌డ్‌గా ఉంటారని ప్రభుత్వ అభిప్రాయము. "సెకండరీస్కూల్స్ బాగా ఎక్కువై పోతున్నవి , యస్. యస్. యల్. సి. పాస్ అవుతున్నవారు ఎక్కువ అవుతున్నందువల్ల నిరుద్యోగ సమస్య వస్తున్నది. కాబట్టి ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయాలి ; పాలిటెక్నిక్స్ సంఖ్య పెరగాలి" అని దొరగారు సూచనచేశారు. అందుకనే పాలిటెక్నిక్స్‌ను అధికం చేస్తున్నాము నిరుద్యోగ సమస్యను సాల్వ్ చేసే మార్గాలుమనం యోచనచేయాలి. ఎప్పుడైతే ప్రయిమరీ ఎడ్యుకేషన్ కంపల్సరీ అవుతుందో, ఎప్పుడైతే మిడిల్‌స్కూల్ స్టేజ్‌వరకు మనం ఫ్రీ

ఎడ్యుకేషన్ ఇస్తున్నామో అప్పుడు ఆటోమాటిక్‌గా హైస్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది ఎక్కువమంది యస్. యస్ యల్. సి. పాసైన వారు అవుతారు అందుకోసమే టెక్నికల్ ఎడ్యుకేషన్ ఎక్కువ చేయటానికి ప్రయత్నము చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు మనకు మూడు పాలిటెక్నిక్స్ ఉంటే, ఇవాళ 16 పాలిటెక్నిక్స్ అయ్యాయని నేను ముందరే మనవిచేశాను మహిళలకు ప్రత్యేకంగా మూడవ పంచవర్ష ప్రణాళికలో నాలుగు పాలిటెక్నిక్స్ పెట్టాలనే యోచన ఉన్నదనికూడ మనవిచేశాను జిల్లాకొక పాలిటెక్నిక్ పెట్టాలనే మన లక్ష్యాన్ని మూడవ ప్రణాళికలో పూర్తి చేసుకోటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒక శ్రీకాకుళం జిల్లాలో తప్ప, ఆంధ్ర ప్రాంతంలోని ప్రతి జిల్లాలోను పాలిటెక్నిక్స్ ఉన్న విషయంకూడ గౌరవ సభ్యులకు మనవిచేశాను శ్రీకాకుళంజిల్లాలో వచ్చే జూన్‌లో పాలిటెక్నిక్ పెడుతున్నాము. తెలంగాణాలో యిదివరకే ఆరేడు పాలిటెక్నిక్స్ ఉన్నవి తెలంగాణాలో ఒక జిల్లాలో రెండుకూడ ఉన్నవి. తెలంగాణాలోని అన్ని జిల్లాలలో-ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క పాలిటెక్నిక్ రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నదని మనవిచేస్తున్నాను శ్రీ జగన్నాథరాజుగారు 3 సంవత్సరాల డిగ్రీకోర్సు వచ్చాక ఆర్థికంగా కాలేజీలకు కష్టంగా ఉన్నదని చెప్పారు ఇది జనరల్‌గా ఆల్ ఇండియా క్వశ్చన్ ఆ విషయం ఎడ్యుకేషన్ మినిష్టర్స్ కాన్ఫరెన్సులో వచ్చింది దానికి కొంతవరకు యు. జి సి. సహాయం చేస్తేతప్ప- కేవలం రాష్ట్రప్రభుత్వాలే సహాయము చేయాలంటే సాధ్యమయ్యే విషయం కాదు వెయ్యి స్టూడెంట్స్ మాత్రమే ఉండాలని నియమము పెట్టారు; ఆ నియమము ఉంటే కష్టమని అన్నారు. పి యు. సి వచ్చాక వెయ్యిమంది స్టూడెంట్స్ కూడ ఉండటంలేదు ఇంటర్‌మీడియట్ ఉన్నప్పుడు, మొదటి సంవత్సరంలో 500 మంది, రెండవ సంవత్సరంలో 500 మంది ఉండేవారు ఇప్పుడు పి యు. సి తీసివేస్తే, తక్కిన ఆర్ట్స్ అండ్ సైన్సు కోర్సులలో సంఖ్య వెయ్యివరకు రాదని అనుకొంటున్నాను. ఆ సంఖ్య యు. జి. సి పెట్టినంతమాత్రమున మనకేమీ ఇబ్బందిలేదు. యస్. కె. జి. యమ్. స్కూల్‌లో టీచర్సుకు జీతాలు పే చేయటంలేదని చెప్పారు ఉపాధ్యాయులకు వేతనాలు సక్రమంగా ఇప్పించాలి, అలా ఇవ్వనిపక్షంలో ప్రభుత్వమే డైరక్ట్‌గా పే చేసే పద్ధతి యోచిస్తున్నామని నేను మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు యిప్పుడే ఆ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు గనుక, దాని విషయం పరిశీలన చేయిస్తాను. ప్రభుత్వం గ్రాంట్స్ ఇవ్వటంలో విలంబన అవుతున్నదని చెప్పారు. గౌ జగన్నాథరాజుగారికి మనవిచేసే దేమిటంటే—వారి కళాశాల విషయంలో మాత్రం ఆ విధంగా జరగలేదు. అయితే కొంత పక్షపాతం జరిగినమాట

వాస్తవమే. వారి కళాశాలకు-ఏ కళాశాలకు ఇవ్వనంత గ్రాంటు ఈ ప్రభుత్వం ఇచ్చింది, నేను ఇచ్చాను అయితే వారు పూర్తిగా తీసుకోలేదు. ఇచ్చిన గ్రాంటులో సగము తీసుకొని, దానినే ఇంతవరకు ఖర్చుపెట్టలేదు. ప్రభుత్వం విలంబన చేస్తున్నదని వారు అనటంమాత్రం న్యాయంగా లేదని మనవి చేస్తున్నాను సిమ్మా జగన్నాథంగారు మినిమమ్ పర్సంటేజ్ ఆఫ్ మార్క్స్ ప్రతి సబ్జక్టుకు రావాలనేది తీసివేసే యోచన చేయమన్నారు పరిశీలన చేయిస్తాను పర్సంటేజ్ ఆఫ్ మార్క్స్ పెట్టింది నిపుణులు, విద్యావేత్తలు వారే ఆ విషయం యోచించాలి తప్ప ప్రభుత్వం చేయటానికి సాధ్యంకాదు శ్రీ కూర్మయ్యగారు కంపల్సరీ ఎడ్యుకేషన్ పెట్టినప్పుడు, బీద హరిజనులకు జీతం కాంపెన్‌సేట్ చేయాలని చెప్పారు. హరిజనులకు స్కాలర్‌షిప్స్ వగైరా ఎన్నో సహాయాలు చేస్తున్నాము. ఉచితవిద్య ఇస్తున్నాము. మిడ్‌డే మీల్స్ యిస్తున్నాము పేద వారికి ఉచితంగా పుస్తకాలు యివ్వటానికై సమితులకు ప్రభుత్వం కొంత గ్రాంట్ యిస్తున్నది పూర్తిగా జీతం వారికి ఇవ్వాలంటే—అంతధనం ప్రభుత్వము వద్దలేదు. హరిజన విద్యార్థులకు ఎంత సహాయము చేయాలో అంత చేయటానికి ప్రయత్నిస్తున్నాము 56 తరువాత వచ్చిన స్కూల్స్‌కు ఎక్కువ గ్రాంటు ఇవ్వాలని చెప్పారు. ఇవాళ 3 వ ఫారమ్ వరకు ఫ్రీ ఎడ్యుకేషన్ పెట్టిన తరువాత కొన్ని డిఫికల్‌టీస్ వచ్చినమాట వాస్తవమే. అవన్నీ పరిశీలన చేసి, ఎటువంటి డిస్క్రిమినేషన్ లేకుండా చూడవలసిందిగా డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌కు చెప్పాము. దాని విషయంలో ఏవైనా స్కూల్స్‌కు డిఫికల్‌టీస్ ఉంటే, ప్రభుత్వ దృష్టికితెస్తే తప్పకుండా యోచనచేస్తుంది. మిషన్ స్కూల్స్ తీసుకోవటంలేదు, హిందూస్కూల్స్ మాత్రమే తీసుకుంటున్నారు, అని వారు చెప్పారు. నేను ఒకటే సమాధానం చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నాను స్కూల్స్ తీసుకునే విషయంలో ఏ విధమైన డిస్క్రిమినేషన్ ఉండదు మంచిగా, బాగా నడపబడే స్కూల్స్‌జోలికి మేము వెళ్ళటంలేదు. మంచిగా నడవక, ఉపాధ్యాయులు సరిగా పాఠాలు చెప్పక, దొంగలెఖ్ఖలు వ్రాసి, వ్యవహారం చేసే స్కూల్స్‌ను, సరిగా పనిచేయనటువంటి స్కూల్స్‌ను తీసుకొంటున్నాము. అవి క్రిస్టియన్ స్కూల్స్ అయినా, ముస్లిమ్ స్కూల్స్ అయినా, హిందూస్కూల్స్ అయినా ఒక్కటే. ఒక్కటే మెజరింగ్ రాడ్ ఉపయోగిస్తున్నాము. ప్రభుత్వం ఆ స్కూల్స్ తీసుకోవటానికి అవి ఎఫిషియంట్‌గా నడవకపోవటమే కారణమని మనవిచేస్తున్నాను. మిషనరీస్‌కే ఎక్కువ గ్రాంట్స్ యిస్తున్నారని కూర్మయ్యగారు ఎలిగేషన్ చేశారు. ఆ పద్ధతిలో మేము ఇవ్వటంలేదు క్రిష్టియన్స్‌గా కన్‌వర్ట్ అయితే తప్ప మేము ఇవ్వము అని వారు నిర్బంధం చేస్తూ ఉంటే—అది మా దృష్టికితెస్తే, అటువంటి

నిర్బంధాలను తొలగించి, అటువంటి అక్రమపద్ధతులలో నడిచేవారికి గ్రాంట్ అపు చేస్తామని మనవి చేస్తున్నాను. బందరులో సెంట్ మేరీ పాఠశాలకు మినిస్టర్ గారు పర్మిషన్ ఇచ్చారు, కాని టీచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు అన్నారు. దీనికి కొంత చరిత్ర ఉన్నది. గౌ. సభ్యులు ఆ విషయం చెప్పారు కనుక, నేను చెప్పవలసి వస్తున్నది. ప్రభుత్వ పాలసీ ఏమిటంటే—ఎక్కడైతే అవసరం ఉంటుందో, అక్కడ 8 వ ఫారమ్ వరకు—మిడిల్ స్కూల్స్‌కు— ఇస్తున్నాము. దానిని హైస్కూల్ చేసేటప్పుడు, సంవత్సరానికి ఒక క్లాసు చొప్పున ఇస్తూ న్నాము. అంటే ఈ సంవత్సరం ఫోర్త్ ఫారమ్, నెక్స్ట్ ఇయర్ ఫిఫ్త్ ఫారమ్, తర్వాతి సంవత్సరం యస్ యస్ యల్.సి. ఇస్తున్నాము. దానికి కారణం ఏమంటే—ఆ స్కూల్‌లో చదివిన పిల్లలే ఆ పై క్లాసులోకి రావాలనేది ముఖ్యమైన ఉద్దేశము. ఇతర స్కూల్స్ స్ట్రెంగ్త్ తీసుకువచ్చి ఇక్కడ పెడితే, ఆ స్కూల్స్ పడిపోతాయి గనుక, ఆ పనిచేయటం మంచిది కాదనే ఉద్దేశంతో రెండేసి క్లాసులు ఒక సంవత్సరం ఇవ్వటంలేదు. కాని ఆ స్కూల్ వారు గవర్న మెంట్ పర్మిషన్ లేకుండానే రెండు సంవత్సరాలకు ఏర్పాటు చేయవలసిన క్లాసులు ఒకసారే ఓపెన్ చేశారు. వారికి గవర్నమెంట్ ఒకటి ఉన్నట్లు లెక్క లేదు. డి. పి. ఐ ఉన్నట్లు కన్‌సిడరేషన్ లేదు ఓపెన్ చేసిన తరువాత వారు నా దగ్గరకు వచ్చారు. నేను పర్మిషన్ యివ్వలేదు. "అది న్యాయం కాదు, ఒక స్కూల్ ఆ విధంగా రూల్సు లెక్కచేయకపోతే, ఇక ప్రభుత్వ ఎడ్మిని స్ట్రేషన్ ఎక్కడుంటుంది" అని అడిగితే—తరువాత కూర్మయ్యగారు వచ్చి "అది హరిజనుల స్కూలు; గరల్స్ స్కూలు; ఏదోవిధంగా జరిగిపోయింది; అక్కడ విద్యార్థినులను చేర్చుకొన్నారు; మీరు కొంత ఎగ్జంప్ట్ చేయండి" అంటే నేను పర్మిషన్ అయితే ఇచ్చానుగాని, టీచింగ్ గ్రాంట్ మాత్రం రెండు సంవత్సర ములు ఇవ్వటం ధర్మం కాదని ఇవ్వకుండాపోయాము: వారికి టీచింగ్ గ్రాంట్ ఇస్తే, ప్రతి స్కూల్ వారు అలాగే చేస్తారు. ఇక రూల్సు ఉండవు: రూల్సుయొక్క విలువ ఉండదు. టీచింగ్ గ్రాంట్ ఇవ్వము అనే కండిషన్స్ తోనే దానికి పర్మిషన్ ఇచ్చాము.

అంతేకాని దానికి ప్రత్యేకంగా discrimination ఏమి చేయలేదు. Rules పాటించాలనే అభిప్రాయంతో వారికి చెప్పాము Permission ఇచ్చి నప్పటికీ కూడ ఆ condition తోటే permission యిచ్చాము అనికూడ మనవి చేస్తున్నాను. ఏమైనప్పటికీ girls schools కు, Harijan schools కు కొంచెం ఉదారంగానే ఉన్నాం. జాగ్రత్తగానే ఉన్నాం. ఇలాంటి mistakes ఉన్నప్పటికీ పరిచేశావు D. P. I. ని కూడ లెక్కచేయకుండా చేసే పద్ధతి

మంచిదికాదని మాత్రం మనవిచేస్తున్నాను. పాఠ్యపుస్తకాలు చౌక చేయాలని సీతాకుమారిగారు చెప్పారు. ఆ పుస్తకం యింత లావు ఉన్నది ఈ పుస్తకం లావు ఉన్నదని గాకుండా కాగితంగాని printing గాని, material మొదలైనవాటి విషయంలో ఇతర publishers వేసే పుస్తకాలతో పోల్చిచూడాలి. ఆ పుస్తకాలతో పోల్చిచూస్తే న్యాయమైన ధరకే పెట్టాము ఎక్కువలాభం కూడ వేయలేదు. బిడ్డలకు మంచి చదువు రావాలనే అభిప్రాయముతో చేశాము అని కూడ నేను చెపుతున్నాను. Sales tax on text books తీసివేయమని కోరారు. మేముకూడ దానికి ప్రయత్నం చేస్తున్నాము. అర్థికశాఖ సహాయం చేస్తే దానిని తీసివేయడానికి అవకాశం ఉన్నది

Basic Schools విషయము చాలమంది మిత్రులు చెప్పారు Basic Schools లో సరైన పద్ధతులులేవు, జాగ్రత్తగా జరగాలి అన్నారు. గోపాలరావు ఎక్బోటేగారి ఆధిపత్యాన గౌరవ సభ్యులను రెండు సభలలోనుంచి తీసి కమిటీ వేసిన సంగతి అందరికీ తెలుసు. ఈనెల ఆఖరులోపుగా ఆ కమిటీ రిపోర్టు వస్తుందని వారు చెప్పారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత దానిలోఉన్న సంగతులు ఎంతవరకు ఆచరణ యోగ్యంగా ఉంటాయో పరిశీలన చేయాలి. State లో Basic education ను ఉన్నత స్థాయిలోకి తేవాలనే ఆశయం ఉన్నది. నిన్న రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ ఒక charge చేశారు నామీద. వారి speech అంతాచూస్తే ఒక్కటే charge నామీద కన్పించింది. ప్రభుత్వము discriminate చేశారు ప్రతిపక్షాలలోనుంచి మెంబర్లను వేయలేదు అని చెప్పారు. ఒక రహస్యం నేను చెప్పక తప్పదు. ప్రతిపక్షంలో నుంచి వేయాలనే సుందరయ్యగారిని, వారి సీటుదగ్గరకు వెళ్ళి స్వయంగా నేను కోరినాను "మీరు ఉండండి ఈ కమిటీలో, ఏక్బోటేగారు, అనుభవీయులు వారు కమిటీ అధ్యక్షులుగా ఉండగా తమరు ఉంటే బాగుంటుంది అని నేను కోరినప్పుడు సుందరయ్యగారే రామకృష్ణయ్యగారి పేరు చెప్పారు. అందుచేతనే వారిని వేశాము. గోపాలకృష్ణయ్యగారు ఉన్నారు, పురుషోత్తంగారు ఉన్నారు అనుభజ్ఞులను ఉపాధ్యాయులను వేశాము. అందుచేత discrimination చేసివేశాము అని అనుకోవద్దు. నాకు ఎప్పుడూ ఆ పద్ధతిలో పోవాలనే అభిప్రాయంలేదు. ఆ విషయంలో అనుమానించనక్కరలేదు.

శ్రీ జి. యల్లమందారెడ్డి: ఆ ఒక్కవిషయం మాత్రం తప్పనిసరిగా అంగీకరిస్తున్నాము.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : I am grateful to the Hon. Deputy Leader of the Opposition. శ్రీ రామాచార్లుగారు లిపి సంస్కర

రణ కమిటీ report వచ్చినదని చెప్పారు. వారు చెప్పిన ఇన్ ఫర్ మేషనే ఇంత వరకు నా చేతికి ఏమి రాలేదు కనుక్కుంటే Department వారు ఈమధ్యనే వచ్చింది, పరిశీలిస్తున్నాం అని చెప్పారు అది public opinion కు తప్పకుండా వెళ్ళాలి. అది చాల పెద్దసమస్య అంత సులువుగా నేనొక decision తీసుకుని చెయ్యడానికి సాధ్యమయ్యే విషయంకాదు. Public opinion కు పంపించిన తరువాత సభవారందరు కూడ యోచనచేస్తారు, Library Act చేసినా కమిటీస్ ఏర్పరచలేదు అన్నారు అందులో ఒక defect వచ్చినది కొన్ని clauses amend చేయాల్సివస్తున్నాయి As early as possible amend చేసి సంపూర్ణంగా ఉపయోగపడేటట్లు చేస్తామని మనవిచేస్తున్నాను. శ్రీ రామ కృష్ణరాజుగారు బీదవాళ్ళకే గాక అందరికీ loans యివ్వాలని చెప్పారు

శ్రీ ఆర్. బి రామకృష్ణరాజు: College లలో బీదవాళ్ళకు మరల examination పెట్టి merit మీద యివ్వకుండా బీదవాళ్ళందరికీ యివ్వవలెనని చెప్పాను

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఇక్కడ ఒక చిక్కు ఉన్నది Merit కలిగినవాళ్ళకు, బీదవాళ్ళందరికీ, other than backward communities, scholarships యివ్వడంకోసం 5 లక్షలు ప్రత్యేకంగా ఉన్నది అది కాకుండా merit లేకున్నప్పటికీ బీదవాళ్ళుగా ఉన్నప్పుడు, వారికి loan యివ్వాలనే అభిప్రాయంతో 3 లక్షలు కేటాయించాము ప్రస్తుతం ఈ సంవత్సరం చూచి యింకా ఎక్కువ కావాలంటే వచ్చే సంవత్సరం ఆలోచన చేద్దాము ప్రస్తుతానికి మూడు లక్షలు మాత్రమే ఉన్నది. అవసరాన్ని బట్టి తప్పకుండా ఎక్కువ చేసుకుందాము

శ్రీ ఆర్. బి రామకృష్ణరాజు · ఈ 3 లక్షలు బీదవాళ్లకు యిచ్చేటప్పుడు, 10 మంది ఉంటే examination పెట్టి అందులో నలుగురికో అయిదుగురికో యిస్తున్నారు Poverty ని బట్టి కొంచెం ఎక్కువ యిస్తే యివ్వవచ్చు Technical side పోయే బీదవాళ్ళు చాల కొద్దిమందే ఉంటారు అందుచేత ఉన్న బీదవాళ్ళందరికి యిచ్చే ప్రయత్నంచేస్తే బాగుంటుంది

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఏవిధంగా test చేయాలి ? పిండి యింత ఉన్నది రొట్టె ఇంతకావాలి, ఎలా సాధ్యం అవుతుంది మూడులక్షలు ఉన్నది బీదవిద్యార్థులు ఎక్కువమంది ఉన్నారు, అందరికీ రావాలంటే రాదు ఏదైనాచేస్తే విద్యామంత్రి వాళ్ళ పార్టీవాళ్ళకు యిచ్చుకున్నాడు అంటా రేమోనని తా భయం అందుకోసం examination పెట్టి అందులో ఎవరు

stand అయితే వారికి యివ్వాలనే అభిప్రాయంతో నేను చెప్పాను చివరికి ప్రతిపక్ష ఉపనాయకుల ఉపన్యాసంలోకి వస్తున్నాను

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు . ఇందులో 'Pension to teachers in non Government Schools' అని ఉన్నది. Elementary Schools గవర్నమెంటు తీసుకుని సమితులకు యిచ్చారుగదా ? అవి గవర్నమెంటుస్కూల్సు లెక్కలోకి వస్తాయా, non-government schools లెక్కలోకి వస్తాయా ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు . నేను యిదమిద్ధమని చెప్పలేను. పరిశీలన చేస్తాను. I must plead my ignorance about it. Department లో కనుక్కొని చెప్పడం సరిగ్గా ఉంటుందిగాని ఏదైన commit అయితే యిబ్బంది అవుతుంది. కనుక్కొని తరువాత చెపుతాను ప్రతిపక్ష ఉపనాయకులు University Grants Commission matching grant కు condition పెట్టడం బాగాలేదు అన్నారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను. కాని వారు ఏమిలేకుండా ఆ matching grant యివ్వడంలేదు 'Grants to Andhra University and Sri Venkateswara University' హెచ్చించాలని చెప్పారు అందులో ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీకి అదే ఆశయంతోనే హెచ్చుగా యివ్వాలనే ప్రయత్నం చేస్తున్నాము ఆంధ్ర యూనివర్శిటీ చాల develop అవుతోంది ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు ఎక్కువ కళాశాలలను నిర్వహించాలి. అందుచేత 20 లక్షలు వారికి యిచ్చి, అందులో సగం 10 లక్షలు ఈ రెండు యూనివర్శిటీలకు యిస్తున్నాం. ఉన్నదానిలో అంతకంటె ఎక్కువ ఊపిరి పోసుకోవడం సాధ్యంకాదు. అంతవరకే యిప్పుడు చేయగలిగాము. ముందు యింకా ఎక్కువధనం ఉంటే తప్పకుండా చూద్దాం గౌరవ ప్రతిపక్ష ఉపనాయకులు రంగుఅద్దాలు వేసుకొనే చూశారు కొన్ని విషయాలలో. న్యాయంగా మాట్లాడలేదు అని నేను అనుకున్నాను. ముఖ్యంగా రెండు విషయాలు చెప్పారు. Academies form చేశారు. డబ్బు యిచ్చారు బాగానే ఉన్నది కాని academies form చేయడంలో పక్షపాతంగా చేశారు అన్నారు, నేను మళ్ళీ చెపుతున్నాను పక్షపాతం ఏమీలేకుండా తానుపెట్టి ఎంతవరకు న్యాయం ఉన్నదో చూసే వేశాను. మూడు సంవత్సరాలు వెనక్కు వెళ్ళండి. ఆ వేళ form చేసిన academy లో వారు చెప్పిన పేరు శ్రీశ్రీ ని వేశాను. అప్పుడు నా చేతిలో 60 మందిని nominate చేసే అధికారం ఉన్నది. ఇప్పుడు అంతమందిని nominate చేయడానికి నాకు అధికారంలేదు. 25 మందినే చేయడానికి అవకాశం ఉన్నది. తక్కినవాళ్లు elections లోనో, ex-officioes గానో ఉన్నారు. Election లో వచ్చినవారు పోగా మిగిలినవి. ఈ ఉన్న

talent లో వేయాల్సి వచ్చినది. ఉన్న talent లో వేయడంలో కూడ కొన్ని నిబంధనలు వచ్చినాయి Three areas ఉన్నాయి. రాయలసీమ ఏరియా, అంధ్ర ఏరియా, తెలంగాణా ఏరియా, ఈ మూడు ఏరియాలలో age groupes ఉన్నాయి వృద్ధులు, మధ్యవయస్సువారు, యువకులు ఈ మూడు రకాలలో యిప్పుడు నేను వేసినవారిలో ఎవరిని తీసివేయమంటారు అని అడుగుతున్నాను. తీయడానికి సాధ్యంకాలేదు. అందులో వేసినవాళ్లే ఘనులని అనుకోవద్దు నేను యిదివరకే academy form చేసినప్పుడే చెప్పాను. 60 మందినే వేయగలుగుతున్నాము. దేశంలో 6000 పైచిల్లర సమర్థులు ఉన్నారు అంతమందిని వేయడానికి సాధ్యం కావడంలేదు. అందులో వేయనంత మాత్రాన వారి ఘనత పోలేదనికూడ మనవిచేశాను నేను వేసేముందు యిదివరకు అధ్యక్షులుగా ఉండి తరువాతకూడ అధ్యక్షులుగా elect అయినటువంటి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారిని consult చేసేవేశాను. ఆయన ఒకమాట మాత్రం చెప్పారు. ఒక్క meeting కు 'శ్రీశ్రీ' కూడ attend కాలేదు. ఇటువంటివారు యింకా కొంతమంది ఉన్నారు వారిని వేసినందువల్ల ఘనత పెరగదు అంతకంటె ఉత్సాహవంతులు ఎవరైనా వచ్చి యిందులో పనిచేసేవారు ఉంటే వారినివేస్తే మంచిది అని వారు ఉత్తరం వ్రాశారు. వారు చెప్పిన సలహానుబట్టే attend అవక, activity లేకుండా ఉన్నప్పుడు ఏమిలాభం అని నేను వారిని తీసివేశాను. మొట్టమొదట form చేసిన సంగీత నాటక అకాడమీ చూసుకోండి అందులో ఎంతోమందిని వెండితెరలో ప్రఖ్యాతి పొందిన వారిని వేశాను. ఒక్కరు కూడ ఒక్కసారి కూడ రాలేదని రామకృష్ణగారు complaint చేశారు. కన్నాంబగారు, నాగయ్యగారు, నాగేశ్వరరావుగారు అందులో పేరు సంపాదించుకొని కళాకారులుగా ఉన్నవారిని వేశాము. ఒక్కరుకూడ ఒక్క meeting కు కూడ రావడంలేదు. వచ్చేవారిని, more active people ను వేస్తే బాగుంటుందని వారు చెప్పారు. మొదటిసారి 75 మందిని వేశాము. రెండవసారి వేసినప్పుడు అంతమందిని వేయడానికి సాధ్యం కాలేదు. నా చేతిలో ఉన్నదల్లా ముప్పయ్యో ఎంతో వీరిని వేసినప్పుడు ఈ areas ను, groups ను దృష్టిలో ఉంచుకొని వేశాము. ఎన్నో కళలు ఉన్నాయి. మృదంగం, వీణ, వయోలిన్, గాత్రం, హిందుస్థానీ మ్యూజిక్, నృత్యం, నాటకకళ ఎన్నో ఉన్నాయి. నాటకకళలో పెద్ద పెద్దలనే వేయడానికి సాధ్యం కాలేదు. అద్దంకి శ్రీరామమూర్తిగారిని omit చేయాల్సి వచ్చినది.

అదేవిధంగా కాకినాడ వాస్తవ్యులు శ్రీ గండికోట జోగినాథంగారిని కూడ ఒమిట్‌చేయవలసివచ్చింది. వారు సుప్రసిద్ధులు. కాని ఏమిచేయమంటారు?

అలా ఒమిట్ చేసినందు వలన వారిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని గాని, వారి ప్రతిభ తక్కువచేయడంగాని కాదు. అంతకంటే ఎక్కువమందిని అందులో నియమించడం సాధ్యంకాలేదు అని మనవి చేస్తున్నాను.

తరువాత ఇంజనీరింగ్ కళాశాలల విషయం వుంది. ఒక బోర్డు ద్వారా తీసుకుంటున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కేవలం పరీక్షలలో వచ్చిన మార్కులు గాకుండా పైన కూడ కలుపుతున్నారు అని చెప్పారు ఈ విషయమునకు సంబంధించి నేను యిదివరకు ఒక ప్రశ్నకు సమాధానముగా చెప్పాను. అక్కడ న్యాయం జరగాలి ; సాంఘిక న్యాయం కూడ జరగాలి. ఒక్కొక్క ప్రాంతములో కేవలం మార్కులు ఎక్కువగా వచ్చినవారు ఎక్కువమంది వుండవచ్చును వెనుకబడిన ప్రాంతములలో ఎక్కువ మార్కులు వచ్చినవారు వుండకపోవచ్చును. ఈ విషయమును కూడ సభ్యులు గమనించాలి శ్రీకాకుళంలో ఏ చిన్నవృత్తియో, లేక కంసాలిపనో చేసుకుంటున్న అతని కుర్రవానికి 75 మార్కులు వచ్చి, కాకినాడలో ఒక డాక్టర్ కుమారునికికూడ 75 మార్కులు వచ్చినప్పుడు ఏవరికి యిందులో న్యాయంజరగవలసి వుంటుంది ? అంతేగాక, ఎక్స్ట్రాకరిక్యులర్ యాక్టివిటీస్ కూడ వున్నాయి యన్. సి. సి. లో ఢిల్లీకి వెళ్లి పతకాలు తెచ్చుకున్న బిడ్డలు వున్నారు మనకు. అటువంటివారి విషయములో కేవలం పరీక్షలలో వచ్చిన మార్కులే చూసి యివ్వడం సాధ్యంకాదు. అంతేగాక, కొన్నిజిల్లాలు ఎంతో డెవలప్ అయినవి వున్నాయి. కొన్ని యింకా ఎంతో వెనుకబడినవి వున్నాయి ఆ విషయం కూడా మనం గమనించాలి. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు యీ జిల్లాలను శ్రీకాకుళం మొదలగు జిల్లాలతో పోల్చి, అక్కడకూడ ఆవిధంగా చేయాలనడం సాధ్యంకాదు. అన్ని ప్రాంతములలో వారికి న్యాయం జరుగవలయుననెడి వుద్దేశంతో యీ విధంగా చేస్తున్నాం గాని, పైన వున్నవారిని క్రిందికి తీసుకురావడం, అసలు మార్కులు రానివారికి యివ్వడం యిటువంటివి జరగడం లేదని మరొకసారి నేను చెబుతున్నాను.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయములో పి. యు. సి క్లాసులకు పరీక్షలు ముందుగా పెట్టారు అన్నారు. ఇది కేవలం విశ్వవిద్యాలయంవారు నిర్ణయించే విషయం. ప్రభుత్వం ఏమైనా వ్రాసినప్పటికి, మీరు జోక్యం కలుగజేసుకుంటున్నారు అటానమీలో అంటారు కాబట్టి, దీనిని గూర్చి ఏమీ చేయడం సాధ్యం కాదు, ఎటొచ్చీ సభయొక్క అభిప్రాయాన్ని వైస్ ఛాన్సిలర్ గారికి నేను చెప్పగలను గాని దీనిలో జోక్యం కలుగజేసుకునే స్థితిలో లేమని మాత్రము మనవిచేస్తున్నాను. సభ్యులు వెలిబుచ్చిన అనుమానముల నన్నింటిని తీర్చాలనే

నేను యిప్పుడు ఖావిస్తున్నాను. విద్యాస్థాయిని పెంచడానికి, ఎక్కువమందికి విద్యను యివ్వడానికి యీ నాడు ప్రభుత్వము యీ ధనాన్ని వినియోగిస్తుం దని నేను తమకు మనవిజేస్తున్నాను ఈ సమయములో గౌరవ సభ్యులుచేసిన సూచనలన్నీ మనసులో వుంచుకోబడతాయి. వాటిని దృష్టిలో వుంచుకునే విద్యాస్థాయికి కృషిచేస్తామని మనవిజేస్తు న్నాను. కనుక గౌరవ సభ్యులు, నా యీ సమాధానమును పురస్కరించుకుని, తమతమ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసి, దీనిని ఏకగ్రీవంగా పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ బి. అప్పారావు : అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయానికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను పాఠ్య పుస్తకాలు సక్రమంగా, సకాలములో అందడం లేదు దానిని గూర్చి చెప్పాలి.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అర్థికశాఖా మాత్యులు బడ్జెట్ ప్రసంగములో యీ విషయమును గూర్చి ప్రస్తావించియున్నారు గాబట్టి నేను ప్రత్యేకంగా చెప్పలేదు. ఇప్పటివరకు కొంతమందిని సెలెక్టుచేసి, వారిద్వారా డిస్ట్రిబ్యూట్ చేయిస్తున్నాం. ఇప్పుడు పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు వచ్చాయి కాబట్టి, వాటిద్వారా పంపకం జరిగితే న్యాయంగా, చక్కగా జరుగు తుందేమోననే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది ఆ విధంగా పంపకం జరగ డానికి మేము ప్రయత్నిస్తున్నాం వచ్చే సంవత్సరంనుండి చక్కగా, సక్రమంగా, సకాలంలో యీ పని జరుగుతుందని మనవిజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : మంత్రిగారు వేతనములగూర్చి ఆలోచిస్తాం అన్నారు సంతోషం. దానితోపాటు 130-190-81-180, 154-275 స్కేల్సులో నున్న హాయ్యర్ గ్రేడ్ టీచర్సుకు 25 శాతము మాత్రమే యీ పే కమిటీ రిపోర్టువలన ఉపయోగం కలుగుతుంది, మిగతా 75 శాతమునకు ఉపయోగం జరుగదు. దీనినిగూర్చి చాలమంది సభ్యులు మాట్లాడడం కూడ జరిగింది

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : పరిశీలన చేయిస్తాను. ఉపాధ్యా యులు సంతృప్తిగా వుండాలనేదే మా లక్ష్యం. అందరికీ న్యాయం కలుగజేయ వలయునన్నదే మా ప్రభుత్వం పరమలక్ష్యం.

శ్రీ వి. కూర్మయ్య : 1956 తరువాత హైస్కూల్సు, మిడిల్‌స్కూల్సుగా చేయబడినవాటిలో ఓల్డు స్కూలుకు, న్యూ స్కూల్సుకు కాంపెన్‌సేషన్ యివ్వడంలో వ్యత్యాసం వుంటున్నది. దానిని గూర్చి ఆలోచిస్తారా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : డైరెక్టర్‌తో చెప్పి ఎక్కడైనా అన్యాయం జరిగితే అక్కడ తప్పక న్యాయం జరిగేట్లు చూస్తాం.

Temporary Chairman The question is:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs 100

For not supplying mid-day meals in the Schools in non-block areas though they consist of poor children.

To reduce the allotment of Rs 17,43,08,000 for Education by Rs. 100

For not giving grants for buldings in Secondary Schools.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not supplying Text books to elementary schools even after 3 or 4 months of the opening of the schools,

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For the inefficiency of the Government in handling the printing of text books and in not abandoning of nationalisation of text books.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not introducing agriculture as a subject in the Elementary Schools and High Schools in the State.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not allowing graduates to appear for M. A. examinations privately.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not having a separate course for marketing to train marketing officers to be efficient to regularise markets and to introduce new methods in the market administration.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For paying lip sympathy towards basic Education.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not opening a College at Chittoor.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not starting a Polytechnic at Chittoor.

The motions were negatived.

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

రాష్ట్రములో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలోను విశ్వవిద్యాలయాల లోను పనిచేయు ఉపాధ్యాయులందరికి న్యాయమైన వేతనాలు యింతవరకు యివ్వనందుకుగాను.

The motion was negatived.

Sri G. Yellamanda Reddi demanded a poll and the House divided then:

Ayes: 19 Noes: 98

The motion was negatived.

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

నెల్లూరులో ఒక బాలిక కళాశాలను నెలకొల్పమని కోరుటకు

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Re. 1

To express that the Jogipet Middle-cum-High School is being run in primary type building at Andhole Taluq, Medak District.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For the failure of Government in providing buildings to Primary Schools in Andhole Taluq, Medak District.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by　　Re. 1

For the failure of Government in not increasing the salaries of sweepers of Primary schools.

The motions were negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by　　Rs 100

To impress upon the Government to sanction the Housing Scheme specially for low paid Teachers.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by　　Rs 100

To discuss the failure of the Government to extend cheap education facilities.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by　　Rs. 100

To discuss the attitude of the Government towards linguistic minorities.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by　　Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా ఉడ్ హావుస్ పేటలో పారశాల నెల కొల్పుటలో జాప్యము జరుగుచున్నందులకు.

The motions were negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by　　Rs. 100

ప్రయివేటు గ్రంథాలయములకు గ్రాంట్లు తగినంత ప్రత్యేకించకపోవుటను గురించి.

The motion was negatived.

Sri N. Venkayya demanded a poll and the House divided then :

Ayes: 18　　Noes: 100

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయుల వేతనములు తగినంత పెంచనందుకు.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ప్రాథమిక పాఠశాలల బాలికల విద్యాభివృద్ధికి తగిన చర్యలు తీసుకొనకపోవుట గురించి

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

రీజనల్ ఆఫీసులు అనవసరమని గుర్తించకపోవుట గురించి.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

దినదినము విద్యాశాఖలో పెరిగిపోవుచున్న దుబారా వ్యయములు గురించి.

The motions were negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

రాష్ట్రములో విద్యాస్థాయి పడిపోతున్నందుకూ, ఎస్. ఎస్. ఎల్. సి. లో ఎక్కువ శాతము తప్పిపోకుండావుండే మార్గాలను అమలు జరుపలేక పోయినందులకు

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

గ్రామాలలో పాఠశాల భవనాలు, మరియు విద్యార్థులు కూర్చొనుటకు కనీసం మేజాలు కాకపోయినా, చాపలైన లేనందున, వర్షాకాలమందు కొన్ని స్కూళ్ళ పైకప్పులు సరిగాలేని కారణాన మూతబడుచున్నప్పటికి శ్రద్ధ తీసుకోనందున.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

సూర్యాపేటలోని జె. బి ఎస్ భవనము గోడలు నలువైపుల బీటలు కారి ప్రమాదస్థితిలో ఉన్నవని తెలిసిగూడా ప్రభుత్వముగాని, అక్కడ మునిసిపాలిటీ గాని బాగుచేయ బూనుకోనందున

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

స్కూళ్ళలోని టీచర్లను రాజకీయకక్షులతో అధికారులు, లేక పాలకవర్గము తమ యిష్టమువచ్చినట్లు మార్చుటవలన టీచర్లేగాకుండా, విద్యార్థులు గూడ తమ విద్యకు భంగము కలుగుచూ యిబ్బంది పడుచున్నా దీనిని గుర్తించనందున

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

స్కూళ్ళలో టీచర్లకు యివ్వవలసిన జీతాలు అవి తక్కువే అయినా సకాలంలో యివ్వకుండా రెండు, మూడు నెలలవరకు గూడా అందకపోయి అప్పులవారిచే బాధపడలేక, ఆ పనులచుట్టు తిరగలేక స్కూళ్ళకే వెళ్ళలేనిస్థితి వచ్చినందున

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

స్కూలులో అన్ని తరగతులకు వాటి విద్యార్థులకు బోధించుటలో ఏలాంటి అర్హతలు లేనటువంటి కొంతమంది టీచర్లను అప్పాయింటు చేస్తూ తమ ప్రయోజనాలను నెరవేర్చుకొంటున్నా పాలకవర్గ స్వభావంవలన విద్యాభివృద్ధి దినదినం క్షీణించుచున్నందున.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

సూర్యాపేట తాలూకాలో స్కూళ్ళలో చదువుకొను హరిజన వెనుకబడిన కులాల విద్యార్థులకిచ్చేస్కాలర్ షిప్ ఫారాలను సకాలంలో అందించినందున కొందరికి స్కాలర్ షిప్పులే దొరకనందున.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

పరీక్షాసమయాలలో ప్రశ్నపత్రాలను సకాలంలో అందించుటగాని, విద్యార్థులు చదువనట్టి సబ్జెక్టులను ఆ సబ్జెక్టులను బోధించగల అర్హత క్లాసు టీచర్లకు లేకపోవటంవల్ల పరీక్షలలో ఎక్కువమంది విద్యార్థులు పాస్ కానందున,

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

పరీక్షాసమయంలో ప్రశ్నపత్రాలను సకాలంలో అందించుటగాని, విద్యార్థులు చదువవలసిన సబ్జెక్టులను బోధించగల అర్హత క్లాసుటీచర్లకు లేక పోవటంవల్ల పరీక్షల్లో ఎక్కువమంది విద్యార్థులు పాస్ కానందున.

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

To impress upon the Government to allot more grants to the pre-primary education.

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

To impress upon the Government to start the Guntur University and to start post-graduate courses at Guntur.

The motion was negatived

Sri Vavilala Gopalakrishnayya : I press for a division, Sir.

The House divided.

Ayes : 18 Noes : 104

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs 100

To impress upon the Government to start Rural University atonce.

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

తెలంగాణా ఉపాధ్యాయులకు పే కమిటీ నిర్ణయించిన స్కేళ్ళను అందరికీ వర్తింపచేయుటలో ప్రభుత్వం జాగు చేస్తున్నందులకు

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా గిరిదేవిపేట గ్రామంలో హైస్కూలు నిర్మించి అచ్చటి విద్యార్థులకు విద్యను నేర్పించలేక పోయినందుకు

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ఖమ్మంజిల్లా వెంకటాపురం తాలూకాలో రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో నిర్మించిన పక్కా స్కూలు బిల్డింగులు 1. లింగాపురం 2 ప్రగళ్ళపల్లి 3 జగన్నాథపురం కాలనీ 4 గుమ్మడిదొడ్డి 5 చంద్రుపట్ల గ్రామాలలోనివి శిథిలమైనందుకు

To reduce the allotment of Rs 17,43,08,000 for Education by Rs 100

ఖమ్మంజిల్లా వెంకటాపురం, తాలూకా చంద్రుపట్ల గ్రామంలో హాయ్యరు ఎలిమెంటరీ స్కూలు నిర్మించనందుకు

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా చట్టి గ్రామంలో హాయ్యరు ఎలిమెంటరీ స్కూలు నిర్మించనందుకు

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ఉపాధ్యాయుల రిటైరింగ్ ఏజి లిమిట్ 60 సంవత్సరాలుగా యేర్పాటు చేయమని కోరుటకు

Motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

1. నిజామాబాదు జిల్లాలోని చిన్నూరు బేసిక్ ట్రైనింగు సెంటరు నడుపుటలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని చర్చించుటకు గాను.

2. నిజామాబాదు జిల్లాలోని చిన్నూరు బేసిక్ ట్రైనింగు కేంద్రములో ఉన్న అధ్యాపకులున్న మిలిటరీ క్వార్టర్సు నివాస యోగ్యంగా లేనప్పటికి రెంటు వసూలుచేయు పద్ధతిని చర్చించుటకు గాను

To reduce the allotment of Rs. 17,43 08,000 for Education by Rs. 100

తెలంగాణా అధ్యాపకుల వేతనముల సమస్యను పరిష్కరించుటలో విఫలత జెందినందులకు చర్చించుటకు గాను

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

మల్టిపర్పస్ హైస్కూళ్ళ విద్యార్థులకు పెంచబడిన ఫీజు కారణంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్య నభ్యసించజాలక పోవటంను గురించి చర్చించుటకు గాను

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

నల్లగొండ జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాల, ఇంజనీరింగు కళాశాలలు తెరవక పోవడంవల్ల కలుగుతున్న విద్యార్థుల యిబ్బందులు చర్చించుటకుగాను

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

సూర్యాపేట, భువనగిరి, మిర్యాలగూడెం తాలూకా కేంద్రాల్లోపాలిటెక్నిక్ కాలేజీలు, లేక వ్యవసాయ కాలేజీయైనా తెరువక పోవటంను గురించి చర్చించుటకు గాను

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

మల్టిపర్పస్ హైస్కూల్సు నడిపించుటలో జరుగుతున్న నిర్లక్ష్య వైఖరిని చర్చించుటకు గాను

The motions were negatived

Temporary Chairman . The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 17,43,08,000 under Demand No. XVII — Education."

The motion was adopted and the grant made.

DEMAND No. XXIII — Co-operation - Rs. 1,84,78,800

**The Minister for Co-operation and Endowments (Sri K. Chandramouli) :* Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,84,78,800 under Demand No. XXIII — Co-operation "

Temporary Chairman : Motion moved.

శ్రీ కె. చంద్రమౌళి : అధ్యక్షా, ఈ కో-ఆపరేటివ్ డిమాండు క్రింద ప్రభుత్వానికి రూ 1,84,78,800 శాంతును చేయవలెనని యీ సభవారిని కోరుతూ నేను యీ డిమాండును move చేస్తున్నాను. నా ఉపన్యాసమును తెలుగులోను, ఇంగ్లీషులోను కూడా గౌరవ సభ్యులకు present చేశాను ఇంకా నేనిప్పుడు ఏదైనా చెప్పాలని గౌరవ సభ్యులు కోరితే చెబుతాను లేకుండా, చివర సమాధానం చెప్పమంటే చెబుతాను

మిస్టర్ చైర్మన్ (శ్రీ పి. నరసింగరావు) . ఇప్పుడు ఉపన్యాసం అక్కర లేదు

Sri G. Yellamanda Reddy. Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

రాజకీయ పక్షపాతంతోను, ముఠా పక్షపాతంతోను సక్రమంగా ఎన్నుకొనబడిన కో-ఆపరేటివ్ సంస్థలను రద్దుచేయుచున్న ప్రభుత్వ నిరంకుశ విధానమును విమర్శించుటకు కొత్త సహకారసంస్థలను నిర్మించుటలోనూ, డైరెక్టర్లను నియమించుటలోను అనుసరించుచున్న పక్షపాతమునకుగాను

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

ప్రతిపక్షం చేతిలోనున్న సెంట్రల్ బ్యాంకును అన్యాయంగా రద్దుచేసి

నందుకూ, భద్రాచలం రూరల్ బ్యాంకుకు కారణం లేకుండానే సంజాయిషీ నోటీసు యిచ్చినందుకు.

Temporary Chairman: Motions moved.

Sri S. Vemayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా సాగాయగుంట ఎఫ్. ఎల్. సి. సొసైటీ రిజిష్టరు చేయుటలో ఆలస్యము జరుగుచున్నందుకు

Temporary Chairman : Motion moved.

Sri Besetti Appa Rao : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

To criticise the Ministers for interfering in the administration of Co-operative Institutions.

Temporary Chairman : Motion moved.

Sri S. Vēmayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరుజిల్లా, సూళ్ళూరుపేట తాలూకా వాటంచేరు మజరా, దేవుని కండ్రిక సర్వే నెంబరు 11 లో 250 ఎకరములు అస్వాధీన భూమిని ఆ గ్రామం లోని ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీకి స్వాధీనపరచకుండ మదరాసు రాష్ట్రములో నివసించుచున్న కొంతమంది ధనవంతులకు మదరాసు మిల్కు సప్లయి అను పేరుతో వున్నదానికి అనుకూలంగావున్న యీ ప్రభుత్వవిధానము చర్చించుటకు మదరాసువారికి అనుకూలంగా స్టే ఆర్డరు యిచ్చినందుకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

లేబరు కంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు సెంట్రల్ వర్క్సు విరివిగా లోను యివ్వకుండా వుంటే గవర్నమెంటు పట్టించుకొనకపోవు చున్నందుకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా వల్లూరు మజరా బండ్లపాలెము హరిజన కో-ఆపరేటివ్ సొసైటీకి చేపలు పట్టుకొనుటకు హక్కు యిచ్చి యుండగా మంత్రివర్యులు జోక్యము కలిగించుకొని స్టే ఆర్డరు యిచ్చినందుకు నిరసన తెలుపుటకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా సాగాయిగుంట గ్రామ ల్యాండు కాలనీ సొసైటీ రిజిస్ట్రేషన్‌లో జాప్యము జరుగుచున్నందులకుగాను

Temporary Chairman : Motions moved :

Sri Basava Maniah : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Re. 1

To express that the audit is not being done regularly in all Registered societies.

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Re. 1

To express that the private audit is a great loss for the societies because the charges are much.

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

To express that the subsidy is not being issued in time.

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

To express that audit reports are not being sent to the Societies.

Temporary Chairman: Motions moved.

Sri S Vemayya : I beg to move:

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

సహకార చట్టంలో ఉన్న అనేక లోపాలను సరిదిద్దుతూ చట్టం లేనందుకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరు జిల్లా కోవూరు వాస్తవ్యులు శ్రీ సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ధాన్యము లేక ధాన్యపు హామీపై అప్పుతీసుకొని సుమారు 3 సంవత్సరములైనా ఇంతవరకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొనక పక్షపాతవైఖరి నవలంబిస్తూన్నందుకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

నెల్లూరు జిల్లా, గూడూరు తాలూకా కోట రూరల్ బ్యాంకు ధాన్యము లేకనే ధాన్యము హామీపై అప్పులు తీసుకున్నట్లు స్టేటుబ్యాంకువారి విచారణపై చర్యలు తీసుకొననందులకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

వెంకటగిరికి రూరల్ బ్యాంకువారు ధాన్యపు కొట్లకు హద్దులు వగైరా అబద్దాలు, వ్రాసి, కొట్లుగూడ లేకుండా ధాన్యపు హామీపై అప్పులు తీసుకున్నట్లు స్టేటుబ్యాంకు ఆడిటరుగారి విచారణము రుజువైనప్పటికీ అందులకు బాధ్యులైన సిబ్బందిపైగాని సదరుబ్యాంకు పాలకవర్గముపైగాని ఎట్టి చర్యలు ఇంతవరకు తీసుకోనందులకు

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

తెలంగాణా ఆంధ్రప్రాంతాలకు ఒకే సహకారచట్టము అవడముతో యీ ప్రభుత్వము విఫలమైనందులకు

Temporary Chairman : Motions moved.

Sri P. Satyanarayana : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,84,78,800 for Co-operation by Rs. 100

For purposes of exposing nepotism rampent in the administration of the Department.

Temporary Chairman . Motion moved.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) : అధ్యక్షా, చేనేత పరిశ్రమకు సంబంధించిన Weavers' Co-operative Societies కూడ యీసహకారడిమాండుక్రింద కే వస్తాయి. మంత్రిగారు యిచ్చిన ప్రసంగంలో దీనికి వేరే ఏదో చెబుతామన్నారు.

మరి వారి ప్రసంగం మా ముందుకు రాలేదు రేపు వస్తుందా! లేక యీ వేళ పంచిపెట్టుతారా ?

శ్రీ కె. చంద్రమౌళి: సహకార విధానం అనేక శాఖలకు సంబంధించిన సహకారంగా ఉన్నది అందువల్ల దానికి సంబంధించిన డిమాండు మొత్తాన్ని యీ Head క్రింద ప్రజంటు చేశాము. ఆ తరువాత, మా అనుమతితో దీనికి సంబంధించిన మంత్రులు కూడ మాట్లాడితే నాకేమీ అభ్యంతరంలేదు లేకపోతే గౌరవ సభ్యులందరూ మాట్లాడిన తరువాత ఆ యా విషయాలకు సంబంధించిన information అంతా సేకరించి తగిన సమాధానం యిస్తాను.

శ్రీ ప్రగడ కోటయ్య: ఈ డిమాండుకు సంబంధించిన ప్రసంగం యిక్కడ చేయకపోయినా ఒక ప్రసంగం మాకు యిచ్చారు మేము దానిని చూచుకోడానికి అవకాశం ఉన్నది Handloom industry కి సంబంధించి కూడ Co-operative Demand లోనే ఉన్నది దానికి సంబంధించి యీ మంత్రిగారు ముందుగా ప్రసంగం యిస్తారా? ఇందులో ఏమీలేదు రెండింటిమీద చర్చ సాగుతుందా, లేకపోతే అది exclude చేసి చర్చ సాగుతుందా ?

శ్రీ కె. చంద్రమౌళి. ఇది మొత్తం డిమాండు దీని అంతటిమీదా చర్చ సాగాలి. Different Heads క్రింద ఎంతెంత ఉన్నదో చూపించాము. Demand మొత్తంమీద చర్చ సాగుతుంది దానికి సంబంధించిన సమాధానం చెప్పవలసివస్తే నేనుగానీ, నా సహచర మంత్రులుగాని దీనికి సంబంధించిన వారం—సమాధానం చెబుతాము.

టెంపొరరీ చైర్మన్: ఈ Demand లో ఆ subject కూడ include అయివున్నది. చర్చలు అయినతరువాత అవసరమైతే యితర మంత్రులచేతకూడ సమాధానం చెప్పించడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ప్రగడకోటయ్య: చర్చలు జరపడానికిముందు ప్రభుత్వం చెప్పదలచినది సభ్యులకు అందచేసినట్లయితే చదువుకొని, చెప్పడం బాగుగావుంటుంది. అంతేకాని ముందు చర్చిస్తే తరువాత చెబుతామంటే బాగుండదు అసలు వారు చెప్పాలికదా! లేకపోతే దానికిసంబంధించి చెప్పదలచుకోలేదు అని అయినా చెప్పాలి.

శ్రీ కె చంద్రమౌళి: చెప్పదలచలేదనేది ఏమీలేదు. ప్రతి అంశము గురించి వివరాలు ఒక ఉపన్యాసంలో చెప్పలేకపోవచ్చును. గౌరవసభ్యులు ఏ విషయాలనైనా raise చేస్తే వాటికి సంతృప్తికరమైన సమాధానం చెప్ప

ధానంలో మంత్రిగారు ఏమైనా చెప్పవచ్చు. అంతేకాని compel చేసే అవకాశం ఏమీ లేదు. ఇంతటితో ఈ విషయం వదలి, శంకరయ్యగారు చర్చను ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మంత్రిగారే వ్రాశారు— "చేనేత పరిశ్రమ అభివృద్ధి పథకములు లఘుపరిశ్రమల మంత్రిగారు వివరముగా తెలియజేసెదరు" అని అదికూడా ఇక్కడ ఉంచేనే complete అవుతుంది. లేకపోతే కాదు పైగా, ఆ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు కదా.

శ్రీ ప్రగడ కోటయ్య . సహకార మంత్రిగారి ప్రసంగంలోనే లఘుపరిశ్రమల మంత్రిగారు వివరిస్తారని ఉంది. ఆ ప్రసంగం ఏది అని అడుగుతున్నాము.

టెంపరరీ చైర్మెన్ నా అభిప్రాయం ఇదివరకే ఇచ్చాను.

*శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం - జనరల్) . అధ్యక్షా, సహకార వ్యవస్థను గురించి చర్చించేముందు గతంలో ఏమి లోపాలు జరిగాయో గుర్తించి ఇపుడు ఉంటున్న అసమర్థతను, పక్షపాత వైఖరిని మంత్రిగారు పరిశీలించి, వాటిని సరిదిద్దుకొనడానికి ముందుగానే ఒక విషయం విజ్ఞప్తి చేస్తున్నాను సహకార వ్యవస్థ అధ్వాన్నపరిస్థితికి పోతున్నది. సెంట్రలు బ్యాంకులకు సంబంధించి క్రొత్తగా కొన్ని pass చేసారు. రాష్ట్రం అంతాకూడా pass చేసి ఉండవచ్చును ఇందులో నామినేషన్ల పద్ధతి ప్రవేశపెడతారని తెలుస్తున్నది ఇది సరియైనపద్ధతి. కాని ఇపుడు ఉండే అక్రమ పరిపాలన ఎక్కువ అవడానికి ఎవరూ మాన్పలేని అవకాశం ఇస్తోందని సహకారు లందరూ విమర్శించారు క్రొత్తగా నామినేషన్ల పద్ధతి తీసుకురావడం అక్రమమైన విషయం చెప్పేకారణం ఏమిటంటే—వాటిల్లో చాలా షేర్లు తీసుకుంటున్నాము, వాటి రక్షణచేసుకోవలసిన అవసరం ఉండబట్టి నామినేషన్లు చేస్తున్నామని అంటున్నారు అయితే ప్రభుత్వ డిపార్టుమెంటు ఏమి చేస్తున్నట్లు ? వారు వ్రాస్తేనే లోన్సు శాన్‌క్షన్ అవుతున్నాయి. లోన్స్ శాన్‌క్షన్ చేసేటపుడు, వసూలు చేసేటపుడు—అన్ని విషయాలలోను అధికారాలున్న రిజిస్ట్రార్లు వుండగా షేర్లు కాపాడుకోడానికి నామినేషన్ల పద్ధతి ఉండాలనడం సమంజసముయిన విషయంకాదు. సంపూర్తిగాను సక్రమంగాను సహకార వ్యవస్థను నడిపించడానికి కావలసిన అధికారాలు తీసుకునికూడా, 10 వ. వంతు. భాగం ఉన్న ప్రభుత్వ షేర్లు కాపాడుకోడానికి నామినేషన్ల పద్ధతి ఉండాలనడం ఒక సాకు తప్ప ఎవరూ దానిని నమ్మడానికి వీలులేకుండా ఉంది. ముగ్గురు డైరెక్టర్లను నామినేట్ చేసినపుడు మిగతావారు ఎన్నికలో వచ్చినపుడు, ఆ ముగ్గురూ

ఎవరిని బలపరిస్తే అతడు ప్రసిడెంట్ అవుతాడు ప్రభుత్వ పేర్లు కాపాడుకోడానికి ఇతర మార్గాలు లేవా అని అడుగుతున్నాను ఒకవేళ, ఏమైనప్పటికీ నామినేషన్లు ఉండాలని ప్రభుత్వం భావించినట్లయితే అక్కడ ఎన్నికలలోను అప్పులకు సంబంధించిన విషయాలలోను నామినేషన్‌లో వారు జోక్యం కలిగించుకోడానికి వీలులేకుండా ఉండాలి ఎన్నికలో వోటింగ్ హక్కు వారికి లేకుండానైనా modify చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఈమధ్యనే రిజిస్ట్రార్ గారు చేసిన నామినేషన్ అసమంజసమైనదని హైకోర్టు తీర్పు ఇచ్చింది

అందులో డైరక్టరుగా ఉండడానికి అర్హత లేనివారిని నామినేట్ చేశాడని హైకోర్టు ఫైండింగ్స్ యిచ్చింది. ఇంటువంటి పరిస్థితులలో నామినేషన్సు ఏ విధముగా జరిగాయో మంత్రిగారికి తెలిసినదే అందువల్ల స్వయముగా పరిశీలించి ఏమాత్రం అటువంటి దానికి అవకాశం లేకుండా చేయాలని మొట్టమొదట విజ్ఞప్తి చేస్తున్నాను మా జిల్లాలో ఇచ్చిన డబ్బును వసూలు చేయనివి, బోగస్ అని తేలినవి, ఎన్నో విషయాలు రుజువుచేయగలను బోగస్ ధాన్యం గిడ్డంగులని వరుసగా పేర్లు ఇచ్చారు 30,700 రూపాయలు యివ్వబడిన వెంకటగిరి రూరల్ బ్యాంకుకి స్టేటుబ్యాంకు తరపున ఆడిటర్సు పోయి ఎన్‌క్వయిరీ చేశారు. రిపోర్టు, ప్రభుత్వానికి వచ్చే ఉంటుంది ఒక్కొక్క గొడౌను పేరు చెప్పి సరిహద్దులు చూపించి అప్పుతీసుకుంటే అక్కడ గొడౌనులు లేవు. ఏమీ కనిపించలేదు. అదంతా బోగస్ అని తెలియజేశారు కోట రూరల్ బ్యాంకు విషయములో స్టేటుబ్యాంకు ఆడిటర్సు విచారణచేశారు. అక్కడకూడా బోగస్ గొడౌను అనితేలినది. లక్షలాది రూపాయలు యీవిధంగా యిచ్చారు. ఇది ప్రభుత్వానికి తెలుసును రిజిస్ట్రారుకి తెలుసును. ఇంతవరకు లేనటువంటి గిడ్డంగుల హామీమీద యిచ్చిన అప్పులను వసూలుచేయడానికి పూనుకోలేదు. 3 సం.ల క్రితం కొవ్వూరులో ఒక పెద్ద భూస్వామి అప్పుతీసుకున్న సందర్భంలో గొడౌను తనిఖీచేయాలని ఇనస్పెక్టరు వెళ్ళగా ఆయన నిచ్చెనపైకి ఎక్కిన తరువాత నిచ్చెన లాగేశారు అప్పటినుంచి ఒక ఇనస్పెక్టరూ అక్కడికి పోవడంలేదు ఆ అప్పు అట్లాగే ఉంది. రెండో ఇనస్పెక్టరును కొవ్వూరు పొమ్మంటే పోలేమంటున్నారు 3 సంవత్సరాలనుండి గొడౌను ధాన్యంమీద ఉండిన అప్పు అదేవిధముగా కంటిన్యూ అవుతూనేవుంది.. అందుచేత 'ఏ' క్లాసులో ఉన్న బ్యాంకు 'సి' క్లాసుకు మారిపోయింది. న్యాయంగా ఎక్కడైనా పనిచేస్తున్న సొసైటీలకు కూడా అప్పు యివ్వడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. క్రొత్త సొసైటీలు పెట్టుకోవాలంటే formulate చేయడానికి వీలులేని పరిస్థితి ఉంది. డిపార్టుమెంటు సక్రమంగా పనిచేయాలి క్రొత్త సొసైటీలు పెట్టుకోవాలంటే వచ్చే అయిదు సంవత్సరాలలో సభ్యత్వము

20 లక్షలనుంచి 40 లక్షలువరకు పెంచే ఆశయం నెరవేరాలంటే. ప్రతి గ్రామానికి ఒక సంఘం రావాలంటే ఈ విధంగా డిపార్టుమెంటు ఉంటే యే విధంగా సాధ్యమవుతుంది. కొత్త సొసైటీలు స్థాపన చేయాలంటే ముందు ఎవరు లేని గొడౌనులకు లక్షలాది రూపాయలు అప్పులు ఇచ్చేసివుంటారు. ఆ కార్యవర్గం మీటింగులో సిఫార్సు చేస్తేతప్ప రావు అందువల్ల వారు యిచ్చిన డబ్బు ఈ విధముగా లక్షలాది బోగస్ డబ్బులు యిచ్చేసి ఉన్నవారు కొత్త సొసైటీలు పెడితే అప్పులు యివ్వవలసి వస్తుందని సిఫార్సు చేస్తారా? వారు సిఫార్సు చేయనప్పటికీ రిజిస్టరు చేయడానికి గవర్నమెంటుకు అవకాశం వుంది. ఆక్టులో అధికారం పెట్టుకున్నారు. అయినప్పటికి బ్యాంకు యిష్టం అయితే చేయమంటారు లేకపోతే వద్దంటారు. అందువల్ల ఎన్నో సొసైటీలు ఎంతో కాలము pending లో ఉన్నాయి విజయవాడలో డిప్యూటీ రిజిస్ట్రారు కేంద్ర ప్రభుత్వమునుంచి "రిక్షా వర్కర్సు సొసైటీ పెట్టండి, చాలామంది రిక్షా యజమానులు యెక్కువ డబ్బు తీసుకుంటారు" అని aid యిస్తూంటే రిక్షా వర్కర్సు దగ్గర 2800 రూపాయలు వసూలుచేసి డిపాజిట్ చేశారు. ఎంత కష్టమో చూడండి, 2800 రూపాయిలు రిక్షా వర్కర్సునుంచి వసూలుచేయడం. ఆ సొసైటీ యింతవరకు రిజిస్టరు కాలేదు. రోజురోజూ ఇక్కడికి వ్రాస్తూనే ఉంటారు. అడ్మినిస్ట్రేషను యే విధముగా ఉందో చూడండి. నాగాయలంకలో ఎప్పుడో భూములు కేటాయించారు. సొసైటీ రిజిస్టరుచేయడానికి సంవత్సరాల తరబడి జాగు జరుగుతూనే ఉంది అటువంటివి ఎన్నో ఉన్నాయి. అందువల్ల పరిపాలనలో ఉండే లోట్లు తొలగిస్తేనేతప్ప సొసైటీలు త్వరగా రిజిస్టరు కావడానికి అనుకున్నట్లు ముందుకుపోవడానికి యేవిధముగా కూడా అవకాశం లేదు. అడ్మినిస్ట్రేషను సరిచేయాలంటే కొన్ని సూచనలు యిస్తాను ముందు ప్రభుత్వం దగ్గరనుంచికూడా కొంత దృక్పథం మారాలి. ఇటీవల జరిగిన కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అందరికీ అవకాశం యివ్వడానికి చట్టం సవరించాలంటున్నాం. కొత్త సొసైటీలకు అవకాశం కలుగజేయాలంటున్నాం. అట్లా నిరాకరించిన పాటూరి కమిటీని సూపర్ సీడ్ చేసి అందరినీ చేర్చుకోడానికి అవకాశం కలుగజేశారు. ప్రభుత్వ లెవెల్ లో stay యిచ్చారు ఆ విధముగా రిజిస్ట్రారు ఎప్పుడైనా మంచిపని చేసినప్పటికి ప్రభుత్వ లెవెల్ లో జోక్యం కలుగజేసుకుంటువ్నారు—మన మంత్రిగారు కారుగాని శాఖోపశాఖోఖ లున్నాయి. సహకార వీవర్సు సొసైటీ సరిగా పనిచేయడం లేదని సూపర్ సీడ్ చేస్తే చిన్న పరిశ్రమల మంత్రి జోక్యంచేసుకొని ఎవరో డైయ్యింగ్ ఫ్యాక్టరీ పెట్టారు వారికి సొసైటీలు పని యిస్తాయి, సూపర్ సీడ్ అయితే గవర్నమెంటు ఉద్యోగి యిస్తాడో, యీయడో నెలల తరబడి అని ఆ విధముగా చెప్పారు. సూపర్ సీడ్

చేసిన కమిటీలో ప్రెసిడెంటును శక్రటరీగా మార్చారు. అందువల్ల మళ్ళీ రిపోర్టు కావాలంటారు ఎడంచేయితీసి పుర్రచేయి పెట్టినట్లు మార్చినందువల్ల ప్రయోజనం యేమిటి ? చేపలు పట్టడానికి వల్లూరు కో-ఆపరేటివు సొసైటీకి లీజుకు యిస్తే ఉపముఖ్యమంత్రిగారు స్టే యిచ్చారు. ఈ విధంగా అయితే సహకారం యేమి ముందుకి పోతుంది ? ఎన్నో అడ్డంకులను దాటి ఎంతోకష్టంమీద హరిజనుల చేపల సహకార సంఘాలకు లీజుకుయిస్తే stay యివ్వడంవల్ల ఎంత అన్యాయం జరుగుతుందో ఆలోచించండి. అందుచేత మంత్రులందరూ ఆలోచించుకుని అక్రమాలు జరగకుండా ఉద్యోగులను సపోర్టుచేయాలి వారు చెడ్డ పని చేస్తే వ్యతిరేకించాలిగాని మంచిపని చేసినప్పటికీ చెల్లకపోయే పరిస్థితి తెస్తే సహకారోద్యమం బాగుపడదు ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని అడ్మినిస్ట్రేషనును జాగ్రత్తగా చేయాలి ఇంకో విషయం 15 లక్షల రూపాయలు రైసుమిల్లుకి వేరుకనగ మిల్లుకి శాంక్షను చేశారు ఆత్మకూరు మార్కెటింగు సొసైటీకి లక్షరూపాయలకు రికమెండ్ చేస్తూ ఇక్కడకి వచ్చింది ఇక్కడ విచారిస్తే 80 వేలు మాత్రమే గవర్నమెంటు ఒప్పుకుని మిగిలినది కలెక్టరు లైసెన్సు యిస్తాడా లేదా, ఎన్ని రైసుమిల్లు లున్నాయి. ఎంత లాభం వస్తుంది అనే డిటేల్సు లేవు కాబట్టి యీ సంవత్సరానికి లేదని చెబుతున్నారు. అందువల్ల దీనిని మంత్రిగారు ప్రత్యేకంగా పరిశీలించాలి కలెక్టర్లు వ్యక్తులందరికి లిమిట్ లేకుండా లైసెన్సుఇస్తుంటే సహకారసంఘాలకు లైసెన్సు ఈయకుండా ఎందుకుంటాడు కావాలంటే 20 రోజులు టైముంది కాబట్టి కలెక్టరు నుంచి రిపోర్టు త్వరగా తెచ్చుకోవచ్చు. సహకారానికి శక్రటేరియట్‌లో ప్రత్యేక ప్రతిపత్తి యేర్పరచాలి. ఆ విధముగా లేనందువల్ల అగ్రికల్చరల్ డిపార్టుమెంటు దగ్గరకు పోతే కలెక్టరు రిపోర్టు రాలేదనీ, డిటేల్సు లేవని కొట్టిపారేస్తున్నారు అందుచేత సహకారమునకు ప్రత్యేక శక్రటేరియట్ ఏర్పరచే విధముగా మార్చాలి సహకారానికి కేటాయించిన 15 లక్షలలో యింతవరకు 4 లక్షలు మాత్రమే ఖర్చయినది మిగతా డబ్బు త్వరగా సద్వినియోగం చేయడానికి మంత్రిగారు యీ 20 రోజులలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కలెక్టరుగారి వద్ద నుండి వారం రోజులలో కావలసిన సమాచారం తీసుకుని ఆ విధముగా చేయాలని కోరుతున్నాను.

పెప్సూ, హిమాచల్ ప్రదేశ్ లాంటి చిన్న రాష్ట్రాలవారు కూడ States Reorganisation అయిన తరువాత సహకార చట్టమును తెచ్చుకొన్నారు. ఇంకా యీ వుద్యమాన్ని అభివృద్ధి చేయాలన్న ట్లుయితే అనేక మార్పులు తీసుకొనిరావాలి. ప్రభుత్వము అందుకు కృషి చేస్తోందని కేంద్రప్రభుత్వానికి

మన చట్టమును పంపితే వారు కొన్ని సూచనలు చేసినందువల్ల కొంత ఆలస్యం అయినదని మంత్రిగారు అన్నారు ఏమైనప్పటికి మనము దీనిలో వెనకబడి వున్నాము చట్టము లేకపోతే లేకపోసింది, రూల్సు అయినా సవరించి రెండు ప్రాంతాలను ఒకే స్థాయికి తీసుకునిరావడానికి ప్రయత్నం చేయండి Loans ఇవ్వాలంటే దానికి చట్టము మారవలసిన అవసరం లేదు Bye-laws ద్వారా అప్పులు ఇస్తున్నారు కదా, 1959-60 సంవత్సరం అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టును బట్టి చూస్తే ఆంధ్రలో రూ 14 93,91,000 లు, తెలంగాణాలో 2,90,12 000 రూపాయలు అప్పులు ఇచ్చినట్లు తెలుస్తున్నది అరవ భాగముకన్న కొంచెము తక్కువగానే వుందన్నమాట Share capital గాని, ఇంకొకటి గాని సగం వుంటున్నవి వెనుకబడిన జిల్లాలతో పోల్చిచూస్తే తెలుస్తుంది నెల్లూరుజిల్లా లోని కోవూరు తాలూకాకు 20 లక్షలు, నెల్లూరు తాలూకాకు 25 లేక 30 లక్షలు, కనిగిరికి ఏ 50 వేలో కంటె ఎక్కువ ఉండదనుకోండి—ఆ విధంగా వెనుకబడిన ప్రాంతాలకు చాల తక్కువగా అప్పులు యిస్తున్నారు కనిగిరి తాలూకానుంచి ఒక సొసైటీని రిజిష్టరు చేసుకోడానికి నెల్లూరు రావాలంటే 100 మైళ్ళ దూరం వుంది ఎంతో కష్టమవుతోంది అందుచేత కో-ఆపరేటివ్ బ్యాంక్సు సిఫార్సు అనేది తీసివేయకపోతే ఈ సొసైటీలు త్వరగా register కావు సరియైన శ్రద్ధ ప్రభుత్వము తీసుకొంటేతప్ప ఈ వుద్యమము అభివృద్ధి కావడానికి తగిన అవకాశము ఉండదు. ఎరువుల పంపకమునకు 930 డిపోలు వున్నవని దీనిలో వ్రాశారు మనకు యిచ్చిన మట్టుకు ఎరువులు సక్రమముగా పంపకము చేశామని చెప్పారు. అగ్రికల్చర్ మినిష్టరుగారు దీని వివరాలు యిస్తారేమో! 20 వేల గ్రామాలకు 930 డిపోలు వున్నవి. అంటే నెల్లూరు జిల్లాలో 50 కన్న ఎక్కువ వుండవు Multi Purpose Co-operative Societies "మా గ్రామానికి సంబంధించినంతవరకు మేము పంపకము చేస్తాము. 10 మైళ్ళు, 20 మైళ్ళు పోలేమని అప్లికేషన్సు పెడితే—పరిషత్తుకు అధికారమిస్తే వారు నిరాకరించవలసినది పోయి — Northern Circle Co-operative Registrar గారు తలమంచి సొసైటీకి ఇవ్వవద్దని, చేగుంటిపాడు సొసైటీకి ఇవ్వవద్దని ఈ విధముగా ఒక్కొక బ్లాకులో 10 సొసైటీలు apply చేస్తే ఒకటో, రెండో reconmend చేసి తక్కిన వాటికి ఇవ్వవద్దని అన్నారు. తలమంచిలో 5 వేల జనాభా వుంది. ఏ గ్రామానికి ఆ గ్రామానికి కోటాలు ఇస్తునే distribution సరిగా జరుగుతుందని యమ్. టి. రాజు కమిటీ సిఫార్సు చేసినది. 10 గ్రామాలకు కలిపి ఒకేచోట అమ్ముతూంటే black marketing జరగవచ్చు. అప్పుడు పట్టడం కష్టం ఏ వూరికి ఆ వూరికి, ఇస్తే ఒకతడవ రాకపోయినా రెండవ తడవ అయినా ప్రజలు ఈ గ్రామానికి

రావలసిన కోటా ఎందుకు రాలేదని అడిగితెచ్చుకొనే దానికి అవకాశముంటుంది. గ్రామాలలోని సొసైటీలకు ఇవ్వడానికి నిరాకరించడమెందుకూ గ్రామ సొసైటీలు apply చేస్తే ఇవ్వవచ్చునని కచ్చితంగా జి. ఒ లో వుంది. జిల్లా పరిషత్తు చైర్మనుగారు, కలెక్టరుగారు ఒప్పుకొన్నటువంటిదే ! Northern Circle Registrar గారు ఈ విధముగా ఈ యీ సొసైటీలకు ఇవ్వవద్దని ముందుగానే వ్రాశారు. ప్రతి రెవెన్యూ విలేజ్‌కి ఇచ్చినందువల్ల నష్టము ఏమి వుంది ? సులభముగా ఎక్కడికక్కడ ఎరువులు అందాలని కదా ! కాబట్టి రెండు మూడు డివిజన్సుఅయినా ఏర్పాటుచేసి ఎరువులు పంపకము చేయాలని కోరుతున్నాను సహకార వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చే సంవత్సరం జిల్లాకు 10 సంఘాలచొప్పున 200 సంఘాలు పెట్టబోతున్నామని మంత్రిగారు అన్నారు 20 pilot సంఘాలు పెడతామని చెప్పారు. ఇప్పుడు Field Labour Societies వున్నవి మొత్తము 958 సొసైటీలు వున్నవి ఈ కొత్త స్కీముకొరకు కొత్త సొసైటీలు పెట్టేబదులు ఈ Field Labour Societies లో ఎందుకు experiment చేయకూడదు ? Field Labour Society లకు ఇదివరకే భూములు ఇవ్వబడివున్నవి. ప్రభుత్వభూములుగాని, లంకభూములుగాని, దేవస్థానం భూములుగాని వారికి ఇవ్వబడివున్నవి పెద్ద భూస్వాములదగ్గరకు, ధనికులదగ్గరకు పోయి "మీరు సహకారసంఘాలలో చేరండ"ని అంటే "మేము ఇంతకంటె ఎక్కువగా పండించుకొంటున్నాము అని అంటున్నారు ప్రభుత్వం చేసేది తప్పు అనిఅంటోంది వారి దగ్గరకుపోయి ప్రచారం చేయడం ఎందుకు ప్రభుత్వము ఇచ్చిన భూములు అన్నీకలిపి వ్యవసాయం చేసుకొంటాము ఏదయినా సహాయంచేయండనిఅంటే "మేము అనుమతి ఇవ్వము సాహాయం చెయ్యము" అని అనడము సరియైనదికాదు. నిజముగా ఈ సహకార ఉద్యమము బలపడాలన్నట్లయితే ఎక్కడయితే బీదలచేతులలో భూములున్నవో వాటికి first preference ఇచ్చి encourage చేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రణాళికా సంఘం ఏ పద్ధతులలో పరిశీలిస్తోందో ఆ పద్ధతులలో మన ప్రభుత్వము పరిశీలించడంలేదు. ఇంత అప్పులు ఇస్తున్నాము అంత అప్పులు ఇస్తున్నామని చెప్పడమేగాని ఇందులో వ్యవసాయ కార్మికులకు ఎంత వెడుతోంది, ధనికులకు ఎంతవెడుతోంది అని ఆలోచించడంలేదు. కేంద్ర ప్రణాళికా సంఘం ఇవన్నీ పరిశీలిస్తోంది మన ప్రభుత్వంవారు 14 కోట్లు అప్పు ఇచ్చాము అన్నారు ఒకకోటి అయినా పేదలకు యిస్తే సంతోషిస్తాము. ఒక్క కోటి రూపాయలే ఇచ్చారని అనుకోవలసిన పనిలేదు. ఇప్పుడు ఒక కోటి యిస్తే తరువాత 4 కోట్ల రూపాయలో, 5 కోట్ల రూపాయలో ఇవ్వవచ్చు. బాగా డబ్బు వున్న హరిశ్చంద్రప్రసాద్ వంటివారూ రైతులే ప్రభుత్వము

యిచ్చే 14 కోట్లలో ఎవరికి ఎంత పోతోందో తెలియకుండా వుంది. బీదరైతులకు యెంత యిచ్చామో చెప్పగలిగినపుడు ప్రజాళికా సంఘం హర్షిస్తుంది. మన మంత్రిగారు వచ్చే సంవత్సరమునుంచి అయినా ఆ పద్ధతి ప్రవేశపెట్టి administration ను బాగుపరచడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ · ఈ సభ రేపు ఉదయం 8-30 లకు వాయిదా పడింది.

(The House then adjourned till 8 30 a. m. on 10th March 1961.)

★

అనుబంధం

1961 — 62

డిమాండు XXIII సహకారము

దేవాదాయ, ధర్మాదాయ సహకార శాఖా మాత్యులు

గౌ. శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి

బడ్జెటు ఉపన్యాసము

అధ్యక్ష మహాశయా!

ఈ సంవత్సరంకూడా సహకారశాఖ డిమాండును (పద్దును) ప్రవేశ పెట్ట గల సదవకాశము నాకు కలిగినందుకు యెంతయు సంతసించుచున్నాను. గత సంవత్సరము, సహకార పద్దును ప్రవేశపెట్టునపుడు, సహకారశాఖ దినదినాభి వృద్ధి చెందుచున్నట్లును, అట్టి అభివృద్ధి ఉద్యమముయొక్క బహుముఖ వ్యాప్తిని సూచించుచున్నదని చెప్పిన విషయం సోదర సభ్యులకు జ్ఞప్తికి తెచ్చు చున్నాను.

ఈ సందర్భములో రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో మనము సాధించగలిగిన హంశములు, మన ఆదర్శములు, పథకములు కార్యక్రమము లను గురించి క్లుప్తముగా తమయెదుట పెట్టుచున్నాను. అట్లు చేయుటకు ముందు గత సంవత్సరములో అనగా, మార్చి 1960 బడ్జెట్టును ప్రవేశ పెట్టి నప్పటినుంచియు 12 నెలల కాలములో ప్రవేశపెట్టిన ముఖ్యమైన కొన్ని అభి వృద్ధి పథకములను గురించి ముచ్చటించెదను ముఖ్యముగా పశ్చిమ గోదావరి జిల్లాలో మన ముఖ్యమంత్రిగారిచే ప్రారంభించబడిన ప్యాకేజి పద్ధతి (Package plan) గురించి ముచ్చటించవలసి యున్నది. ఈ ప్రణాళిక యొక్క ముఖ్యోద్దే శము వ్యవసాయోత్పత్తికిగాను, ఉత్పత్తి సాధనములను అనగా పరపతి, నాణ్య మైన విత్తనములు, రసాయన ఎరువులు, మొదలైన వాటిని సమీపమునయున్న సహకార సంఘములద్వారా రైతులకు సకాలములో కావలసినంత వరకు అందజేయుటయేగాక సహకార పరపతి విధానమును పంట నిల్వయుంచుట, దాని లాభదాయకమైన అమరకమునకు ఏర్పాటు చేయబడు సహకార పద్ధతు లతో మేళవింప జేయుటయే. కేంద్ర సంఘములు యీ పథకమును అమలు పరచుటలో కావలసిన అదనపు ధనమును గ్రామ పరపతి సంఘములకు ఏర్పాటు చేయుటకుగాను రిజర్వుబ్యాంకునుంచి యెక్కువ ఋణములను పొందవలసి యున్నది. అందుకుగాను గవర్నమెంటు అదనముగా 10 లక్షల రూపాయలు వాటాధనముక్రింద కేంద్ర సంఘములకు యిచ్చుచున్నది. ఈ ప్రణాళికను అమలు పరచుటకు ప్రత్యేక డిప్యూటీ రిజిష్ట్రారును, జిల్లాలో ప్రతి సమితికి

అదనపు సహకారపు 'Extension officer' ను కేంద్ర సహకార బ్యాంకులలో అదనముగ యిద్దరు సూపరువైజరులను ఏర్పాటు చేయుటకుగాను వలయు ధనమును గవర్నమెంటు మంజూరి చేసినది. 4,600 టన్నుల రసాయనికపు ఎరువులు సహకార సంస్థద్వారా రైతులకు సరఫరా చేయబడినది రైతులు పంటను నిలవజేయ గలుగుటకుగాను అదనముగా 50 గిడ్డంగుల నిర్మాణమునకు గవర్నమెంటు వలయు ధనసహాయము చేయుచున్నది. సహకార సంస్థలు యీ పథకము నిర్వహణలో ప్రముఖపాత్ర వహించుచున్నవి.

భూమి తనఖా బ్యాంకులు

భూమి తనఖా పరపతి విధానములోగూడా ప్రస్తుత సంవత్సరములో చెప్పుకోదగినంత అభివృద్ధి సాధించబడినది రెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో 36 ప్రాథమిక బ్యాంకులు స్థాపింపబడినవి సహకార ఉద్యమములోని పరపతిని గురించి వివరముగా ముందు పేర్కొందును. వీటిలో 11 సంస్థలు ప్రస్తావన సంవత్సరములో ఏర్పాటు చేయబడినవి. ఈ సందర్భములో ఒక విషయము తెలియజేయవలసి యున్నది రాష్ట్రములో ఎచ్చటికి వెళ్ళినను, ఎక్కువ ఋణములకు, పెట్టుబడి ధనమునకు గవర్నమెంటు సహాయము అర్థింప బడుచున్నది. ప్రస్తుత ఉద్యమ వ్యాప్తిలో, ప్రభుత్వపు ఆర్థిక సహాయము అవసరమైనప్పటికి, సహకార సంస్థలు ప్రభుత్వమును అభ్యర్థించుటకు బదులు, తమ స్వశక్తిపై ఆధారపడుట మంచిదని సలహా యిచ్చుచు, వీలైనంతవరకు ప్రభుత్వముగూడా వలయు సహాయము చేయుటకు సంసిద్ధముగా యుండునని తెలియపర్చుచున్నాను. గ్రామములలోను, పట్టణములలోను ధనిక వర్గముల నుంచి డిపాజిట్లు రూపముగా ధనము స్వీకరించవలసియున్నది. ఇందువల్ల సహకారపు పెట్టుబడి ఎక్కువ కాగలదు సహకార సంస్థలలో డిపాజిట్ల స్థితి గర్వింప దగినంత పరిమితికి త్వరలో రాగలదని నా నిశ్చితాభిప్రాయము.

ఎరువు పంపిణీ

ఈ ప్రస్తావన సంవత్సరములో రాష్ట్రములో ఎరువుల పంపిణీ విధానములో పంచాయతీ సమితులకు తగుస్థాన మివ్వబడినది. మొత్తముమీద సహకార సంస్థలు, పంచాయతీ సమితులు ఎరువుల పంపిణీ విధానమును పరస్పర సహకారముతో సక్రమముగా నిర్వహింప గలిగినవి.

పంచదార ఫ్యాక్టరీలు

నిజామాబాదులో సహకార పంచదార ఫ్యాక్టరీకి లైసెన్సు పొంద గలిగితిమని చెప్పుటకు సంతసించుచున్నాము.

ఆముదాలవలస, చోడవరము, పాలకొల్లు, చిత్తూరు, నిజామాబాదు లలో సహకార పంచదార ఫ్యాక్టరీలను స్థాపించుటకుగాను ఏర్పాట్లు సఫలీకృత

మైనవి ప్రభుత్వము నిజామాబాదు ఫ్యాక్టరీ మినహా మిగిలిన నాల్గు ఫ్యాక్టరీలకు ఒక్కొక్కదానికి వాటా ధనముక్రింద ప్రస్తావన సంవత్సరములో ఇచ్చినది. నిజామాబాదు ఫ్యాక్టరీకి కూడా 20 లక్షల రూపాయలు మంజూరు చేయ బడినది ఫ్యాక్టరీలకు వలయు ప్లాంటు, మెషనరీ వగైరా పరికరములు సరఫరా చేయుటకు ఏర్పాట్లు చేయబడుతున్నవి. ఆముదాలవలస, చోడవరం ఫ్యాక్టరీలు 60-61 సంవత్సరములోను మిగిలిన మూడు ఫ్యాక్టరీలు 1961-62 సంవత్సరము లోను ఉత్పత్తి ప్రారంభించవచ్చును తుమ్మపాలలో నెలకొల్పబడిన ప్రైవేటు ఫ్యాక్టరీ సహకారా విధానములోనికి మార్చబడినది

సహకార సంస్థలను నడుపు వ్యక్తులకు శిక్షణ ఏర్పాట్లు

సహకారసంస్థల సక్రమ నిర్వహణకు, వీటిలో పనిచేయు అధికార, అనధికార వ్యక్తులకు, సభ్యులకు తగు శిక్షణము విజ్ఞానము చేకూర్చుటకు యెక్కువ ప్రాధాన్యము యివ్వబడినది ప్రభుత్వము సహకార ఉద్యోగులకు శిక్షణ యిచ్చుటకుగాను హైదరాబాదులో కేంద్ర శిక్షణాలయము గాక, రాజమండ్రి, అనంతపూరు, హైదరాబాదులలో మూడు శిక్షణాలయములు, బెజవాడలో 1-9-60 తేదీన మరియొక శిక్షణాలయము ఏర్పాటు చేయ బడినవి. బెజవాడలో నూతనముగా ఏర్పాటు చేయబడిన శిక్షణాలయములో, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములవారికి శిక్షణ యివ్వబడుచున్నది సహకార సంస్థలలో పనిచేయు కార్యవర్గసభ్యులకు, యితర అనధికార ఉద్యోగులకు శిక్షణ యిచ్చుటకుగాను లోగడ యున్న 10 సంచార శిక్షణ కేంద్రములతో సహా జిల్లాకు రెండు కేంద్రముల చొప్పున 40 కేంద్రములు ప్రస్తావన సంవత్స రములో ఏర్పాటు చేయబడినవి. రెండవ పంచవర్ష ప్రణాళికాంతమునకు 4,000 అధికార, అనధికార ఉద్యోగులకు సుమారు అరలక్షకు పైగా సహకార సంస్థలలోని కార్యవర్గ సభ్యులు, పంచాయతీ సభ్యులు, సామాన్యసభ్యులకు శిక్షణ యివ్వబడును

సహకారసేద్యము

సహకార సేద్య విధానముయొక్క ప్రాముఖ్యత ఆంధ్రప్రదేశములో పూర్తిగా గ్రహింపబడి యుండుటచే దానికి యెక్కువ ప్రాధాన్య మివ్వబడినది. ప్రస్తావన సంవత్సరములో ప్రప్రథమముగా ఇండియా ప్రభుత్వంచే యేర్పాటు చేయబడిన సహకార Seminar ను రాజేంద్రనగరులో యేర్పాటు చేయుట మన ప్రత్యేక అదృష్టము. ఈ సెమినారులో అనేక ముఖ్యమైన విషయములు- యెట్టి నిర్బంధము యుండదనియు, యే సభ్యుడైన కొంత నిర్ణీతకాలము తరువాత తన సభ్యత్వమును వదలుకోగల హక్కును పొందియుండునని నేను మీకు స్పష్టముగా తెలియజేయుచున్నాను.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలములో 20 (Pilot Projects) పైలట్ పథకముల క్రింద 200 సహకార సేద్యసంఘములు యేర్పాటుచేయుటకు యొక సుదీర్ఘమైన ప్రణాళిక యేర్పాటుచేయబడినది ప్రతి జిల్లాలో 10 సంఘములతో యొక పైలట్ పథకమును యేర్పాటుచేయుటను యీ పథకములోని సంఘములే గాక ఇతరేతర ప్రత్యేక సంఘములు స్థాపించుటకు గూడా వీలుకలుగచేయబడును.

మన రాష్ట్రములో వివిధ రకములైన సహకార సేద్యసంఘములు అనగా మేలురకపు వ్యవసాయ సహకారసంఘములు (Coop. better farming societies), ఉమ్మడి వ్యవసాయ సహకార సంఘములు (Co-op Joint farming societes), కమతపు వ్యవసాయ సహకార సంఘములు (Co op. Tenant farming societies), సమిష్టి వ్యవసాయ సహకార సంఘములు (Coop Collective farming societies) కలవు. వీటిలో 42 (Land colonisation societies), 958 వ్యవసాయ కూలీల సహకార సంఘములు (Field Labour coop socs.) 18 ఉమ్మడి వ్యవసాయ సంస్థలు (Joint farming societies), 14 సమిష్టి వ్యవసాయ సహకార సంస్థలు (Collective farming socs.) కలవు యీ సందర్భములో 'కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో' కొల్లేరు ప్రాంతములో భుజబల పట్నములోను, తోకలపల్లిలోను ఏర్పాటుచేయబడిన సమష్టి సేద్యసహకార సంఘములను గురించి చెప్పవలసియున్నది. ఈ రెండు సంఘములకు, ప్రభుత్వము కొల్లేరు రేవులోని 2,400 ఎకరముల భూమిని ఇచ్చుటయేగాక, రూ. 2,80,000 వరకు అచ్చటి కేంద్రబ్యాంకులు అప్పులుగా ఇచ్చుటకు ప్రభుత్వము పూచీయిచ్చినది. ఈ రెండు సంఘములలో 2,200 ఎకరముల భూమి సాగులోనికి తీసుకొనిరాబడినది ఈ రెండు సంస్థలు యితర జిల్లాలకు మార్గదర్శకములు కాగలవని నా నిశ్చితాభిప్రాయము. ఈ సందర్భములో యీ రెండు సంఘములకు సంబంధించిన యితర వివరములు కూడా తెలుసుకొనుట అవసరమని భావించుచున్నాను.

సంఘము పేరు	సంఘము స్థాపించిన తేదీ	సంఘమునకు ఇచ్చిన భూమి విస్తీర్ణము ఎక. సెం	మెంబర్ల సంఖ్య
1. భుజబలపట్నము సమిష్టి సహకార సంఘము	7-1-1959	1,161.69	458
2. తోకలపల్లి సమిష్టి సహకార సంఘము	16-2-1959	1,237.25	654

సంఘము పేరు	సాగుచేయ బడిన భూమివిస్తీర్ణము	పండిన పంట మొత్తము విలువ	సంఘము పెట్టిన ఖర్చుల మొత్తము	నికర ఆదాయము
	ఎక సెం	రూ	రూ	రూ
1 భుజబలపట్నము సమిష్టి సహకార సంఘము	948 00	1,49,497	1,07,959	31,538
2 తోకలపల్లి సమిష్టి సహకార సంఘము	1,237.25	2,99,608	175,964	1,23,644

రాష్ట్రములోని వివిధ వ్యవసాయ కూలీల సహకార సంఘములను సహకార సేద్యము క్రిందకు తీసుకొని వచ్చుటకు ప్రభుత్వము ఆలోచించుచున్నది.

భద్రాచలము తాలూకా, గౌరవరంలో గిరిజనులకు 42 కుటుంబములు సభ్యులుగాగల ఒక వ్యవసాయ సహకార సంఘము యిటీవల రిజిష్టరు కాబడినదని తెలుపుటకు సంతసించుచున్నాను ఇది ఒక ప్రత్యేక ప్రణాళిక, దీని ఖర్చంతయు సంక్షేమ శాఖవారును, రాష్ట్ర ప్రభుత్వమువారును భరింతురు. కుటుంబము యొక్కంటికి 5 ఎకరముల భూమి ప్రత్యేకింపబడును. స్వల్పకాలములోనే సేద్యమునకు నీటివనరులు, తదితర సదుపాయములు కల్పించబడును ప్రస్తుతము స్వల్ప సాగుబడికి ఉపయోగపడు చిన్న చెరువును అభివృద్ధి చేయటం వల్లను బొబ్బలపాయి వాగుమీద డాము కట్టుటవలనను నీటి వనరులు ఏర్పాటు చేయబడును.

ఈ ప్రణాళిక క్రింద ఆర్థిక సహాయము అప్పులుగాను, ఉచిత గ్రాంటు మూలముగాను అందజేయబడును. భూమి మరమ్మత్తుకుగాను ఎకరమునకు 200 రూపాయలు, ఇండ్ల నిర్మాణమునకు రు. 500 లు, ఎద్దులు కొనే నిమిత్తం రు 500 లు విత్తనములు, వ్యవసాయ పనిముట్లను కొనుటకుగాను మొత్తం రు 2,300 లు ఇవ్వబడును ఈ ప్రత్యేక ప్రణాళికలు అమలు జరపటంవల్ల గిరిజనుల ఆర్థిక స్తోమతు పెంపుచేయుటకు ఎంతయో ఉపకరించుననియు, ఇదే మాదిరిగా రాబోవు సంఘములకు ఆదర్శప్రాయముగ నుండగలదని విశ్వసించుచున్నాను.

రెండవ పంచవర్ష ప్రణాళికలో సాధించినవి

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలమునకు తయారుచేయబడిన వివిధ పథకములు గత 5 సంవత్సరములలో అమలు జరుపబడుచున్నవి. రెండవ పంచవర్ష ప్రణాళికలో సహకారాభివృద్ధికి కేటాయింపబడిన రు. 7 3 కోట్లకుగాను, ఆంధ్ర ప్రాంతములో రు. 4 5 కోట్లు, తెలంగాణా ప్రాంతములో రు. 2.3

కోట్లు మెగసి రు. 6 8 కోట్లు రూపాయలు. అనగా 98 శాతము వరకు ప్రణాళికాకాల పరిమితిలో వెచ్చింపబడినవి. ఈ మొత్తముగాక రాష్ట్ర ప్రభుత్వము, స్టేటు బ్యాంకులలోను, కేంద్రబ్యాంకులలోను, యితర సహకార సంస్థలలోను రు 1.95 కోట్ల రూపాయలకు వాటాలధనము క్రింద 1959 60 లో ఇచ్చినది మొత్తము మీద సహకారాభివృద్ధి పథకము క్రింద రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో రు 9 62 అనగా సుమారు రు. 10 కోట్ల రూపాయల వరకు హెచ్చింపబడినది 1956-57 సంవత్సరములకు అనగా రెండవ ప్రణాళిక మొదటి సంవత్సరములో 50 లక్షల రూపాయలు కేటాయించబడగా 1960-61 సంవత్సరమునకు, ప్రణాళిక ఆఖరు సంవత్సరమునకు రు 227 లక్షల రూపాయలు కేటాయించబడినవి. దీనిని బట్టి ప్రస్తాపన సంవత్సరములో సహకారాభివృద్ధి ఉన్నత స్థాయిని అందుకోగలిగినదని స్పష్ట మగుచున్నది. ప్రస్తాపన సంవత్సరమునకు 181 లక్షల రూపాయలవరకు వినియోగించుటకు ఈ దిగువ విధముగా అంచనాలీయబడినవి

1.	పరపతి, మార్కెటింగు (Marketing), ప్రొసెసింగు (Processing), శిక్షణ, వ్యవసాయము మొదలైనవాటికి	లక్షలలో 90
	సహకార పంచదార ఫ్యాక్టరీలకు	20
	గహనిర్మాణ పథకములకు	68
	పాలసప్లయి పథకమునకు (డైరీయింగు)	3
	మొత్తము రూ.	181 లక్షలు

కేటాయించబడిన మొత్తము ఖర్చు కాకపోవుటకు కారణములు :

1. గిడ్డంగుల నిర్మాణమునకు ప్రొసెసింగు ప్లాంట్లు (Processing Plants) స్థాపనకు, సహకార సంస్థలు తగిన స్థలములను, ఇతర ఏర్పాట్లను, సకాలములలో చేయలేకపోవుట.
2. తెలంగాణాలో జూనియరు ఇనస్పెక్టర్ల నియామకమునకు తగినవారు కావలసినంతమంది లేకుండుట
3. సహకార సంస్థలలో నిర్వహణమునకు తగిన సిబ్బందిని నియమించుటలో జాప్యము మొదలుగా గలవి

పై సూచించినప్రకారము ప్రణాళికలో కేటాయించబడిన మొత్తములు, అందుకుగాను ఖర్చుకాబడిన మొత్తములు, రాష్ట్రములో ముఖ్యముగా సాధించినవి, అందుకుగాను ప్రత్యేకముగ చెప్పదగిన అంశములు స్పష్టముగా తెలియజాలవు. అందుచే మనము సాధించినవాటిలో ముఖ్యమైనవాటిని గురించి కొంత ముచ్చటించెదను.

వ్యవసాయము పరపతి సంఘములు

ఈ రంగములో మనము చెప్పుకోదగినంత జయమును సాధించగలిగితిమి. ఇది సహజమే. ఏలనన మన రాష్ట్రము కేవలము వ్యవసాయముతో సంబంధిం

చినది ఈ సంఘములు రెండవ ప్రణాళిక ప్రారంభములో 9692 (నూటికి 58 గ్రామములలో) వుండియుండెను 1959-60 సంవత్సరాంతమునకు 14198 కి (నూటికి 82 4 గ్రామములలో) పెరిగినవి ప్రస్తావన సంవత్సర కార్యక్రమములో 3000 క్రొత్త సంఘములు 100 కి 100 గ్రామములను సహకార సంఘముల లోనికి తీసుకొనివచ్చుటకుగాను స్థాపనకు ఏర్పాట్లు చేయబడినవి ఇప్పటికి 1,000 సంఘములు స్థాపించబడినవి. కొన్ని కారణాంతరముల వలన క్రొత్త సంఘముల స్థాపనలో ఆలస్యమగుచున్నప్పటికి, వచ్చేసంవత్సరములో ఈ కార్య క్రమము పూర్తి కాగలదని ఆశించవచ్చును.

పునర్జీవన పథకము (Revitalisation Programme) క్రింద 6,000 సంఘములు చేపట్టబడినవి. ఈ పథకముక్రింద ఆర్థికముగా బలహీనమైన సంఘ ములలో వ్రాతపనికి వలయు సిబ్బందిని ఏర్పాటుచేయుటకు వాటిని బలపరిచి సేవా సహకార సంఘములుగా మార్చుటకు ఉద్దేశింపబడినది అనగా సభ్యులకు అధికోత్పత్తికి స్వల్పవాయిదా, మధ్యతరగతి వాయిదా అప్పులను ఇచ్చుటయే గాక వారిపంట అమ్మకమునకు వ్యవసాయమునకు ఇతర అవసరములకు కావలసిన సరుకులను సరఫరాచేయుట మొదలుగాగల పనులను నిర్వహింప గల్గునట్లు చేయుట రెండవ ప్రణాళిక ప్రారంభమున సహకారసంఘములలో సభ్యుల మొత్తము సంఖ్య 7 5 లక్షలు. గ్రామప్రజలలో నూటికి 12 5 మంది యుండగా 1959-60 సంవత్సరాంతమునకు 14 73 లక్షలు (గ్రామప్రజలలో నూటికి 24 5 కు) పెరిగినది ప్రస్తావన సంవత్సరాంతమునకు 20 లక్షలకు (నూటికి 33 3) రాగలదు. గ్రామ ప్రజానీకమంతటికిని 100 కి 100 మందిని సహకార సంస్థలలోనికి తీసికొనివచ్చు ప్రయత్నములో ఇది మొదటిమెట్టు మాత్రమే సహకారసంఘములద్వారా ఇవ్వబడు స్వల్ప, మధ్యమ వాయిదా అప్పుల మొత్తము 1955-56 సంవత్సరములో రూ 6 30 కోట్లనుంచి 1959-60 సంవత్సరములో రూ 17 80 కోట్లవరకు పెరిగినది ఈ అప్పులు రాష్ట్రమం తటిలో వ్యవసాయకుటుంబములకు ఇవ్వబడుచున్న అప్పుల మొత్తములో 100 కి 16 వంతులు అగుచున్నది. ఈ శాతము రెండవ పంచవర్ష ప్రణాళికా ప్రారం భములో 5 6 మాత్రమే అయియున్నది 1955-56 నుంచి 15 సంవత్సరములలో రాష్ట్రములో వ్యవసాయదారులకు యివ్వబడు మొత్తము అప్పులో సహకార సంఘములద్వారా ఇవ్వబడు అప్పుల మొత్తము నూటికి 50 వంతులవరకు అనగా సగమువరకు వుండవలెనని చేయబడిన నిర్ణయములో ప్రస్తుతము సాధిం చినది యొక చెప్పుకోదగిన భాగముమాత్రమే ఉద్యమవ్యాప్తికి ముఖ్యకారణము ప్రభుత్వము సహకారసంస్థలలో భాగస్వామిగా చేరి రూ 2 కోట్లవరకు వాటా ధనమును ఇచ్చుటయే ఐనప్పటికి సహకారసంఘములలో పనిచేయుచున్న అనధికార సహకారులు చూపుతున్న ఉత్సాహము, వారుచేయుచున్న కృషి

చాలవరకు ఉద్యమప్రాప్తికి తోడ్పడినదని చెప్పుటకు ముఖ్యముగా ఎపెక్సు, కేంద్ర సహకారబ్యాంకులు నిర్వహించిన పాత్ర గమనార్హము. ఐనను వారి సహకారము లేనిదే ఇంతవరకు సాధించగలిగినది, అసాధ్యమై యుండెడిదని చెప్పుటకు నేను సంతసించుచున్నాను. 30-6-1960 వ తేదీనాటికి ఎపెక్సు బ్యాంకుల పెట్టుబడి రూ 18 కోట్లు, కేంద్రబ్యాంకుల పెట్టుబడి మొత్తము 25 కోట్లు అయివున్నవి. ఈ రెండుసంస్థలు కలసి డిపాజిట్లరూపములో రు, 8.76 కోట్ల రూపాయలను ప్రజల పొదుపులనుంచి స్వీకరింపగలిగినవని చెప్పుటకు సంతసించుచున్నాను. ఆంధ్ర ఎపెక్సుబ్యాంకు వ్యవసాయపనులకు అప్పులుఇచ్చు నిమిత్తము రూ. 11 50 కోట్లను చేనేత పారిశ్రామిక సంఘములకు అప్పులు ఇచ్చుటకు మరి రూ 64 లక్షలను రిజర్వుబ్యాంకు అప్పులు తీసికొనుటకు పరిమితి కలిగియున్నది హైదరాబాదు ఎపెక్సుబ్యాంకు వ్యవసాయపనులకు రు 4 కోట్లు చేనేత పారిశ్రామికులకు అప్పుయిచ్చు నిమిత్తము రూ 38 లక్షలమేరకు రిజర్వుబ్యాంకునుంచి అప్పులు తీసికొనుటకు పరిమితి కల్గియున్నది. ఇవిగాక ఆంధ్రా స్టేటుబ్యాంకు ఎరువులు, ఇనుము వగైరా వ్యాపారము నిమిత్తము అప్పులు ఇచ్చుటకు ఇండియా స్టేటుబ్యాంకు నుంచి రూ. 140 లక్షల వరకు అప్పు తీసికొనుటకు ఏర్పాటు చేయబడినది. వ్యవసాయోత్పత్తికి, రైతులకు భూమి మరమ్మత్తులకు, పంపులు నూతులు ఏర్పాటు చేసికొనుటకు కావలసిన మధ్యవాయిదా అప్పుల ఆవశ్యకతలు గుర్తించి ఇందు నిమిత్తము ఇట్టి అప్పులు హెచ్చుగా ఇవ్వబడుచున్నవి రిజర్వుబ్యాంకు ఇచ్చిన ఆర్థిక సహకారమువల్ల 30-6-1960 నాటికి మధ్యతరగతి అప్పులు రూ 206 లక్షలు ఇవ్వబడినది ప్రస్తావన సంవత్సరములో మరి రూ. 144 లక్షల వరకు అప్పులు ఇచ్చుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

తెలంగాణా, కడప కేంద్ర బ్యాంకులలో సంఘముల వల్ల రావలసిన బాకీలలో అనుమానాస్పదముగాను, పారు బాకీలకుగాను ఎంచబడిన మొత్తములు వాటికి యున్న నిధులకంటె మించియుండుటచే, ఈ బ్యాంకుల అభివృద్ధికి కొంతవరకు నిరోధ మేర్పడినది ఈ బ్యాంకులలోని వారు బాకీలను రద్దుచేయుటకు గాను గ్రామ సహకార సంఘముల పరపతి పెంపుదల పథకము నుంచి Scheme for Expantion of Rural Credit Soceity వివరాల నిచ్చుటకు గాను ఏర్పాట్లను గురించి ప్రభుత్వము ఆలోచించుచున్నది.

నేను లోగడ పశ్చిమగోదావరి జిల్లాలో అమలు జరుపబడుచున్న ప్యాకేజి పథకమును గుర్తించి వివరముగా ముచ్చటించి యుంటిని.

భూమి తనఖా బ్యాంకులు

రాష్ట్రములో ప్రస్తుతము 104 భూమి తనఖా బ్యాంకులు గలవు మరి ఏడు లేక ఎనిమిది బ్యాంకుల స్థాపనతో రాష్ట్రమంతటిలోను ఇట్టి బ్యాంకుల

ఏర్పాటు పూర్తి యగును. ఈ బ్యాంకులు, ఆంధ్ర హైదరాబాదు "ఏపెక్సు' తనఖా బ్యాంకులలో మెంబర్లుగా యుండియున్నవి రైతులకు భూమి మరమ్మత్తుల అభివృద్ధికిగాను దీర్ఘ వాయిదా అప్పులను విరివిగా ఇచ్చుచున్నవి. 1955-56 సంవత్సరములో ఇవ్వబడిన అప్పులు రూ 68 కోట్లు కాగా 1960-6 సంవత్సరము నాటికి రూ. 2 కోట్లు వరకు అప్పులు ఇచ్చినవి. ప్రభుత్వము కూడా తాత్కాలికముగా రూ 42 లక్షల వరకు హైదరాబాదు బ్యాంకుకి అప్పుగా ఇచ్చినది. ఈ అప్పు మొత్తం తెలంగాణాలోని ప్రాథమిక బ్యాంకలకు అప్పుల నిమిత్తం ఉపయోగించబడినది ఆంధ్రబ్యాంకు, స్టేటు బ్యాంకునుం అప్పులు తీసికొనుటకు రూ. 50 లక్షల వరకు పరిమితి కల్గియున్నది ఈ పరిమితిని 100 లక్షల వరకు పెంపుజేయుటకు ఆలోచనలో యున్నది. ఆంధ్ర బ్యాంకుచే జారీచేయబడిన డెబెంచర్లకు ప్రభుత్వము రు 7 50 కోట్ల వరకు పూచీ యిచ్చియున్నది వ్యవసాయములకు హెచ్చుగా అప్పులు నిచ్చు నిమిత్త బ్యాంకుకు యిచ్చిన పూచీ రు 10 కోట్ల వరకు పెంచుటకు ఈసభ ఆమోదమునొసంగినది. ఆంధ్ర తనఖాబ్యాంకులో జారీచేయబడుచున్న 'డెబెంచర్లు' ఎప్పటికప్పుడు పూర్తిగా తీసికొనబడుచున్నవనియు, అందులో ముఖ్యముగా గ్రామీణ ప్రజలలో పొదుపరితనమును ప్రోత్సాహపరచుటకున్ను, అట్టి మొత్తములను సేకరించి భూమి అభివృద్ధి పథకములను వినియోగించుటకుగాను, జారీచేయబడుచున్న 'రూరల్ డెబెంచర్లు' ఎక్కువగా ఆదరింపబడుచున్న వనియు చెప్పుటకు చాలా సంతోషించుచున్నాను. ఇండియా గవర్నమెంటువారి విధానమననుసరించి లోగడ రాష్ట్రప్రభుత్వము ఇచ్చుచున్న 'తకావి' మొదలైన అప్పలను తనఖాబ్యాంకుల ద్వారా యిచ్చుటకు వలయు ఏర్పాట్లను ప్రభుత్వము ఆలోచించుచున్నది.

మార్కెటింగు, ప్రొసెసింగు, సంఘములు

గ్రామీణ పరపతి సౌకర్యముల అభివృద్ధితోపాటు, పరపతి సంఘము మెంబర్లు పండించిన పంటకు క్రమమైన ధర వచ్చునట్లు చూడవలసిన ఆవశ్యకతను గుర్తించి అందుకుగాను చేయవలసిన ఏర్పాట్లు, పథకములు రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో తయారు చేయబడినది. 195 ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘములు, 14 జిల్లా మార్కెటింగు సంఘములు ఒక 'ఏపెక్సు సంస్థ రాష్ట్రములో, ముఖ్యమైన అన్ని మంచి ప్రదేశములలో స్థాపించుటయో లేక లోగడ స్థాపించబడిన వాటిని ఆర్థిక సహాయంతో బలపరచుటయో జరిగినది 1959-60 సంవత్సరాంతమునకు ముఖ్యమైన వ్యాపార స్థలములలో 101 పెద్ద గిడ్డంగులు గ్రామీణ ప్రాంతములలో 270 చిన్న గిడ్డంగులు కట్టబడుటయేగా 70 ప్రొసెసింగు ప్లాంట్లు అనగా మిల్లులు, ధాన్యపు మిల్లులు, వేరుశన ఫ్యాక్టరీలు వగైరా ఏర్పాటు చేయబడినవి. ప్రస్తావన సంవత్సరములో కూడ

అదనముగా 182 గిడ్డంగులు, 20 ప్రాసెసింగు ప్లాంట్లు నిర్మాణము నిమిత్తము వలయు సహాయము చేయబడుచున్నది. గ్రామీణ పరపతిలో మార్కెటింగును సమ్మిళిత పరచుటకున్ను వాటికి అన్యోన్య సహకారమును పెంపొందించుటకు గాను మార్కెటింగుసంఘము లున్నచోట కేంద్రబ్యాంకుల బ్రాంచీలు 50 ఏర్పాటు చేయబడినవి. ఈ ఏర్పాట్లవలన మార్కెటింగు సంఘములు గ్రామములో సామాన్యరైతులకు మిగులు అదనపు పంటకు క్రమమైన ధరలను రాబట్టుటకు ఎంతైనను వుపకరించుచున్నవి.

రసాయనపు ఎరువుల పంపిణీలో సహకార సంస్థల పాత్రచాల సంతృప్తి కరముగా నున్నది. తెలంగాణా ప్రాంతములో, అమ్మోనియం సల్ఫేటు ఎరువులు ఆంధ్ర ప్రాంతములో "నైట్రోజన్" ఎరువుల పంపకము పూర్తిగా సహకార సంస్థలకే ఒప్పగింపబడినది. 1959-60 సంవత్సరములలో 15,923 టన్నుల ఎరువులు సహకార సంస్థలు పంపిణీ చేసినవి. 1960-61 సంవత్సరములో 1 74 లక్షల టన్నులు ఎరువులు పంపిణీ ఏర్పాటు చేయబడినవి. ఎరువులు పంపకమునకు గాను, ముఖ్యమైన గ్రామములలో 930 అమ్మకపు డిపోలు ఏర్పాట్లు చేయబడినవి.

నిర్వహణ

సహకార పథకముల సక్రమ నిర్వహణకు సహకార సంస్థలపై పటిష్ఠమైన పర్యవేక్షణకు అదనముగా 16 డిప్యూటీ రిజిష్ట్రారు సర్కిల్సును అదనపు అడిటు సిబ్బంది ప్రభుత్వము ఏర్పాటు చేసినది డిపార్టుమెంటులో నిర్వహణశాఖ నుంచి "అడిటు" శాఖ ప్రత్యేకింపబడినది విశాల పరపతి సంఘములకు, రూరల్ బ్యాంకులకు సెంట్రలు బ్యాంకులకు భూమితనఖా బ్యాంకులకు మార్కెటింగు సంఘములు మొదలైనవాటికి తగిన సిబ్బంది నియామకమునకు వుచితముగా గ్రాంట్లు రూపమున ప్రభుత్వము ఆర్థిక సహాయము చేయుచున్నది.

పాలాభివృద్ధి, ఇండ్ల నిర్మాణము

ఈ సందర్భములో కర్నూలు గుంటూరు పట్నములలో పాలాభివృద్ధికి దానిని నిర్వహించుటకుగాను సామాన్యపు ప్లాంట్లు ఏర్పాటు చేయబడినవి. అదే విధముగా నెల్లూరు చిత్తూరు పట్నములలో ఏర్పాట్లు చేయబడుచున్నవి. గృహ నిర్మాణ పథకములక్రింద రూపాయలు 2.5 కోట్లు రూపాయలు ప్రభుత్వము అప్పులుగా ఇచ్చినది. ఈ కార్యక్రమములు ప్రత్యేకముగా సహకారశాఖకు చెందినప్పటికీ వాటివిషయము కూడా ముచ్చటించ దలచితిని.

చేనేత పారిశ్రామికాభివృద్ధి పథకముల గురించి లఘుపరిశ్రమ మంత్రిగారు వివరముగా తెలియచేసెదరు.

మూడవ పంచవర్ష ప్రణాళిక*

1. సహకార పరపతిపై వి. ఎల్. మెహతా ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడిన కమిటీవారు తయారు చేసిన రిపోర్టు

2. సహకార సేద్యమును గురించి శ్రీ ఎస్. నిజలింగప్ప ఆధిపత్యమున ఏర్పాటు చేయబడిన వర్కింగు గ్రూపు ప్రచురణ చేసిన రిపోర్టు, ఈ రెండు కమిటీల రిపోర్టులు మూడవ పంచవర్ష ప్రణాళికలో స్థూలముగా సూచించిన అంశములు 1960 జూన్‌లో రాష్ట్ర సహకారశాఖా మంత్రులచే ఏర్పాటు చేయబడిన శ్రీనగరు మీటింగులో చర్చింపబడినవి సదరు మీటింగుకు నేను కూడా హాజరగు సదవకాశము లభించినది. పై రెండు కమిటీలు చేసిన సలహాలను, ఈ మీటింగులో జరుపబడిన చర్చలనుబట్టి, ఇండియా ప్రభుత్వము పరిశీలించి కొన్ని నిర్ణయములు తీసికొని వాటిని 1960 సెప్టెంబరులో జరిగిన నేషనల్ డెవలెప్‌మెంట్ కౌన్సిలు మీటింగులో ఆమోదము పొందినది. అటు పిమ్మట ఇండియా ప్రభుత్వము తమ నిర్ణయముల అమలు నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వమునకు అందజేసినది. మూడవ పంచవర్ష ప్రణాళికలో సహకార పథకముల యీ జాతీయ నిర్ణయముల ననుసరించి ఏర్పాటు చేయబడినవి.

మూడవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర ప్రదేశమునకు రాష్ట్ర ప్రభుత్వముచే ఏర్పాటు చేయబడిన వర్కింగు గ్రూపు రూ. 16 48 కోట్ల మేరకు నిర్ణయించినది. ఈ వర్కింగు గ్రూపులో అపెక్సు బ్యాంకుల అధ్యక్షులుకూడా మెంబర్లుగా నియమింపబడిరి రాష్ట్ర స్థాయిలో ఈ మొత్తము రు. 9 2 కోట్లకు తగ్గింపబడి ప్లానింగు కమీషనుకు పంపబడినది. ప్లానింగ్ కమీషన్ ఈ మొత్తమును రూ 5 75 కోట్లకు తగ్గించినది. ఇందుకు వివరములు యీ దిగువ సూచింపబడినవి

		(రూ. లక్షలలో)
1	పరపతి	182 54
2.	మార్కెటింగ్	181 05
3.	పంచదార ఫ్యాక్టరీలు	65 00
4.	శిక్షణ, విద్య	67 81
5.	సహకార సేద్యము	40 00
6.	ఇతర పథకములు	38 60
		575 00

*రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన వివిధ పథకములు, వాటిల్లో మనము సాధించినవాటినిగురించి చెప్పిన పిమ్మట, మనము భవిష్యత్తులో చేయవలసిన వాటినిగురించి ముచ్చటించెదము మన గమ్యస్థానమునకు పోవుదూరములో మూడవ పంచవర్ష ప్రణాళిక మరియొక మజిలీ గత బడ్జెట్టు-ఉపన్యాసములో నేషనల్ డెవలపుమెంటు కౌన్సిలుయొక్క 1958 సంవత్సర నవంబరు తీర్మానము ననుసరించి నిర్ణయింపబడిన నూతన సహకార విధానమును గురించి చెప్పియుంటిని అటుపిమ్మట రెండు ముఖ్యమైన రిపోర్టులు ప్రచురింపబడినవి.

మరియు ఇండ్ల పథకముల క్రింద రూ 212 లక్షల రూపాయలు హైకి స్కీములక్రింద 72 లక్షలు ఆ యా శాఖలలో కేటాయింపబడినవి సహకార సంఘములో వాటాలు తీసికొను నిమిత్తం రూ 7 కోట్లు ప్రత్యేకింపబడినవి. మూడవ పంచవర్ష ప్రణాళికలో సహకాభివృద్ధికి కేటాయింపబడిన మొత్తము రూ. 15.59 కోట్లు. రెండవ ప్రణాళికలో 9 4 కోట్లు మాత్రమే ఏర్పాటు చేయబడినది

మూడవ ప్రణాళికలో తలపెట్టిన కొన్ని ముఖ్యమైన పథకములనుగురించి నిర్ణయింపబడిన లక్ష్యములను గురించి క్లుప్తముగా తెలియజేసెదను.

వ్యవసాయ పరపతి సంఘములు

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములలో సభ్యుల సంఖ్య రెండవ ప్రణాళిక అంతములో ఉండు 20 లక్షల నుంచి మూడవ ప్రణాళికా కాలములో 40 లక్షలకు పెంచబడును. నూటికి 66⅔ వరకు గ్రామీణ కుటుంబములు ఈ సంఘంలో సభ్యు లగుదురు. ఆహారాభివృద్ధికిగాను గ్రామీణ ప్రజలందరిని సహకార సంఘములలో సభ్యులుగాచేర్చినవారికి కావలసిన పరపతి వగైరా సౌకర్యములు వీటిద్వారా ఏర్పాటుచేయ తలపెట్టిన లక్ష్యములో ఇది రెండవ ఘట్టము. పరపతి పొందుటకు అర్హతలేని బీద ప్రజానీకమునకు ఈ సంఘముల ద్వారా పరపతి ఏర్పాటుచేయుటకున్ను, ఆర్థికముగా బాగా యున్న వర్గము తక్కువ స్థాయిలో ఉన్నవారికి తగు సహాయము చేయుటకున్ను వీలు కల్పించబడును.

పరపతిని ఏర్పాటుచేయుటయే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశము ఉత్పత్తి కొరకుగాను గ్రామ ప్రజలకు వారి ఆర్థిక అర్హతను బట్టి సకాలములో కావలసినంతవరకు సహకార సంఘముల ద్వారా సౌకర్యములు ఏర్పాటు చేయబడును. సహకార సంస్థలో ఉత్సాహముకలుగజేసి విరివిగా అప్పులు ఇచ్చుటకు ప్రోత్సాహించుటకై కేంద్ర బ్యాంకులకు, గ్రామ పరపతి సంఘములకు అవి ఇచ్చు అప్పులను బట్టి ఉచిత గ్రాంటులను ఇచ్చుటకు, మూడవ ప్రణాళికలో వీలు కల్పింపబడినది.

అధికాహారోత్పత్తికి నిర్ణయించబడిన లక్ష్యములను, అందుకుగాను అదనముగా సాగులోనికి తీసికొని రాబడు భూమిని దృష్టిలో పెట్టుకొని, మూడవ ప్రణాళికా కాలములో ప్రతి సంవత్సరము వ్యవసాయపరపతికిగాను, రూ 200 కోట్ల వరకు కావలసి యుండునని అంచనా వేయబడినది వ్యవసాయదారులకు ఇవ్వబడు అప్పుల మొత్తములో సహకార సంఘములద్వారా కనీసము 50 శాతము వరకు 1955-56 నుంచి 15 సంవత్సరములలోగా సాధించదలచు కొన్న లక్ష్యములను దృష్టిలో నుంచుకొని మూడవ పంచవర్షప్రణాళిక ఆఖరు సంవత్సరములో రూ. 66 కోట్ల వరకు కావలసి యుండునని అంచనా వేయ

బడినది. రూ, 60 కోట్ల స్వల్పవాయిదా అప్పులకు రూ. 6 కోట్ల మధ్యవాయిదా అప్పులకు, రెండవ ప్రణాళికా అఖరు సంవత్సరములో రూ 26 కోట్లు అంచనా వేయబడినది. రూ. 66 కోట్ల మొత్తము అంచనాలో 33 శాతమునకు వచ్చును. నాల్గవ పంచవర్ష ప్రణాళికాంతమునకు లక్ష్యముగా పెట్టుకొన్న 50 శాతమునకు 33 శాతము వచ్చును.

పరపతి సౌకర్యములను అభివృద్ధి చేయుటతోపాటు దాని సేకరణ గురించి ముఖ్యముగా ఆలోచించ వలసినది సహకారసంస్థలు ఈ విషయమై ఎక్కువగా ఆలోచించుచున్నట్లు కనిపించుట లేదు సహకార పరపతి లక్ష్యమును సాధించుటలో సహకార సంఘములు ముఖ్యముగా, తమ స్వశక్తిపై ఆధారపడవలసి యుండుటచే వివిధ స్థాయిలలో నున్న సహకారసంస్థలు వాటి వాటి పేరు ధనము, డిపాజిల్ల మొత్తములు, సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేయవలసిన అవసరము ఎత్తైనా గలదు.

మార్కెటింగు ప్రొసెసింగు

సహకార పద్ధతులపై మార్కెటింగు, ప్రొసెసింగు అభివృద్ధిచేయుటకై క్రొత్తగా మరి 40 ప్రాథమిక మార్కెటింగు సంఘములు స్థాపించుటకు. 65 పెద్ద గిడ్డంగులు, 600 గ్రామ గిడ్డంగులు నిర్మాణము, 50 ప్రొసెసింగు ప్లాంట్లు, 2 కోల్డు స్టోరేజీలు ఏర్పాటు చేయబడును. ఈ సంఘములలో ప్రభుత్వపు వాటా ధనముకూడా పెంపు జేయబడును ఇంతవరకు మార్కెటింగు సంఘములు గ్రామములలో తమ మెంబర్లు అదనపు పంటను సక్రమమైన ధరలకు అమ్మ ఏర్పాట్లు చెప్పుకోదగినంతగా చేయగలిగి యుండలేదు. మూడవ ప్రణాళికా కాలములో ఈ విషయమై ఎక్కువ శ్రద్ధవహించవలసి యున్నది

పంచదార ఫ్యాక్టరీలు

పంచదార ఫ్యాక్టరీల విషయమై మూడవ ప్రణాళికలో అదనముగా రెండు పంచదార ఫ్యాక్టరీలు స్థాపించుటకు వీలు గలిగింపబడింది లైసెన్సులు ఇచ్చుటలో ఇండియా ప్రభుత్వము అనుసరించుచున్న విధానమును బట్టిన్నీ స్టేటు ప్రణాళికలో కొన్ని సవరణల ద్వారాను మరికొన్ని పంచదార ఫ్యాక్టరీలో స్థాపించుటకు వీలుంటుందని ఆశింపవచ్చును.

సహకార సేద్యము

సహకార సేద్యముపై వర్కింగు గ్రూపు సలహాల ననుసరించి సహకార సేద్యములకు గాను రూ. 40 లక్షల ఖర్చుతో యొక పథకము ఏర్పాటుచేయబడినది. ఈ పథకము ప్రకారము ప్రతి జిల్లాలో ఒక ప్రాజెక్టు చొప్పున 20 పైలెట్ ప్రాజెక్టులక్రింద 200 సహకార సేద్యపు సంఘములు రాష్ట్రమంతటిలో ఏర్పాటుచేయబడును. ఈ సంఘములతోపాటు జిల్లాలలో ఇతర ప్రాంతములలో

కూడ ఇట్టి సంఘముల స్థాపనకు వీలు కలిగింపబడును సహకార సేద్యమును గురించి చేసిన కృషిని పైన వివరముగా తెల్పియుంటిని మూడవ ప్రణాళికలో సహకార సేద్యమునకు ఎక్కువ ప్రాధాన్యము ఇవ్వబడినది. ఈ విధానము చాలా కష్టతరమైనది. దీని ఫలితములను గురించి వివిధ అభిప్రాయములు గలవు. ఉత్తమ వ్యవసాయ పద్ధతులను అవలంబించుట ద్వారా ఆహారోత్పత్తిని అభివృద్ధిపరచుటకు పెట్టుకొన్న లక్ష్యము సాధించుటకుగాను ప్రస్తుతము మన దేశ పరిస్థితులను బట్టిన్నీ, వ్యవసాయదారుల కున్న చిన్న కమతములను బట్టిన్నీ, సహకార సేద్య విధానము తప్ప మరియొక విధానము ద్వారా సాధ్యపడదని నా దృఢవిశ్వాసము ఈ విధానము అవలంబించుటలో అనేక అవరోధములు చిక్కు సమస్యలు, ఎదుర్కొనవలసి యున్నది అందుకు గాను మనము తగిన మార్గములు ఆలోచించవలెను. ఈ లక్ష్యసాధనలో మనము తగిన మార్గములు ఆలోచించవలెను. ఈ లక్ష్యసాధనలో మనము ఇంతవరకు అనుసరించవలసిన విధానమును ఆలోచించుచుంటిమి గాని కార్యాచరణలోనికి దిగియుండలేదు. మనము తలపెట్టిన పైలెట్ పథకములు ఈ లక్ష్యసాధనకు నాంది కాగలవని నేను ఆశించుచున్నాను

శిక్షణ కార్యక్రమము

